Dwaraka

లీడర్
సంచలన వార్తా పత్రిక

SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

గురువారం • 25 జనవరి 2018 । సంపుటి : 20 సంచిక : 178 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

10,800 @ జనగణమన



నగరంలో ఏఎస్‌రాజా గ్రౌండ్‌లో పదివేల ఎనిమిది వందల మంది విద్యార్థులతో యాక్సీ మాతృశ్రీ, క్రైండ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జనగణమన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ, జాన్సీ లక్ష్మీ బాయ్ వేషధారణిలో ఆకట్టుకున్నాయి.
- న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

బరితెగిస్తున్న భూబకాసురులు

- కళ్లు మూసుకున్న కలెక్టర్
- అధికారుల అండదండలతో భూ ఆక్రమణలు
- ఎవరు ఏం చేయలేరని ధీమా
- విద్యుత్‌శాఖ, జీవీఎంసీ తన వంతు సహకారం
- అడ్డగోలు నిర్మాణాలతో రెగ్యులైజేషన్‌కు దరఖాస్తు

కబ్జామే సవాల్









సాక్షాత్తూ జిల్లా కలెక్టర్ దృష్టికి చేరినా సరే మధురవాడలో ప్రభుత్వ భూమి కబ్జా ఆగడం లేదు. విశాఖ గ్రామీణ తహశీల్దార్‌కు దీనిని గురించి పూర్తి సమాచారం ఉన్నా ఆయన స్పందించడం లేదు. అటు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఇటు తహశీల్దార్ పట్టించుకోకపోవడంతో కబ్జాకోరులు రెచ్చిపోతున్నారు. ఇష్టానుసారం నిర్మాణాలు చేపడుతున్నారు. అంటే తమను ఎవరూ ఏమీ చేయలేరనే ధైర్యం వారిలో ఎంత శాతం ఉందో అర్థమవుతోంది.ప్రస్తుతం మధురవాడ సర్వే నెంబరు 294/1,2 సబ్ డివిజన్‌ల్లో ఉన్న భూముల్లో అదే తతంగం నడుస్తోంది. అక్కడ ఉన్న భూములు కబ్జాకోరుల చేతుల్లో చిక్కుకుపోయాయి. పేదలకు న్యాయం చేయడం కోసం నగర ప్రాంతాల్లో వంద గజాల స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారికి రెగ్యులైజేషన్ సదుపాయాన్ని ప్రభుత్వం అమలులోనికి తీసుకొచ్చింది. ఇప్పుడు మధురవాడ ప్రభుత్వ స్థలాల్లో కబ్జాకోరులు దానినే ఆసరాగా తీసుకున్నారు. సర్వే నెంబరు 294/1లో గల 3ఎకరాల 76సెంట్లు, సర్వే నెంబరు 294/2లో గల 4ఎకరాల 40సెంట్ల భూమిలో మొత్తం 12 పక్కా షెడ్లు నిర్మాణం జరుగుతోంది. ఇవన్నీ అక్రమ నిర్మాణాలే. అయితే ప్రభుత్వం కల్పించిన రెగ్యులైజేషన్ పథకాన్ని అడ్డుపెట్టుకుని అక్కడ పట్టాలు సంపాదించుకోవాలని చూస్తున్నారు. ఇదిలావుండగా కోర్టు వ్యాజ్యాన్ని సాకుగా చూపి గెడ్డ భూములను సైతం అధికారుల సాయంతో కబ్జా చేసి వాటిలో కూడా నిర్మాణాలు చేపడుతున్నారు. ఇలా ప్రభుత్వ భూమి ఖాళీగా కనపడితే చాలు..మరు నిమిషంలో కబ్జాకు గురైపోతోంది. సెంటు భూమి ఉన్నా సరే కబ్జాకోరులు విడిచిపెట్టడం లేదు. మధురవాడ రెవెన్యూ పరిధిలో అధికారుల కనుసన్నల్లోనే కబ్జాలు దర్జాగా సాగిపోతున్నాయి. రాష్ట్ర విభజన అనంతరం విశాఖ నగరం అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న తరుణంలో శివారు భూముల ధరలకు సైతం రెక్కలొచ్చాయి. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాన్ని కొందరు పెద్దలు దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ స్థలాల్లో పాగా వేస్తున్నారు. అధికార పార్టీ నాయకులు, అధికారుల అండదండలతో ప్రభుత్వ భూముల్లో కబ్జాలకు మిగతా 2లో ▶

గవర్నర్‌కూ మర్యాద ఇవ్వని మంత్రి గంటా

జేబులో చేయి పెట్టుకుని పోజు
సర్వత్రా విమర్శలు

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం



క్రమశిక్షణ అనే పదానికి ఆమడ దూరంలో ఉండే రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు ఎల్లప్పుడూ పొగరుకు దగ్గరి చుట్టంగా ఉంటారనేది మరోసారి రుజువైంది. సాక్షాత్తూ రాష్ట్ర గవర్నర్‌కు సైతం మర్యాద ఇవ్వకుండా విశాఖలో రాష్ట్ర ప్రథమ పౌరుడిని చులకన చేశారు. ఏయూలో విశ్వ విద్యాలయాల ఉపకులపతులతో జరిగే సమావేశానికి హాజరయ్యేందుకు గాను గవర్నర్ నరసింహన్ విశాఖ నగరానికి విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా మంత్రిగా ఉన్న గంటా శ్రీనివాసరావు సర్క్యూట్ హౌస్‌లో గవర్నర్‌కు స్వాగతం పలికారు. అయితే అది కూడా తనదైన తలబిరుసు విధానంలో ఆహ్వానించారు. అదే సమయంలో మిగతా 2లో ▶

అరసవెల్లిలో ఘనంగా రథసప్తమి వేడుకలు



అరసవెల్లి: శ్రీకాకుళం జిల్లా అరసవెల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథ సప్తమి వేడుకలు వైభవంగా ప్రారం భమయ్యాయి. భక్తులతో కళకళలాడింది. విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి వేడుకలను ప్రారంభించారు. అర్చకులు మిగతా 2లో ▶

నటి కృష్ణకుమారి కన్నుమూత



బెంగళూరు : అలనాటి అందాల నటి కృష్ణకుమారి ఇకలేరు. అనారోగ్యంతో బాధ పడుతున్న ఆమె బెంగళూరులోని తన నివాసంలో బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విభిన్న పాత్రలు పోషించి ప్రశంసలు అందుకున్నారు. ఎన్టీఆర్, అక్కినేని నాగేశ్వరరావు సహా పాతతరం అగ్రహీరోలందరితోనూ నటించారు. ఆమె మరణించారన్న వార్త తెలియగానే సినిమా ప్రముఖులు, అభిమానులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. 1933 మార్చి 6న బంగాల్‌లో జన్మించిన ఆమె.. 1951లో 'నవ్వితే నవరత్నాలు' అనే చిత్రం ద్వారా తెరంగ్రేటం చేశారు. పల్లె పడుచు, బంగారు పాప చిత్రాల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇలవేల్పు, జయ విజయ, అభిమానం, దేవాంతకుడు, భార్యాభర్తలు, కులగోత్రాలు, పిచ్చి పుల్లయ్య, చదువుకున్న అమ్మాయిలు, డాక్టర్ చక్రవర్తి, ఆప్తమిత్రులు, అంతస్తులు, శ్రీకృష్ణావతారం, చిక్కడు దొరకడు, వరకట్నం, బంగారు భూమి, బందిపోటు తదితర సినిమాల్లో నటించారు. తదితర చిత్రాల్లో నటించారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ మిగతా 2లో ▶

ఉన్నత విద్య అందించడంలో విశ్వ విద్యాలయాలే కీలకం





ఉపకులపతుల సమావేశంలో మాట్లాడుతున్న గవర్నర్

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే విషయంలో దేశంలో అయినా రాష్ట్రంలో అయినా విశ్వవిద్యాలయాలే కీలక పాత్ర పోషిస్తాయని చాన్సలర్ ,గవర్నర్ ఇఎస్ఎల్ మిగతా 2లో ▶

దామా గెటౌట్

సస్పెన్షన్ ఉత్తర్వులు జారీచేసిన విజయసాయిరెడ్డి

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం



గేదెలరాజు హత్యకేసులో ఏ3 ముద్దాయిగా వున్న కూర్మన్నపాలెం వైసీపీ నామకుడు దామా సుబ్బారావు పై పార్టీ అధిష్ఠానం ఎట్టకేలకు సస్పెన్షన్ వేటువేసింది. వైసీపీ కేంద్రపార్టీ అధికార ప్రతినిధి విజయసాయిరెడ్డి ఈవిషయాన్ని బుదవారం విశాఖలో మీడియాకి వెల్లడించారు.నగరంలో సంచలనం రేపిన మిగతా 2లో ▶

అభిమానులను కలవలేకపోతున్నా

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్



కొత్తగూడెం: ప్రజాయాత్రలో బాగంగా అభిమానులను కలవడం కుదరడం లేదని.. వారు దయచేసి అర్థం చేసుకోవాలని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. తెలంగాణ జిల్లో ప్రజాయాత్ర నిర్వహిస్తున్న పవన్.. మంగళవారం రాత్రి కొత్తగూడెంలోని సింగరేణి అతిథిగృహంలో ఆయన బస చేశారు. ఈరోజు ఉదయం ఖమ్మంకి బయలుదేరుతూ ఆయన మీడియాతో మాట్లాడారు. తాను కొత్తగూడెంకు 2009లో వచ్చానని.. ఇక్కడి సమస్యలపై తనకు అవగాహన ఉందన్నారు. కొత్తగూడెంలో అపారమైన ఖనిజ సంపద ఉందని.. ఇక్కడ మైనింగ్ మిగతా 2లో ▶

జగమేమాయ!



ఇకపై సెల్ఫీలు లోపలే తీసుకోవచ్చట..
ఒకసారి తీసుకొని వందసార్లు పోస్టు చేయొచ్చు..!

అమెరికా పాఠశాలలో కాల్పులు

ఇద్దరి మృతి, 17 మందికి గాయాలు
2018లో చోటుచేసుకున్న మొదటి దాడి



వాషింగ్టన్ : అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం చోటుచేసుకుంది. స్థానిక కెంటకీ హై స్కూల్‌లోకి ఓ ఆగంతకుడు చొరబడి విద్యార్థులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు మృతిచెందగా మిగతా 2లో ▶

Dwaraka

సంచలన వార్తాపత్రిక **లీడర్** క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | గురువారం 25-1-2018 | Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

ఆకట్టుకున్న "జనగన మన" గీతాలాపన

స్వచ్ఛబారత్‌లో ప్రతి ఒక్కరు బాగస్వాములుకావాలి

ప్రపంచ జాతీయ గీతాల్లో జనగణమన గర్వించదగ్గది

జీవిఎంసీ కమిషనర్ హరినారాయణ్

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: వేలాది మంది విద్యార్థులతో జాతీయ సమైక్యతను చాటిచేప్పే "జనగణమన" గీతాలాపన, స్వచ్ఛభారత్ కార్యక్రమాలనీ జీవిఎంసీ కమిషనర్ అభినందించారు. యూత్సంస్థ స్వచ్ఛంధ సంస్థ, క్లైండ్ ఎన్‌జీవో, మాతృశ్రీ వి హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థల సంయుక్త అధ్వర్యంలో ఎం.వి.పి.కాలనీ అల్వార్ దాస్ స్టేడియంలో వేలాది మంది విద్యార్థులతో జాతీయ గీతం అలాపన, స్వచ్ఛభారత్ కార్యక్రమాలన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హరినారాయణ్ ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ జాతీయ భావాన్ని ఇమిడింపజేసేవిధంగా ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందిస్తున్నానని అన్నారు. గాంధీ జయంతి రోజున 2014లో అక్టోబర్ 2వ తేదీన ప్రధానీ నరేంద్రమోడీ ప్రారంభించిన స్వచ్ఛభారత్ కార్యక్రమం దేశవ్యాప్తంగా సంతరించుకుంటుందన్నారు. స్వచ్ఛ భారత్‌లో భాగస్వాములు అవ్వడం ప్రతిఒక్కరి బాధ్యతని అన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి హాజరైన వారందరు అక్కడి నుండి ఒక దృడసంకల్పం తీసుకుని స్వచ్ఛభారత్ వైపు అడుగులు వేయాలని కోరారు. లీడర్ ఎడిటర్ వీవీ రమణ మూర్తి మాట్లాడుతూ జాతీయ భావాన్ని పుంజుకుని ధృడ నిశ్చయంతో ఆదారి కిషోర్ కుమార్, ప్రతాప్‌లు నిర్వహించిన ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులందరూ ఎండను కూడ లెక్క చేయకుండా దేశభక్తిని చాటిచెప్పడానికి అధిక సంఖ్యలో రావడం అభినందనీయమన్నారు. ప్రపంచంలోనే మన జాతీయ గీతం రవీంద్రనాథ్ రచించిన జనగణమణకు ప్రత్యేక స్థానం వుందన్నారు. అలాగే బెంగాల్‌లో పుట్టినప్పటికి మదనపల్లిలో ఈ గీతం ఇంగ్లీష్‌లోకి అనువదించడం వలన జనగణమణ గీతానికి ఆంధ్రాకు అభినాభావ సంబంధం వుందన్నారు. మహాత్మగాంధీ ఆశయం నేరవేర్చేందుకు పరిశరాల పరిశుభ్రత చేసుకోవడం మనఅందరి బాధ్యత వుందన్నారు. అనంతరం జనగణమన జాతీగీతాన్ని కార్యక్రమానికి హాజరైన 10,890 మంది ఆలపించారు. అనంతరం భరతమాత, చత్రపతి శివాజీ, జాన్సిలక్ష్మీబాయ్ వేషదారణలతో వరుసుగ హర్షితా, కౌశిక్, హెలీనా, విద్యార్థులు ఆకట్టుకున్నారు. ముఖ్యఅతిదిగా విచ్చేసిన కమిషనర్ హరినారాయణ్‌కు ఉపాధ్యాయుడు కేఆర్ఎల్ఎన్ కొండలరావు (రాజు) చాక్‌పీస్‌లో రవీంధ్రనాథ్ ఠాగూర్ చిత్రం, జనగణమణ చిత్రీకరించిన జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ 2 కమిషనర్ నల్లనయ్య, జీవిఎంసీ మెడికల్ ఆఫీసర్ హేమంత్, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ జీవీవీఎస్. మూర్తి, అల్వార్ దాస్ గ్రూప్ కార్యదర్శి సుంకర రవీంధ్ర, సైదా గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత సైదా కృష్ణ ప్రసాద్, అకడమిక్ ఆఫ్ రోబోటిక్స్ అధినేత శ్రీకాంత్, సినీ నిర్మాత పి.ఎన్. తిలక్, జాయిన్స్ సంస్థ డైరెక్టర్ కాంధ్రేగుల శేషు, మాతృశ్రీ ఫౌండేషన్ అధినేత నరహరిశెట్టి శ్రీధర్, యూత్ గౌరవఅధ్యక్షుడు రైల్వే కృష్ణ, కార్యదర్శి ఆనందకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్య అందించడంలో విశ్వ విద్యాలయాలే కీలకం

(మొదటి పేజీ తరువాయి)

నరసింహన్ అన్నారు. బుధవారం ఆయన ఆంధ్రా యూనివర్సిటిలో రాష్ట్రీయ ఉపకులపతులతో సమావేశమయ్యారు.ఏ.యూ లోని అకడెమిక్ సెనేట్ మందిరములో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 16 విశ్వవిద్యాలయాల ఉపకులపతులు హాజరయ్యి వర్సిటలలోని పలు కీలక అంశాలపై చర్చించినట్లు విశ్వసనీయ సమాచారం.అందులో భాగంగా రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన సహాయ ఆచార్య పోస్టుల భర్తీ ప్రక్రియ పారదర్శక విధానం, ఎ.పి.పి.యస్.సి పరీక్ష నిర్వహణ సన్నాహాలు గురించి ప్రస్తావించారు. రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలకు గాను కామన్ సెట్ పరీక్షలన్నీ ఆన్‌లైన్ లోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. రాబోవు విద్యా సంవత్సరమునకు గాను యం.ఫిల్, పి.హెచ్.డి లకు అడ్మిషన్ల ప్రక్రియలో మార్పులు చేర్పులపై సుదీర్ఘంగా చర్చించారు.వర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలలో సదుపాయాలు పెంచేలా కృషి చేయాలని సూచించారు.విద్యావ్యవస్థలో నైపుణ్య ప్రమణాలు పెంచేలా డిగ్రీ స్థాయిలో వృత్తి కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు వాటి మౌళిక సదుపాయాలను,కోర్సు అనంతరం ఉపాధి అవకాశాలు గురించి చర్చించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని విశ్వవిద్యాలయాలు యుజి.సి. నిభందనలను అనుసరించాలని చాన్సలర్ ఇఎస్ఎల్ నరసింహన్ వర్సిటీ ఉపకులపతులకు హితభోదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపకులపతులు, మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గవర్నర్ సత్కారాలు...

కేంద్ర సాహిత్య అకాడమి అవార్డులు సాధించిన సీనియర్ పాత్రికేయులు దేవిప్రియ, అనువాదకులు డా. వెన్న వల్లభరావును గవర్నర్ ఆత్మీయంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ అవార్డులను ప్రతి సంవత్సరం రాజ్యసభ సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ కేంద్ర సాహిత్య అకాడమి అవార్డులు ప్రధానం చేస్తుంటారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను పలువురు అభినందించారు. సృజనాత్మక కవిత్వంలో రచనలు జరిపిన దేవిప్రియ, అనువాద సాహిత్యంలో డాక్టర్ వెన్నా వల్లభరావులను గవర్నర్ సత్కరించి, వర్సిటీ జ్ఞాపికలను అందించారు. మంచి ఆలోచనతో సాహితీకారులను సత్కరించే సత్‌సాంప్రదాయానికి నాంది పలకడం పట్ల గవర్నర్ హర్షం వ్యక్తం చేశారు.

గవర్నర్‌కూ మర్యాద ఇవ్వని మంత్రి గంటా

(మొదటి పేజీ తరువాయి)

డీజీజీ శ్రీకాంత్, జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పద్దతిగా వ్యవహరించారు. కానీ మంత్రి గంటా మాత్రం తానేదో గవర్నర్‌కు పై ఆఫీసర్‌లా జేబులో చేయి పెట్టుకుని స్టైల్‌గా నిలుచున్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి అయినా సరే గవర్నర్ వస్తే లేచి నిలబడాల్సిందే. ఆయన వెళ్లే వరకు వినయంగా నడుచుకోవాల్సిందే. అది ఆ పదవి విలువ. కానీ గంటాకు అవన్నీ గుర్తు లేవు. ఏదో మామూలు టీడీపీ నాయకులు, కార్యకర్తల మధ్య నిలబడి మాట్లాడినట్టుగానే గవర్నర్ ముందు కూడా వ్యవహరించి చులకన చేశారు. ఒకింత చెప్పాలంటే గంటా రాజ్యాంగ అజ్ఞానానికి ఇది నిదర్శనం. రాష్ట్రానికి మంత్రిగా ఉన్న వ్యక్తి ఇలా కనీస మర్యాదలు తెలియకుండా గవర్నర్‌ను చులకన చేయడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కబ్జామే సవాల్



(మొదటి పేజీ తరువాయి)

పాల్పడుతున్నారు. ఇకపోతే ఇలాంటి కబ్జాల విషయంలో అధికారులు కూడా దిగజారి వ్యవహరిస్తున్నారు. అక్రమణ దారులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలను వారికి అందజేస్తున్నారు. ఎలాగూ లంచానికి అమ్ముడుపోతారు గనుక తర్వాత ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఎంత అవినీతి ఆవహించకపోతే తహశీల్దార్ మొదలు, జిల్లా కలెక్టర్ వరకు తెలిసినా మధురవాడలో కబ్జాలు జోరుగా సాగుతాయి. పేదవాడు సెంటు భూమిలో పాక వేసుకుంటే నానా హంగామా చేసే అధికారులు అచ్చంగా 12పక్కా షెడ్‌లు నిర్మిస్తుంటే నోరు ఎందుకు మెదపడం లేదు ? ఆన్‌లైన్ రికార్డుల్లో సైతం ఆ భూమి ప్రభుత్వ భూమి అని ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదు ? కబ్జా కోరులంటే వాళ్లకు భయమా ? లంచాలంటే ప్రేమా ? అనే ప్రశ్నలకు ఏ అధికారి బదులిస్తాడో చెప్పాల్సిన అవసరం ఉంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా దాదాపు 8ఎకరాల స్థలాన్ని కబ్జాచేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధమైపోవడంతో పాటుగా కార్యాచరణ కూడా ప్రారంభమైంది. దీని వెనుక అధికారుల హస్తం ఉండడం వలనే అంత దర్జాగా కబ్జా కోరులు వ్యవహరిస్తున్నారనేది నిస్సందేహం. అన్నీ తెలిసినా భారీ ఎత్తున ముడుపులు ముట్టడంతో విశాఖ రూరల్ తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఏ మాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయమై మధురవాడ డిప్యూటీ తహశీల్దార్ రవిశంకర్‌ను వివరణ కోరగా ఆ విషయం తమ దృష్టిలో లేదని చెప్పారు. సిబ్బందితో సర్వే చేయించి ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. ఇకపోతే ఈ విషయంలో విద్యుత్‌శాఖ, జీవీఎంసీ కూడా తమ వంతు సహకారాన్ని అందించి డబ్బులు దండుకుంటు న్నాయి. ఆక్రమిత స్థలంలో నిర్మించిన కట్టడానికి విద్యుత్ సరఫరా ఇవ్వడం అనేది విద్యుత్ శాఖ చేస్తున్న తప్పు. అక్కడ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతుంటే వాటిని అడ్డగించకపోవడం జీవీఎంసీ తప్పిదం. ఇలా లంచాల కక్కుర్తితో అన్ని శాఖలు కబ్జా కోరులకు సహకరించడంతో వాస్తవంగా లబ్ధిపొందాల్సిన సామాన్యులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా ఈ కబ్జాలను నియంత్రించే దిశగా చర్యలు తీసుకపోతే తామే ఉద్యమిస్తామని స్థానికులు చెబుతున్నారు.

దామా గెటౌట్

(మొదటి పేజీ తరువాయి)

రౌడీషీటర్ గేదెల రాజు,కాకర పద్మల జంటహత్యలకేసుల్లో ప్రధానముద్దాయి ఏసీపీ దాసరి రవిబాబుకి అత్యంత అనుచరుడైన దామా సుబ్బారావు రౌడీషీటర్ గేదెల రాజు హత్యలో కీలకపాత్ర పోషించి కొంతకాలం పోలీసులనుంచి తప్పించుకుని చివరకు లొంగిపోయిన విషయం తెలిసిందే.అయితే ఈసంఘటన జరిగి చాలాకాలం కావస్తున్నా వైసీపీ అధిష్టానం దామా పై చర్యలు తీసుకోకపోవడం అనేక విమర్శలకు తావిచ్చింది. ఈవిమర్శలకు అడ్డుకట్టవేస్తూ విజయసాయిరెడ్డి దామా సుబ్బారావుని పార్టీనుంచి బహిష్కరించామని చెబుతూనే వాకాటి నారాయణరెడ్డిని బహిష్కరించారా అని ముఖ్యమంత్రి చంద్రబాబుని అడగండి అని మీడియాని ఎదురు ప్రశ్నించారు.మాతృశ్రీ లేఅవుట్ పేరుతో రియల్ దందా చేసి సామాన్య,మధ్యతరగతి వారినుంచి ఫ్లాట్లు ఇస్తానని చెప్పి లక్షలు కాజేసినవైనం తెలిసిందే.వైసీపీ నాయకుడిగా కూర్మన్నపాలెం ప్రాంతంలో చలామణీ అవుతూ ఇతని ఆగడాలకు తోడుగాక్షత్రియభేరి పత్రికఅధినేత భూపతిరాజు శ్రీనివాసురాజుని పార్టనర్‌గాచేసుకుని అనేక భూలావాదేవీలు చేశాడు.సెటిల్‌మెంట్లు,రియల్ దందాలో భాగంగా ఏసీపీ దాసరి రవిబాబుతో పరిచయం ఏర్పడింది.పరిచయంకాస్త హత్యలుచేసే స్థాయికి దారితీసింది.దామా ప్రతీ వ్యవహారంలోనూ వైసీపీ నాయకుడినని,జగన్ సన్నిహితుడినని బెదిరిస్తూ స్థానికంగా కార్యకలాపాలు చేసేవాడనే ఆరోపణలున్నాయి.ఈప్రాంతంలో ఏదైనా వైసీపీకార్యక్రమం చేయాలంటే దామా ముందుండి ఆకార్యక్రమాన్ని నడిపించేవాడు. ఎట్టకేటకు ఈరోజు దామాను పార్టీనుంచిబహిష్కరించినట్లు విజయసాయిరెడ్డి ప్రకటించడంతో కొద్దిరోజులుగా ప్రజల్లోవున్న సందేహం తీరింది.

నటి కృష్ణకుమారి కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

వంటి అగ్రనటులతో ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించారు. సుమారు 110 చిత్రాల్లో ఆమె నటించారు. ప్రముఖ నటి షావుకారు జానకి, కృష్ణకుమారి సోదరీమణులు. వీరికి దీపిక అనే కుమార్తె ఉన్నారు. పల్లెపడుచు, పాతాళభైరవి, బంగారు పాప చిత్రాలతో కృష్ణకుమారి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగులో దేవాంతకుడు, భార్యాభర్తలు, కులగోత్రాలు, ఇలవేల్పు, వినాయక చవితి, వీర కంకణం, పెళ్లి కానుక, నిత్యకల్యాణం పచ్చ తోరణం, వాగ్దానం, లక్షాధికారి, పునర్జన్మ వంటి హిట్ చిత్రాలతోపాటు కన్నడ, తమిళ, మలయాళ చిత్రాల్లోనూ నటించారు. మూడుసార్లు జాతీయ అవార్డులు అందుకున్న కృష్ణకుమారి.. రాష్ట్రస్థాయిలోనూ నంది అవార్డులు దక్కించుకున్నారు. కాంచనమాల, సావిత్రి, ఎన్టీయార్ అవార్డులు కూడా అందుకున్నారు. బ్రిటన్‌లోని బర్మింగ్‌హామ్ సంస్థ నుంచి జీవన సాఫల్య పురస్కారం కూడా పొందారు.

అరసవెల్లిలో ఘనంగా రథసప్తమి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

వేదమంత్రోచ్చర ణలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యనారాయణ స్వామిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి పోటెత్తారు. ప్రముఖులు, స్వామీజీలు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఇంద్రపుష్కరిణి కిటకిటలాడుతోంది. భక్తులు పొంగళ్లతో సూర్యదేవునికి నైవేద్యం సమర్పించారు.

అమెరికా పాఠశాలలో కాల్పులు

(మొదటి పేజీ తరువాయి)

మరో 17 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకునేలోపే నిందితుడు పారిపోవడానికి యత్నించాడు. అయితే అప్పటికే పోలీసులు పాఠశాల మొత్తం చుట్టుముట్టి అతడిని అదుపులోకి తీసుకున్నారు. 2018లో అగ్రరాజ్యంలో జరిగిన తొలి దాడి ఇదేనని పోలీసులు తెలిపారు. కాల్పుల ధాటికి కొందరు విద్యార్థులు దగ్గర్లోని పొలాల్లోకి పరుగులు తీయగా.. మరికొందరు వాహనాల్లో దాక్కున్నారని పోలీసులు తెలిపారు. గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. 2013 నుంచి ఇప్పటివరకు అమెరికా పాఠశాలల్లో 283 దాడులు జరిగాయని ఓ నివేదికలో వెల్లడైనట్లు పోలీసులు చెప్పారు.

అభిమానులను కలవలేకపోతున్నా


(మొదటి పేజీ తరువాయి)

కళాశాల ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ ప్రాంతంలో కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరతానన్నారు.

పవన్‌ను కలిసిన శ్రీజ.. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ప్రాణ గండం నుంచి బయటపడిన బాలిక శ్రీజ ఈరోజు కొత్తగూడెంలో పవన్‌ను కలిసింది. అప్పట్లో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ తనకు పవన్ కల్యాణ్‌ను చూడాలని శ్రీజ కోరింది. విషయం తెలుసుకున్న పవన్ బాలికను కలిసి పరామర్శించారు. ఆమె తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. అనంతరం శ్రీజ కోలుకుంది.

ఆ గాయం మానలేదు.. అభిమానిని కలుసుకున్న పవన్

అత్తారింటికి దారేది సినిమా విడుదల సమయంలో క్యూ లైన్‌లో ఉండి టిక్కెట్లు తీసుకుంటున్నప్పుడు ఓ గోడ కూలడంతో పవన్ అభిమాని తీవ్రంగా గాయపడ్డాడు. ఆ ఘటనలో గాయపడ్డ ఇతను నేటికి కూడా నడవలేని స్థితిలోనే ఉన్నాడు. రెండు కాళ్లు పూర్తిగా చచ్చుబడిపోయాయని డాక్టర్లు తెలపడంతో ఆ యువకుడి తల్లి తల్లడిల్లిపోయింది. అతని ఆరోగ్యాన్ని



బాగు చేసుకునేందుకు ఇప్పటికే రూ. 5లక్షలు పైగా ఖర్చు చేశామని ఆమె గతంలోనే తెలిపింది. ఇప్పుడు యాత్ర సందర్భంగా పవన్ కొత్తగూడెం చేరుకున్నారు. ఈ ఘటన గురించి అభిమానులు పవన్‌కు తెలిపారు. దీంతో ఆ కుటుంబాన్ని పవన్ పరామర్శించారు. కొంత సేపు అభిమానితో ముచ్చటించి త్వరగా కోలుకోవాలని పవన్ ఆకాంక్షించారు. దీంతో కన్నీటి పర్యంతమైన అభిమాని పవన్ యాత్ర విజయవంతం కావాలని పిలుపునిచ్చాడు. ఆ కుటుంబాన్ని ఆదుకుంటానని పవన్ వారికి ధైర్యం చెప్పినట్లు తెలుస్తోంది.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం
గురువారం 25-1-2018

రామ్‌గోపాల్ వర్మను అరెస్టు చెయ్యాలి

దాగార్డెన్స్,న్యూస్‌లీడర్: యువ తను పెడదారిపట్టించే రామ్‌గోపాల్ వర్మతీ స్తున్న చిత్రాలను నిలుపుదల చేసి దర్శకు డు రామ్‌గోపాల్ వర్మను తక్షణమే అరెస్టు చేయ్యాలని మహిళాసంఘాల నాయ కులు డిమాండ్ చేశారు. సిఐటియూ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహిళా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆడ వారిని వక్రీకరించి, సాంప్రాదా యాలు కట్టుబాట్లుకు వ్యతిరేకంగా సినిమాలు తీసి యువతను తప్పుదోవ పట్టిస్తున్న వర్మను సినిమా రంగం పెద్దలు బహిష్క రించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి. ప్రభావతి, పిఓడబ్ల్యు కార్యదర్శి ఎం లక్ష్మి, నగర కార్యదర్శి ఆర్ఎస్. మాధవి, మహిళా సమాఖ్య బి. పరమేశ్వరి ౹ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

బీజేపీతో కలిసి పోటీ చెయ్యం

రాష్ట్రంలో వున్నది సంకీర్ణ ప్రభుత్వమా? టీడీపీ ప్రభుత్వమా?
బడ్జెట్ సమావేశాలనంతరం ఎంపీల రాజీనామాలు తథ్యం
ఒక్క సామాజిక వర్గానికే పెద్దపీట
వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: ఏపీకి ప్రత్యేకహోదా ప్రకటిస్తే బీజేపీతో కలిసిపోటీ చెయ్యమని కేవలం కలిసి పనిచేస్తామని వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి తెలిపారు. బుధవారం విశాఖలో స్థానిక హోటల్లో జగన్ ప్రజాసంకల్ప యాత్ర పురస్కరించుకుని మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేకహోధా ఏపీకి సంజీవినీ వంటిదని హోదాకోసం వైసీపీ మొదటినుంచి పోరాడుతూవుందని,హోదాప్రకటిస్తే కేంద్రంలో ఏ ప్రభుత్వ ఉన్నా కలిసి పనిచేయడానికి వైసీపీ సిద్ధంగా వుందన్నారు. వైసీపీ నుంచి ఎమ్మెల్యేలను తీసుకుని మంత్రి పదవులు కూడా ఇచ్చి రాజ్యాంగాన్ని అపశవ్యం చేశారని చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. ప్రభుత్వంలో మంత్రులుగా వున్న నలుగురు వైసీపీ ఎంఎల్ఏలు ఇప్పటికీ తమపార్టీ క్రమంలోనే అసెంబ్లీలో నమోదు చేయబడివున్నారన్నారు. ఏపీలో టీడీపీ ప్రభుత్వం నడుస్తుందా? సంకీర్ణప్రభుత్వం నడుస్తుందా? చంద్రబాబే చెప్పాలన్నారు. ప్రాజెక్టుల విషయంలో కోర్టులు మొట్టికాయలు వేసినప్పటికీ స్విస్‌చాలెంజ్ విధానం ద్వారా సిఎం తనకు నచ్చినవారికి కాంట్రాక్టులు కట్టబెట్టి లక్షల కోట్లుప్రజాదనాన్ని కాజేస్తున్నా రన్నారు. రాష్ట్రంలో ఒక్క సామాజిక వర్గానికే అన్ని ప్రాజెక్టులు కట్టబెట్టి మిగతా కులాల,మతాలవారిని చంద్ర బాబు తన అవసరాలకు వాడుకుంటున్నారన్నారు. దేశంలో వున్న శాశన, న్యాయ,కార్యనిర్వాహక వ్యవస్థలను సిఎం ఇప్పటికే నిర్వీర్యంచేశారని, ఇప్పుడు ఫైబర్‌గ్రిడ్ పేరుతో ఫోర్తు ఎస్టేట్‌గా వున్న మీడియా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ నియామకంలో ఒంటెద్దు పోకడిలో వ్యవహరించి, చట్టాలను తనకను గుణంగా సవరణ చేయడంలో చంద్రబాబు సిద్ధహ స్తుడన్నారు. హోదాకోసం మాఎంఎల్ఏలు రాజీ నామా చేయడానికి సిద్ధంగా వున్నారన్నారు. రాజీనామా చేస్తే ప్రశ్నించే వీలుండదని ఇప్పటివరకూ తాత్సారం చేశామన్నారు. స్వార్ధపూరిత ఉద్దేశ్యంతో భోగాపురం ఎయిర్‌పోర్టు కాంట్రాక్టు రద్దు చేశారన్నారు. జగన్ చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర 1000 కి.మీ చేరుకుం టున్సందుకు గుర్తుగా ఈనెల29తేదీన నెల్లూరు జిల్లా వెంకటగిరిలో ఒక స్తూపాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, గొల్ల బాబూరావు, కళ్యాణి, వంశీకృష్ణా శ్రీనివాస్,తైనాల విజయకు మార్,మళ్ళ విజయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా రథసప్తమి



అల్లిపురం వెంకటేశ్వర మెట్ట శ్రీ అలమేలు మంగమ్మ దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ సూర్యనారాయణస్వామి వారి దేవాలయంలో మాఘ మాసం సందర్భంగా రథసప్తమి మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినాము. రథసప్తమి సందర్భంగా ఉషాఛాయాదేవి సమేత శ్రీ సూర్యనారాయణస్వామి వారికి పంచామృతాభిషేకము నిర్వహించి తదుపరి అష్టోత్తరము ప్రత్యేక పూజలు అమ్మవార్లకు కుంకుమార్చనలను ఆలయ అర్చకులు వైకానస అగమ సాంప్రదాయంలో ఘనంగా నిర్వహించారు. తదుపరి శ్రీ స్వామి వారికి నివేదన, నీరాజన, మంత్ర పుష్పములు సమర్పించడమైనది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఉషాఛాయాదేవి సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ప్రముఖ అధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఆలయ ధర్మకర్త యల్లపు హరికృష్ణ, ఆలయ ప్రతినిధి యల్లపు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.







జాతీయ గ్రామీణ క్రీడల్లో ఆంధ్రుల ప్రతిభ



క్రీడాకారులతో చిట్టిబాబు,రవిరాజు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: తమిళ నాడులోని కడలూరులో ఈ నెల 19 నుంచి 21 వరకు జరిగిన జాతీయ గ్రామీణ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన క్రీడాకారుల ప్రతిభ కనబరిచారు. రాష్ట్రం నుంచి మొత్తం 53 మంది క్రీడాకారులు పాల్గొనగా బాక్సింగ్‌లో బాలికల సబ్ జూనియర్ అండర్ 14 విభాగంలో 9 స్వర్ణపతకాలు, నాలుగు రజిత పతకాలు సాధించారు. అండర్ 17 విభాగంలో ఒక స్వర్ణం, అండర్ 19లో ఒక స్వర్ణం, ఒక రజిత పతకాలను సాధించారు. ఈ టీములకు కోచ్ పి అమర్ నాథ్, మేనేజర్ గా గౌస్ మహమ్మద్ వ్యవహరించారు. బాలుర అండర్ 14 విభాగంలో 8 స్వర్ణా లు, 4 రజిత పతకాలు సాధించారు. బాలుర సీనియర్ విభాగంలో 2 స్వర్ణాలు, 3 రజిత, ఒక కాంస్య పతకాన్ని సాధించారు. ఈ విభాగానికి కోచ్‌గా బి భీమలింగే శ్వరరావు, మేనేజర్‌గా ఏ. సూరిబాబు వ్యవహరిం చారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమం లో రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బి చిట్టి బాబు, సెక్రెటరీ టీ.వీ. రవిరాజు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ. వెంకటేశ్వరరావు, ఎస్ ఏ ఐ సీనియర్ కోచ్ జాన్ విలియమ్స్, కోచ్‌లు దుర్గారావు, డి. తిరుపతి రావులు పాల్గొని విజేతలను అభినందించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఎన్.ఏ.డీ.,న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 42 వార్డ్ న్యూ కరస లో సీసీ రోడ్ల నిర్మాణమునకు శంకుస్థాపన కార్యక్రమం బుధవారం చేపట్టారు. 19 లక్షల జీవీఎంసీ నిధులతో ఈ ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని వార్డు టీడీపీ అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరావు మరియు జీవీఎంసీ సిబ్బంది చేతులమీదుగా ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. త్వరితగతినే ఈ రోడ్డు డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తామని వార్డ్ అధ్యక్షుడు అన్నారు .కార్యక్రమంలో వార్డు కార్యదర్శి పూసపాటి బలభద్రరాజు నగర కార్యదర్శి మందలపు వాసుదేవరావు చౌదరి మరియు జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణపై సంతకాల సేకరణ

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: డీసీఐ ప్రైవే టీకరణను వ్యతిరేకిస్తూ సిఐ టీయూ ఆధ్వర్యంలో జగదాం బ జం క్షన్ దరి సంతాకాల సేకరణ కార్య క్రమం చేపట్టారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీరియం చేస్తే సహిం చేది లేదని హెచ్చరించారు. ప్రజల అభిప్రాయాలని పరిగణంలోకి తీసుకొని ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. విశాఖ, రాష్ట్ర అభివృద్ధికి కారణ మైన ప్రభుత్వరంగ సంస్థలను కాపాడాలన్నారు. ఈకార్యక్రమంలో సిఐటీయూ ప్రధాన కార్యదర్శి జగ్గునాయుడు, వి.యస్. పద్మనాభరాజు, జోన్‌కార్యదర్శి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

26న రాచపోలమాంబ పరస మహోత్సవం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: గోకుల్ థియేటర్ దరి రాచపోలమాంబ అమ్మవారి ఆలయంలో ఈ నెల 26వ తేదీ శుక్రవారం 14వ పరస తీర్థమహోత్సావాన్ని నిర్వహిస్తున్నారు. ఆ రోజు ఉదయం నుంచి అమ్మవారికి విశేష పూజలు జరపనున్నారు. అలాగే 25వ తేదీ గురువారం మధ్యాహ్నం 2 గంటలకు అమ్మవారికి జలాభిషేకం చేసి అల్లిపురం, వెంకటేశ్వర మెట్ట, బంగారు మెట్ట, చలవ తోట, కుమ్మర వీధి, తదితర ప్రాంతాల మీదుగా 2అమ్మవారు తిరువీధి మత్సోవం జరుగుతుంది. రెండేళ్ళకొకసారి ఉత్సవాలను నిర్వహిస్తారు. నేరేళ్ళకోనేరు, చెరువుగట్టు, చలవతోట, అల్లిపురం, సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి అశేష జన వాహిని హాజరై అమ్మవారి ఆశీర్వాదం పొందుతారు. ఈ ఏదాది భక్తుల రద్దీకి తగినట్లుగా ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలకరించడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయ కమీటి అధ్యక్షుడు భీశెట్టి హనుమంతురావు, ఉపాధ్యక్షుడు శరగడం వెంకటరావు, కార్యదర్శి తిలక్, కోశాధికారి ఎల్లపు జగదీష్, కార్యనిర్వహక కార్యదర్శి పాల మోహన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు అంజిరెడ్డి, శంకరావు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి.

కార్మిక చట్టాలు అమలు చేయ్యాలి

విద్యుత్ కార్మికులకు ఎంపీ విజయసాయిరెడ్డి మద్దతు

5వ రోజుకు చేరిన రిలేనిరహారదీక్ష



దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎంపీ, వైసీపీ సీనియర్ నాయకులు విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం 5వ రోజు రిలే నిరహార దీక్షకు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి, నాయకులు సంఘీభావం తెలియజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వ సంస్థలే నీరుగారిస్తే ఇక ప్రైవేట్ యాజమాన్యాల పరిస్థితి ఎంటో అర్థమవుతుందన్నారు. కనీస వేతన చట్టంతో పాటు ఇంకా అనేక చట్టాలు వున్నాయన్నారు. కాని కార్మికుల కోసం కనీస చట్టాలు అమలు చేయలేని పరిస్థితిల్లో ప్రభుత్వాలు వున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా విద్యుత్ కార్మికుల ఆకలి కేకలు ప్రభుత్వాలు పట్టించుకుని వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. చట్టాలు అమలులో జాప్యం జరిగితే కనీస వేతనాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులైజేషన్ చేయాలన్నారు. జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కోంలలో విలీనం చేసి అనుభవం, వయస్సు పరిగణంలోకి తీసుకుని క్రమబద్ధీకరించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఉమారెడ్డి వెంకటేశ్వర్లు, మళ్ళ విజయప్రసాద్, తిప్పలనాగిరెడ్డి, జాన్‌వెస్లీ, కోలాగురువులు, ఫక్కిదివాకర్, పీతాల మూర్తియాదవ్, రవిరెడ్డి, గరికిన గౌరీ, విద్యుత్ జేఏసీ ఛైర్మన్ ఎన్.ఎస్.మూర్తి , జిల్లా ఇంచార్జ్ డి. చంద్రశేఖర్ పాల్గొన్నారు.



ఘనంగా ప్రారంభమైన శారదా పీఠం వార్షికోత్సవాలు

4 రోజులపాటు విశేష హోమాలు, అభిషేకాలు, పూజలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: విశాఖ శ్రీ శారద పీఠం వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 4 రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారి యాగమండపంలో గణపతి పూజ,పుణ్యాహవచనం, పంచగవ్యప్రాసన, దీక్షాధారణ, గణపతి అభిషేకం, అగ్నిమథనం, తదితర కార్యక్రమాలు జరిపారు. అనంతరం శారదా పీఠాధిపతి శ్రీ స్వరూపా నందేంద్ర మహాస్వామి వార్షిక ఉత్సవాల విశేషాలను మీడియాకు తెలిపారు. విశాఖ శ్రీ శారదాపీఠం వార్షిక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, ప్రతి రోజు విశేష అభిషేకాలు, హోమాలు, జరుగుతాయన్నారు. లోక కల్యాణార్థం, ప్రజలందరూ బాగుండాలని, ఈ కార్యక్రమాలు జరుపుతున్నామని అన్నారు. అదే విధంగా గురు, శుక్ర,శని వారాలలో విశేష స్వర్ణకంకణ ధారణ, పండితపురస్కారం జరుగుతాయని స్వామీజీ తెలిపారు. శుక్రవారం, వల్లి సహిత వనదుర్గ, షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి కల్యాణ మహెూత్సవం జరుగుతుందని తెలిపారు. 27 న విశేష పంచామృతాభిషేకం, యజుర్వేద సంహిత యాగం, మహాపూర్ణాహుతి, మహాప్రసాదంతో కార్యక్రమాలు ముగుస్తాయని, భక్తులంతా పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు , స్వీకరించాలని స్వామీజి కోరారు.

మత్స్యకారలను ఎస్టీల్లో చేర్చకపోవడం దారుణం

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా మత్స్యకారులను ఎస్టీలో చేర్చుతామని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మత్స్యకార నాయకులు కోరారు. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి చేపట్టిన రిలే నిరహార దీక్షలు బుధవారం 29వ రోజు చేరుకున్నాయి. ఈ మేరకు నాయకులు మాట్లాడుతూ విద్య, వైద్య, ఆర్థికంగా ఎంతగానో వెనుకబడిన మత్స్యకారులను ఎస్టీ జాబితాల్లో చేర్చాల్సిన అవసరం వుం దన్నారు. వేటలో సరుకు వస్తేనే ఉపాధి అని లేకుంటా పస్తులు గడిపి నిరంతరం ప్రాణాలను పణంగా పేట్టే మత్స్యకారులకు ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వానికి చలనం లేకపోవడం దారుణ మన్నారు. ఎన్నిక మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామి మేరకు అర్హత వున్న మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుద్దానీలకంఠం, పేర్ల విజయచంద్ర, టి. శాంతరావు, మూగి సూర్యనారా యణ, మూగి రాముడు, వైసీపీ నాయకులు గరికిన గౌరీ, మాజీ కార్పొరేటర్ పేర్లవిజయచంద్ర, చెన్నదాసు, చొక్కా చిన్నప్పారావు, గొలపల్లి దాసు, బిఎస్‌పీ నాయకులు గంటా పాపారావు, బోడిపల్లి సత్యాన్నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న మత్స్యకారులు

బాలికలను రక్షించండి.. కాపాడండి

ఏయూ,న్యూస్ లీడర్: బాలికలను రక్షించండి బాలికలను చదివించండి అని ఆచార్య సుమిత్రా దేవి అన్నారు.నేడు జాతీయ బాలికల దినోత్సవం సం దర్భంగా ఏ.యూ లోని దుర్గా భాయి దేశ్ ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ లో సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ 2008 నుండి భారత జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మారాక నూతన మోదీ ప్రభుత్వం కుదా ఈ విషయంపై పూర్తి బాధ్య త తీసుకుంది. అందులో భాగంగానే బేటి బచావో బేటి పఢావో పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రతి వెయ్యిమంది పురుషులకు 930మంది మాత్రమే మహిళలున్నట్లు తేలిందన్నారు. అనంతరం ఆంధ్రయూనివర్సిటీ ఆర్ట్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామమోహనరావు మాట్లాడుతూ చిన్నతనంలోనే ఆడ పిల్లలకు పెళ్లిళ్ళు చేసి వారి జీవితాలకు అర్థంలేకుండా పోతుందన్నారు. అలాగే ఆడపిల్ల అనగానే సభ్య సమాజంలో వారిపై వివక్ష చూపడం తగదన్నారు. ఆడపిల్లను చదివిస్తే ఇంటిళ్ల పాది కాంతి వెలుగులతో నిండుగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్క ఆడ పిల్లను ఉన్నత స్థాయి చదువులు చదివించాలన్నారు. "పనివద్దు – చదువు ముద్దు" అని జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో భాగంగా ఆచార్య రత్నకుమారి, ఉషా,రవికుమార్,కిరణ్ ప్రసాద్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

26న బ్రీడ్ డాగ్‌లకు కెసీఐ రిజిస్ట్రేషన్ క్యాంప్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్:కెనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన ప్యూర్ బ్రీడ్ డాగ్‌లకు కేసీఐ రిజిస్ట్రేషన్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి శ్రీకృష్ణ తెలియజేశారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్రీడ్ డాగ్‌కు ఒక మైక్రో చిప్‌ను అమర్చితా మని, దాని ద్వారా డాగ్ యొక్క పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునన్నారు. డాగ్ తప్పిపో యినా, లేదా డాగ్ ఐదు తరాల వివరాలను కూడా పొందపరిచి దాని ద్వారా తెలుసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ క్యాంప్‌లో నమోదు చేసుకున్నవారి డాగ్‌లు మార్చి 11న జరగనున్న డాగ్ షో లో పాల్గొని అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పి. నారాయణ రెడ్డి, సురేష్, సూర్యప్రకాష్, రాజేష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్
విశాఖపట్నం
గురువారం 25-1-2018

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, మాఘమాసం, శుక్లపక్షం

తి. అష్టమి మ. 3:15 వరకు
అశ్విని ఉ. 8:11వరకు
వర్జ్యం సా.5:26 నుండి 6:59 వరకు
దు.ము: ఉ. 10-09 నుండి 10-59 వరకు
పు.దు.ము: మ. 2-33 నుండి 3-31 వరకు
రా.కా: మ. 1-21 నుండి 2-58 వరకు

జీవన ప్రమాణం పెరగాలి

రెండు దశాబ్దాలుగా మన దేశం అభివృద్ధి బాటన పరుగులు తీస్తున్నదనేది కాదనలేం. తాజా ఆక్స్‌ఫామ్ సర్వే కూడా పది వర్ధమాన దేశాల్లో భారత్ స్థితి ఆశాజనకంగా ఉన్నదని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కోట్లాది మంది పేదలున్న భారత్‌లో అభివృద్ధితోపాటు సంపద పంపిణీపై దృష్టి కేంద్రీకరించాలి. మన విధానాలలో ప్రజల జీవన ప్రమాణాల పెంపుదల ప్రధానాంశం కావాలె. ఉపశమన చర్యలు అభివృద్ధి పథకాలుగా భావించకూడదు. సంక్షేమ పథకాలతోపాటు, జీవన ప్రమాణాలను మెరుగుపడే దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగించే పథకాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సు ప్రారంభానికి కొన్నిగంటల ముందు- ప్రపంచవ్యాప్తంగా సంపద సృష్టి, దాని పంపిణీలో అసమానతలపై ఆక్స్‌ఫామ్ సంస్థ భీతిగొలిపే వాస్తవాలను ప్రపంచం ముందు ఉంచింది. 370కోట్ల మంది జీవితాలు ఎదుగూ బొదు గూ లేకుండా ఉంటే, రెండు రోజులకో బిలియనీర్ పుట్టుకొస్తున్నాడని పేర్కొన్నది. ప్రపంచంలోని 82 శాతం సంపద ఒక శాతం చేతుల్లోనే పోగవుతున్నదని స్పష్టంచేసింది. ఈ సంపద కేంద్రీకరణ 2010 నుంచి వేగంగా పెరుగుతున్నదని, కోటీశ్వరుల సంపదలో 13 శాతం పెరుగుదల ఉండగా, కార్మికుని నెల జీతంలో మాత్రం రెండు శాతం మాత్రమే పెరుగుదల ఉన్నద ని ఆక్స్‌ఫామ్ వాపోయింది. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల పరిస్థితి ఈ విధంగా ఉంటే భారత్ పరిస్థితి దీనికి భిన్నంగా ఏమీ లేదని ఆక్స్‌ఫామ్ సర్వే వివరించింది. ఈ సర్వే ప్రకారం 58 శాతం సంపద ఒక శాతం చేతుల్లోనే ఉన్నది. దేశంలోనూ 73 శాతం సంపద 17 శాతం మంది వద్దనే పోగై ఉన్నది. కాగా అరువై కోట్ల మంది సంపద ఒక శాతం మాత్రమే పెరుగగా, 2017 ఏడాది కాలంలోనే దేశంలో కొత్తగా ఎంతోమంది కుబేరులు పుట్టుకొచ్చారు. ఈ ఏడాది కాలం లోనే కోటీశ్వరుల సంపద 20.9 లక్షల కోట్లు పెరిగింది. అదే కార్మికుల జీతాల్లో మాత్రం నామ మాత్రం పెరుగుదల కూడా లేదు. సమ్మిళిత అభివృద్ధిలోనూ మన దేశం పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక కన్నా వెనుకబడి ఉండటం గమనార్హం. అంటే మన దేశంలో అనుసరిస్తు న్న అభివృద్ధి విధానాల ఫలితంగా సంపద సృష్టి జరుగుతున్నా అది పేదలకు చేరటం లేదని తేటతెల్లమవుతున్నది. వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్)లో అభివృద్ధి, సంపద సృష్టిపై చర్చ జరుగను న్న నేపథ్యంలో ఆక్స్‌ఫామ్ సర్వేకు విశేష ప్రాధాన్యం ఉన్నది. అభివృద్ధి జపం చేస్తున్న దేశాలన్నీ సామాజిక అంతరాలకు కారణమవుతున్న విధానాల్లో మార్పులు చేయాల్సిన అవశ్యకతను తాజా అధ్యయనం నొక్కి చెబుతున్నది. పారిశ్రామిక విప్లవాల అనంతరం ప్రపంచవ్యాప్తంగా వస్తూత్పత్తి పెరిగి సంపద విపరీతంగా పోగు కావటం ప్రారంభమైంది. ఈ ఆధునిక ప్రపంచంలో ప్రభుత్వాలు సంపద సృష్టిపై పెడుతున్న శ్రద్ధ దాని పంపిణీపై పెట్టడంలేదు. దీంతో ఆదాయ తారతమ్యాలు, ఆర్థిక వ్యత్యాసాలు అంతులేకుండా పెరిగిపోయాయి. దీంతో ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామిక అశాంతితో పాటు సామాజిక ఆందోళనలూ పెచ్చరిల్లాయి. ఈ నేపథ్యంలోనే సంపద సమ పంపిణీ కోసం అనేక వాదాలు ముందుకువచ్చాయి. స్వేచ్ఛా మార్కెట్‌పై పరిమితులు విధించడంతోపాటు, వనరులపై గుత్తాధిపత్యం ఉండకూడదనే భావన ఏర్పడ్డది. కానీ ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తరువాత స్వేచ్ఛా మార్కెట్ మినహా మరో మార్గం లేదనే వాదనకు బలం చేకూరింది. బ్లాక్ పాంథర్స్ ఉద్యమం మొదలుకొని నేడు అనేక దేశాల్లో కొనసాగుతున్న అలజడులు, ఆందోళనలకు మూలాలు సంపద అసమ పంపిణీలో ఉన్నాయనే వాదన కూడా కొట్టిపారేయలేనిది. సంపద సృష్టిలో అగ్రరాజ్యాలకు అమడ దూరంలో ఉన్నప్పటికీ స్వీడన్ తదితర స్కాండినేవియా దేశాలు సామాజిక శాంతిని నెలకొల్పడం గమనార్హం. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో ప్రారంభోపన్యాసం ఇవ్వడాన్ని ఒక చారిత్రక సందర్భంగా భావించాలి. ప్రపంచ ఆర్థిక సదస్సు వివిధ దేశాలలోని అసమ అభివృద్ధిపై దృష్టిసారిస్తే మంచిది. ప్రస్తుత అభివృద్ధిలో విధానాలలో సూక్ష్మస్థాయిలో జీవన ప్రమాణాల ఎదుగుదలకు చోటు ఉండటం లేదు. సంక్షేమ పథకాలతో సరిపుచ్చుతూ సామాజికాభివృద్ధిని పట్టించుకోవడం లేదు. మౌలిక సదుపాయాలు, నిర్మాణాలతోనే అభివృద్ధి జరిగిపోతుందనే భావన ప్రాధాన్యం పొందుతున్నది. దీంతో అభివృద్ధి ఫలాలన్నీ కొద్దిమందికే పరిమితమై, అత్యధిక శాతం మంది జీవన ప్రమాణాలు పెరుగడం లేదు. రెండు దశాబ్దాలుగా మన దేశం అభివృద్ధి బాటన పరుగులు తీస్తున్నదనేది కాదనలేం. తాజా ఆక్స్‌ఫామ్ సర్వే కూడా పది వర్ధమాన దేశాల్లో భారత్ స్థితి ఆశాజనకంగా ఉన్నదని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కోట్లాది మంది పేదలున్న భారత్‌లో అభివృద్ధితోపాటు సంపద పంపిణీపై దృష్టి కేంద్రీకరించాలి. మన విధానాలలో ప్రజల జీవన ప్రమాణాల పెంపుదల ప్రధానాంశం కావాలె. ఉపశమన చర్యలు అభివృద్ధి పథకాలుగా భావించకూడదు. సంక్షేమ పథకాలతోపాటు, జీవన ప్రమాణాలను మెరుగుపడే దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగించే పథకాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు తక్షణ ఉపశమనానికి ఆసరా పథకం వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. వీటితోపాటు ప్రజల జీవనాల్లో సమూల మార్పు తెచ్చే మిషన్ కాకతీయ, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వంటి అభివృద్ధి పథకాలను కూడా చేపట్టింది. ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు విశేష కృషి జరుగుతున్నది.

వ్యూహాత్మకత ఒకటే మార్గం

భౌగోళిక ఆర్థిక-రాజకీయాలను చర్చించడానికి అబ్జర్వర్ రీసెర్చి ఫౌండేషన్ అనే స్వతంత్ర మేధో బృందం భారత విదేశాంగ శాఖతో కలిసి రైసినా డైలాగ్ అనే చర్చావేదికను 2016లో ఏర్పాటుచేసింది. విఖ్యాత విధానకర్తలు, దేశాధినేతలు, మంత్రులు, దౌత్యవేత్తలు, ఉన్నతాధికారులు, విద్యావేత్తలు, పరిశ్రమాధిపతులు, పాత్రికేయులు ఈ చర్చల్లో పాల్గొంటారు. సింగపూర్‌లోని షాంగ్రి లా డైలాగ్ మాదిరిగా భారత దేశానికి చెందిన విశిష్ట మేధోమథన వేదిక రైసినా డైలాగ్. ఇటీవల రైసినా డైలాగ్ తృతీయ వార్షిక సమావేశాలను మన దేశాన్ని సందర్శించిన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతాన్యహు ప్రారంభించారు. ఈ చర్చల సరళిపై ప్రత్యేక వ్యాసం.



భారత్, జపాన్, ఆస్ట్రేలియా, అమెరికా కూటమి (నాలుగు దేశాల కూటమి లేదా క్వాడ్) చైనాను కట్టడి వేయడానికి ఏర్పడినట్టుగా వ్యవహరించ కూడదు. చైనాతో సహకరించుకోవడానికి

అన్నట్టుగా ఉండాలె. చైనాకు సంబంధించి తదుపరి స్థాయికి ఎట్లా వెళ్లాలనే విషయమై భావ దారిద్ర్యం చోటు చేసుకొని ఉన్నదని డీజలాల్ అన్నారు.

చైనా ఎదుగుతున్నది. అంతర్జాతీయ వ్యవహారాల లో ఆధిపత్యం చేసే దశకు, ఇప్పుడున్న వ్యవస్థలను, వాణిజ్య మార్గాలను దెబ్బతీసి, ప్రత్యామ్నాయాలను సృష్టించే స్థితికి చేరుకుంటున్నది. విచ్ఛిన్నకారిగా వ్యవహరించకూడదని చెప్పడం మినహా చైనా పెరుగుదల పట్ల ఎట్లా స్పందించాలనే విషయమై మిగతా ప్రపంచానికి స్పష్టత కొరవడింది. రైసినా డైలాగ్ వేదికగా, రెండు రోజుల సమావేశంలో సాగిన చర్చ ఇదే. విచ్ఛిన్నకర పరివర్తనను ఎదుర్కోవడం అనే అం శంపై ఈ రెండు రోజుల చర్చలు జరిగా యి. చైనా తాను ఏకపక్షంగా ఆసియాలోని సముద్ర మార్గాలపై ఆధిపత్యం సాధించగలనని భావిస్తున్నది. హిందు మహా సముద్రంలో ఉనికిని చాటుకోగలనని, ఈ ప్రాంతంలో, ఇతరచోట్ల రేవులను విస్తరించుకోగలనని నమ్మకంగా ఉన్నది. ఈ చైనా వైఖరి పట్ల సమావేశంలో ఆందోళన వ్యక్తమైంది. దీనివల్ల ఇప్పుడున్న స్థితి విచ్ఛిన్నమవుతుందనే

అభిప్రాయం కలిగింది. చైనాకు ఇప్పటికే డిజిబౌటిలో, హంబన్‌టోటాలో కూడా నావికా స్థావరం ఉన్నది. శ్రీలంకలో రేవుపై చైనా పట్టుసాధించడం కూడా ప్రస్తావనకొచ్చింది. బిలియన్ల కొద్ది డాలర్ల వ్యయంతో చేపట్టాలని చైనా ప్రతిపాదిస్తున్న వన్ బెల్ట్ వన్ రోడ్ (ఓబీఓఆర్) మీద కూడా సమావేశంలో ఆందోళన వ్యక్తమైంది. ఆర్థిక, వాణిజ్య, రవాణా, పైప్‌లైన్ మౌలిక సదుపాయాలతో కూడిన ఈ భారీ ప్రాజెక్టు ఆయా దేశాల ఆర్థికరంగానికి, రాజకీయ వ్యవస్థలకు, భద్రతకు ముప్పు తెస్తుందని సమావేశంలో పాల్గొన్నవారంతా అభిప్రాయపడ్డారు.


ఓబీఓఆర్ ప్రాజెక్టును అమెరికా, భారత్ బహిష్కరిస్తున్నాయి. బ్రసెల్స్‌లోని సెంటర్ ఫర్ రష్యా యూరప్ స్టడీస్ అధ్యయన వేత్త థెరీసా ఫాలాన్ ఈ పథకాన్ని వన్ బెల్ట్ వన్ ట్రాప్‌గా అభివర్ణించారు. చైనా బ్యాంకుల రుణాలతో 2010లో నిర్మించిన హాంబన్‌టోటా రేవు నష్టాలలో కూరుకుపోయి ఉన్నది. శ్రీలంక చైనా ఇచ్చిన రుణాన్ని తీర్చలేక పో తున్నది. గత జూలైలో ఈ రేవును చైనాకు 99 ఏండ్ల లీజుకు ఇవ్వవలసి వచ్చింది. ఇది శ్రీలంక సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడమనే విమర్శలున్నాయి. అందువల్ల ఓబీఓఆర్ పట్ల కూడా ఇటువంటి

ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. ఈ నెల చివరలో విదేశాంగ కార్యదర్శి పదవి చేపట్టను న్న విజయ్ గోఖలే కూడా ఇటువంటి ఆందోళనలే వ్యక్తం చేశారు. అనుసంధానానికి అవరోధం అనే పేరుతో మొదటి సదస్సులో ఆయన మాట్లాడుతూ.. అనేక ప్రశ్నలు సంధించారు. చైనా చేపడుతున్న ఓబీఓఆర్ ప్రక్రియ సార్వభౌమ, ప్రాదేశిక సమగ్రతా నియమాలకు అనుగుణంగా ఉన్నదా? లాంటి అనేక ప్రశ్నలను సమావేశం ముందుంచారు. గోఖలే లేవనెత్తిన ప్రశ్నలకు అవుననే సమాధానం రాదనేది తెలిసిందే. ఓబీఓఆర్ నిర్మాణంలో కాంట్రాక్టులు ఇవ్వడానికి బహిరంగ పోటీ నెలకొనాలె. కానీ చైనా ఓబీఓఆర్ ప్రాజెక్టులను చైనా కంపెనీలే చేపట్టాలని అంటున్నది. ఇది ఆయా దేశాలపై ఆంక్ష పెట్టడమే. ఓబీఓఆర్ ప్రాజెక్టును అమెరికాకు చెందిన ప్రైవేటు కంపెనీలు స్వాగతిస్తున్న సూచన కనబడుతున్నది. ఇటువంటి ప్రాజెక్టు వాణిజ్యాన్ని వృద్ధి చేస్తుందనే అభిప్రాయం ఉన్నది. అయితే వాణిజ్యాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు వందల కోట్ల డాలర్ల మేర లోటు ఉన్నది. అందువల్ల చైనా కంపెనీలు రహదారులు ఇతర మౌలిక వసతులు నిర్మించినా సరే,

వాటి వల్ల తమ వాణిజ్యం పెరుగుతుందనే అభిప్రాయం అమెరికా కంపెనీలకు ఉన్నది. కానీ ఇక్కడ మరో ప్రశ్న వ్యక్తమవుతున్నది. అమెరికా విదేశాంగ శాఖలో మాజీ రాయబారి, ప్రస్తుతం అమెరికా-ఇండియా వ్యాపార మండలి సారథి అయిన నిశా బిస్వాల్ మాత్రం ఈ అనుసంధానం వల్ల అన్ని సమాజాలు బాగుపడుతయా? ఎక్కువమంది ప్రయోజనాలు నెరవేరుతయా అనే అని ప్రశ్నించారు. భారత్ ఎదుర్కొంటున్న మరో కీలకమైన సమస్య- చైనా మిత్రదేశమైన పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదానికి తోడ్పాటు లభించడంపై సమావేశంలో ఆందోళన వ్యక్తమైంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాకిస్థాన్ కు సహాయాన్ని నిలిపివేయడం వల్ల పరిస్థితి మెరుగుపడుతుందా అనే చర్చ కూడా సమావేశంలో జరిగింది. కొందరు మాత్రం పాకిస్థాన్‌కు కళ్లెం పడుతుందని భావించారు.

రైసినా డైలాగ్ సమావేశంలో ఎంతోమంది అనుభవజ్ఞులు, నిష్ణాతులు పాల్గొన్నారు. జపాన్, ఆస్ట్రేలియా, ఇండియా, అమెరికా దేశాల నావికాదళాధిపతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. చైనాకు వ్యతిరేకంగా ఈ నాలుగు దేశాలు ఒక కూటమిగా ఏర్పడ్డాయి. భారత్, యూకే, సైనికాధిపతులు కూడా ఈ సమావేశానికి వచ్చారు. ఇరాన్, రష్యా, పోలాం డ్, హంగరీ, ఆస్ట్రేలియా, సింగపూర్, అమెరికా, భారత్ దేశాలకు చెంది న విదేశాంగ, రక్షణ మంత్రులు హాజరయ్యారు. రాయబారులు, మాజీ దౌత్యవేత్తలు సమావేశంలో పాల్గొన్నారు. అఫ్ఘానిస్థాన్ మాజీ అధ్యక్షుడు హమీద్ కర్జాయీ, అమెరికా మాజీ జనరల్ డేవిడ్ పెట్రాస్ కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు. చైనాను మార్కెట్ అనుకూల వ్యాపారానికి ఒప్పించి, 2001లో ప్రపంచ వాణిజ్య సంస్థలో చేరేందుకు వీలుగా అం గీకరించిన షరతులు ఫలితాలను ఇవ్వడం లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విమర్శించారు. సమావేశంలో పాల్గొన్న ఉద్దండులలో- అమెరికాలో ఇండోనేషియా రాయబారిగా పనిచేసిన పీట్టీ డిజలాల్ ఒకరు. చైనాను కట్టడి చేయడం అసాధ్యమనీ, ఆ దేశంతో వ్యూహాత్మకంగా వ్యవహరించి శాంతియుతంగా సర్దుబాటు చేయాలని ఆయన సూచించారు.

బుద్ధుడు సందేశాలు



వినగలిగేవారంతా అమృత తత్వసిద్ధి పొందగలరు

అహంకారాన్ని జయించిన వానికి శాశ్వత జీవితంలా కనిపించేది, అతనికి మృత్యువులా ఉంటుంది. ఎడతెగని కోరికలు, రాగద్వేషాలు అనే బంధనాల్లో చిక్కుపడిన వాడు సత్యాన్ని చూడలేడు. నిర్వాణం అంటే ఏమిటో అతనికి బోధపడదు. ప్రపంచ విషయాల్లో మునిగిన వారికి, ఇంద్రియ సుఖాలే సర్వస్వం అనుకొనే పామరులకు నిర్వాణమనేది అంతు చిక్కని మార్మిక విషయంలా గోచరిస్తుంది.

నేను నా సిద్ధాంతాన్ని బోధిస్తాను. కాని మానవ జాతి దాన్ని గ్రహించకపోతే ప్రయోజనం ఏమిటి? నాకు వృథా ఆయాసం, శ్రమ తప్ప మారుదు బుదుని మాటలు విని ఆయన దగ్గరకు వచ్చి "పావనుడా! నీకు అభినందనలు. అత్యున్నత మైన ఆనంద సామ్రాజ్యాన్ని గెలుచుకొన్నావు. ఇక అంతిమ దశ అయిన నిర్వాణ పదవిని అధిష్టించు. అందుకు సమయం ఆసన్న మైంది," అన్నాడు. అప్పుడు దేవలోకం నుంచి బ్రహ్మసహంపతి దిగివచ్చి బుదుడిని పూజించి ఇలా అన్నాడు: "పావనమూర్తి అయిన తథాగతుడు ధర్మ ప్రబోధం చేయరాదని నిశ్చయిస్తే, ఈ ప్రపంచం గతి ఏమి కాను? అయ్యో, అది నాశనమౌతుంది, జీవిత పోరా టంలో సతమతమవుతున్న వారి పట్ల జాలి చూపించు. బాధితులను దయతో

చూడు. వ్యథాభరిత జీవులు, నిరాశోపహతులు, సంసార సుడిగుండంలో చిక్కుకొనిపోయిన ప్రాణులు-వీరిపై నీ కరుణార్ద్ర దృష్టి ప్రసరించాలి. కొందరైతే ప్రాపంచిక విషయాల వల్ల కలుషితం కాని వారున్నారు. వారికి నీ ఉపదేశం లభించకపోతే విముక్తి కలుగదు. వినాశం తప్పదు." కరుణా సముద్రుడైన బుదుడు తన జ్ఞాన నేత్రం ద్వారా ఇంద్రియానుభూతులు గల ప్రాణులన్నిటిని తేరిపారజూచాడు. అందులో కొందరి మనస్సులు ప్రపంచ వాసనలతో కలుషితంకానివి కనిపించాయి. వారి నడవడి బాగుంది. వారికి బోధించడం సులభమేననిపించింది. అప్పుడు బుద్ధుడు బ్రహ్మసహంపతితో ఇలా అన్నాడు: "వినగల చెవులున్న వారందరికి అమృతత్వ సిద్ధి పొందేందుకు అవకాశం ఉంది.

దిన ఫలాలు

గురువారం -25-1-2018

మేషం : చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

వృషభం: కుటుంబ సభ్యులతో ఏర్పడిన విబేధాలు తొలగుతాయి. ఆరోగ్య, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు. దీర్ఘకాలిక సమస్యలు కొంతవరకు తీరుతాయి.

మిథునం : ఆర్థిక ప్రగతి సాధిస్తారు. బాకీలు వసూలవు తాయి. పనులలో విజయం సాధిస్తారు. ఉద్యోగాలలో ముందడుగు. భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

కర్కాటకం : బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. రుణబాధలు తొలగుతాయి. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

సింహం :పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు. సన్నిహితుల సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం.

కన్య :ఉద్యోగాలలో మంచి మార్పులు ఉంటాయి. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. కుటుంబ సమస్యలు కొంత వరకు తీరతాయి. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

తుల :వివాహ, ఉద్యోగయత్నాలలో పురోగతి సాధిస్తారు. ఆర్థికలాభాలు అందుతాయి. సంఘంలో గౌరవం పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

వృశ్చికం : దూర ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. సోదరులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

ధనుస్సు : వృత్తి, వ్యాపారాలలో ముందంజ వేస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. సన్మానయోగం వుంటుంది.

మకరం : కొత్త పెట్టుబడులకు అనుకూలమైన కాలం. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. సోదరులతో ఏర్పడిన వివేధా లు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

కుంభం : మిత్రుల సహకారంతో నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

మీనం : దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమై ఊరట చెందుతారు. కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు. దూరప్రాంతాల నుంచి విలువైన సమాచారం.

ఆరోగ్యం



చేప నూనెతో లాభాలు

పలు రకాల గింజలు, మొక్కలు, చెట్ల నుంచి తీసే నూనెలను మనం ఎక్కువగా పలు అవసరాల కోసం వాడుతుంటాం. కొన్ని నూనెలను వంటల్లో వాడితే కొన్నింటిని ఔషధాల్లో, మరికొన్నింటిని చర్మ సంరక్షణకు, ఇంకా కొన్ని నూనెలను పలు ఇతర అవసరాలకు కూడా మనం వాడుతాం. అయితే మీకు తెలుసా..? చేపల కాలేయం నుంచి కూడా నూనె తీస్తారు. ముఖ్యంగా షార్క్, స్కేట్ మొదలైన చేపల కాలేయం నుంచి తీసే నూనెల్లో ఎన్నో రకాల ఔషధ గుణాలు ఉంటాయి. ఈ క్రమంలోనే చేప నూనెతో తయారు చేసిన క్యాప్సూల్స్ కూడా మనకు లభిస్తున్నాయి. అయితే ఈ క్యాప్సూల్స్ లేదా చేప నూనె ఈ రెండింటిలో దేన్ని తీసుకున్నా మనకు అనేక రకాల ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

1. చేప నూనెలో విటమిన్ ఎ, డిలతోపాటు 5-10 శాతం ప్రోటీన్లు ఉంటాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఇందులో పుష్కలంగా దొరుకుతాయి. దీంతో ఇవి ఎముకలు, దంతాలను దృఢంగా ఉండేలా చేస్తాయి. ఎముకలకు బలం చేకూరుతుంది.

2. పొట్ట దగ్గర పేరుకుపోయిన కొవ్వును కరిగించడంలో చేప నూనె సమర్థవంతంగా పనిచేస్తుంది. ఫ్యాట్‌ని కరిగించే కణాలు ఇందులో ఉన్నాయి. దీంతో బరువు తేలిగ్గా, వేగంగా తగ్గుతారు. ఊబకాయ సమస్య తలెత్తకుండా ఉంటుంది. శరీరంలో కొవ్వు చేరకుండా చూసుకోవచ్చు.

3. జీర్ణవ్యవస్థను శుభ్రం చేయడంతోపాటు నాడీ వ్యవస్థకు మేలు చేకూరుస్తుంది. వెంట్రుకల పెరుగుదలకు చేప నూనె ఎంతగానో ఉపయోగపడుతుంది.

4. తలపై చర్మానికి, వెంట్రుకలకు మంచి చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. వెంట్రుకల పెరుగుదలను వేగవంతం చేస్తుంది.

చరిత్రలో ఈరోజు 25



1736 : సుప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త మరియు ఖగోళ శాస్త్రజ్ఞుడు జోసెఫ్ లూయిస్ లెగ్రాంజ్ జననం.
1882 : ఇంగ్లీష్ రచయిత, ప్రచురణకర్త, కథానికల రచయిత వర్జీనియా వూల్ఫ్ జననం.
1918 : ప్రసిద్ధ కవి, హేతువాది చలనచిత్ర సంభాషణ రచయిత కొండవీటి వెంకటకవి జననం.
1925 : ప్రముఖ హేతువాది, సంఘ సంస్కర్త, పి. అచ్యుతరాం జననం.
1980: విశ్వమాత మదర్ థెరీసా ను భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో సత్కరించింది.
2004: అమెరికా ప్రయోగించిన ఆపర్చ్యూనిటీ వ్యోమ నౌక అంగారక గ్రహం మీద క్షేమంగా దిగింది.
1954 : ప్రముఖ హేతువాది, మానవవాది ఎం.ఎన్. రాయ్ మరణం. ఎం. ఎన్. రాయ్ గా ప్రసిద్ధిచెందిన మానవేంద్ర నాథ రాయ్ (మార్చి 21, 1887 జనవరి 25, 1954) హేతు వాది, మానవవాది. మన దేశానికి ప్రత్యేక రాజ్యాంగం ఉండాలనే భావనను ప్రతిపాదించిన మొట్టమొదటి భారతీయుడుఃయం.ఎన్.రాయ్. బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. భారతదేశంలో మార్క్సిస్టు ఉద్యమ పితామహుడు. ఇస్లామ్ చారిత్రక పాత్ర అనే పుస్తకంలో ఇస్లాం విప్లవాత్మకతను పొగిడాదు. కాంగ్రెస్ పార్టీ కోరుతున్న స్వాతంత్ర్యానికి దీటుగా, రాజ్యాంగం రావాలని, సంఘం మారాలని, పునర్వికాసం వైజ్ఞానిక ధోరణి ప్రబలాలని ఎం.ఎన్. రాయ్ చెప్పాడు. బ్రిటిష్ వారు ఎలాగు దేశం వదలి పోతారు, రెండో ప్రపంచ యుద్ధానంతరం అది జరిగి తీరుతుందని ఎం.ఎన్. రాయ్ కచ్చితంగా చెప్పాడు. ఆలోగా ఫాసిస్టులు, నాజీ నియంతలు, మన దేశంలో బలపడకుండా జపాన్ తిష్టవేయకుండా చూడా లన్నారు. తాత్కాలికంగా బ్రిటిష్ వారికి యీ రంగంలో చేయూత నివ్వాలన్నారు. రాయ్ బహు భాషా ప్రావీణ్యం కలిగిన వాడు. దాదాపు 17 భాషలు వారికి తెలుసు.

ఒక వైపు ఆంగ్లములో వ్రాస్తూ మరో వైపు జర్మను, ఫ్రెంచి, రష్యన్, స్పానిష్ భాషలలో వ్రాయగల్గిన బహుభాషావేత్త. భారతదేశం లో 20వ శతాబ్ది తొలి అర్థభాగంలో జరిగిన సాయుధ విప్లవాల్లోనే కాక ఎం.ఎన్. రాయ్ మెక్సికో, చైనాల్లో జరిగిన విప్లవాల్లో ఆయన పాల్గొన్నారు. ప్రపంచ ప్రఖ్యాత రాజకీయ వేత్తలైన లెనిన్, ట్రాట్స్కీ, స్టాలిన్ తదితరులతో కలసి పనిచేశారు. 1920 నాటి నుంచీ జాతీయోద్యమంలో కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నా రాయ్ తాత్త్వికత వేరుగానే ఉండేది.

తిరుమల చరితామృతం

అన్యమత ప్రచారంపై దృష్టి సారించాం

టిటిడి వారు నిధులివ్వాలని, హైదరాబాద్లోని ప్రముఖ శాస్త్రవేత్తలతో ఒక కమిటీని నియమించారు. ఈ సంస్థ కార్యకలాపాలు సమీక్షించి, అవసరాలు నిర్ధారించి, దేవస్థానం ఎటువంటి సహాయం చేస్తే బాగుంటుందో సూచనలిచ్చింది ఈ కమిటీ. కాని వారి సలహాల ప్రకారం దేవస్థానాల నుండి నిధులు రాలేదు. వసతులు మాత్రం దేవస్థానం వారు పూర్తిగా కల్పించారు. శాస్త్ర పండితులు, శాస్త్రజ్ఞుల నెల జీతాలకు, ఆఫీసు ఖర్చులకు, పరిశోధన ఖర్చులకు, దాతల మీదనే ఆధారపడే సందర్భం ఇంతవరకు నడిచింది. కొందరు దాతలు ముఖ్యంగా, ఎన్.సి.సి అధ్యక్షులు విశ్వేశ్వరరావు గారి ధనసహాయంతో నడిచింది.

ఈ సంస్థ తయారుచేసిన పదార్థాలు, తాగునీటి పరిశుభ్రత (చాలా తక్కువ ఖర్చుతో), సౌరశక్తి ఉత్పత్తి చాలా తక్కువ ఖర్చుతో, నాణ్యమైన వ్యవసాయానికి కావల్సిన ఎరువులు తక్కువ ఖర్చుతో తయారుచేయగల అవకాశాల మీద ఇప్పుడు పరిశోధనలు జరుగుతున్నాయి. సాధించిన విజయాలు పేటెంట్లుగా మార్చాలన్నా నిధుల కొరత (పేటెంట్ల రిజిస్టరు చేయాలంటే చాలా ఖర్చవుతోంది)

నేను మొదటనే సూచించినట్లు, ప్రైవేటు సంస్థగా దీనిని నడిపే కన్నా తిరుమల తిరుపతి దేవస్థానాల సంస్థగా కొంత స్వతంత్ర ప్రతిపత్తి కల్గిస్తూ, ఏర్పాటు రెండు మూడు సంవత్సరాలు నిధులకు ఇబ్బంది లేకుండా, కావల్సిన, పరికరాలు కొనుగోలుకు సావకాశం చేసి, ప్రోత్సాహం చేస్తే, ఈ సంస్థ పెద్ద ఎత్తున పరిశోధనలు చేసి, ఫలితాలతో ఆదాయం పెంచి, దేవస్థానం పెట్టిన పెట్టుబడులు తిరిగి వాపసు ఇవ్వడమే కాక, పెద్దఎత్తున రాయల్టీల ద్వారా ఆదాయం కూడా తేగల సామర్థ్యం కన్పిస్తోంది. లేదా, ఈ సంస్థను దేవస్థానాల వేదవిశ్వవిద్యాలయ అనుబంధ సంస్థగా గుర్తించి, వేద విశ్వవిద్యాలయం వేద, శాస్త్ర పండితులు, SRIVT శాస్త్రజ్ఞులు, పండితుల సమన్వయంతో కార్యక్రమాలు జరిపి మంచి ఫలితాలు సాధించవచ్చు. (ఈ వ్యాసం రాసే సమయానికి - మే, 2013 - దేవస్థానాల కార్యనిర్వహణాధికారి 3. ఎల్.వి. సుబ్రహ్మణ్యం, విశ్వవిద్యా లయం ఉపకులపతి, రాష్ట్రవిద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ



గోపాల్గార్లు ఇద్దరికీ ఈ వేదవిజ్ఞానం విషయంలో మంచి పరిజ్ఞానం, నమ్మకం వున్న వ్యక్తులు కావడం వలన, తప్పక ఈ కార్యక్రమానికి ప్రోత్సాహం, ఒక దిశానిర్దేశనం జరగవచ్చని ఆశించవచ్చు)

అంతకన్నా ఎక్కువగా- ఇప్పటికే మన శాస్త్రాలలో, వేదాలలో మన ప్రాచీనులు సాధించిన ప్రగతి కట్టుకథలు కావనీ. సమాజానికి ఉపయోగపడే, సామాన్యుని జీవితాన్ని సుఖమయం చేయడానికి అవసరమయిన ప్రక్రియలు మన శాస్త్రాలలో వన్నాయనీ, దూరమైన ఈ పరిజ్ఞానాన్ని పరిశోధనలతో మరలా సాధించవచ్చని, శాస్త్రజ్ఞులు కూడా ఈ విషయాలపై శ్రద్ధతో దృష్టి సారించాల్సిన అవసరం వందనీ తేలింది. ఈ ప్రయోగాలు అందుబాటులోకి వస్తే అవి సర్వమానవాళికీ ఉపయోగ పడతాయి. అందుకే - వేదాల ప్రయోజనం - సార్వజనీనం, సామాజిక సంక్షేమం.

వెయ్యేళ్లలో చేయలేనిది అరవయ్యేళ్లల్లో చేశాం. ఎంతధర్మం!

సెక్రెటేరియట్లో ముఖ్యమంత్రి ఆఫీసు దగ్గర పత్రికా విలేఖరుల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటనకు రంగం సిద్ధమైంది. తిరుపతి నుండి వచ్చే విమానం ఆలస్యం కావడంతో తిరుపతి దేవస్థానాల పాలకమండలి అధ్యక్షులు కరుణాకరరెడ్డిగారు రావడం ఆలస్యం అయింది. విలేఖరులు కొంచెం రెస్లెస్ అవడం చూసి, ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు సమావేశం మొదలు పెట్టాలని ఆదేశించి, దేవస్థానాల సలహాదారుగా వున్న నన్ను ప్రభుత్వం ఆనాడు విడుదల చేస్తున్న ఉత్తర్వుల గురించి మాట్లాడమన్నారు. ఒక విధంగా ఈ ఉత్తర్వులు ఇవ్వడానికి కొంత ప్రయత్నం చేసింది నేనే. అంతకుముందు నెలక్రితం నేను తిరుమల తిరుపతి దేవస్థానాలలో నిర్వహించిన ధార్మిక సదస్సు' (మఠాధిపతుల, పీఠాధిపతుల, ఇతర హిందూ మతసంస్థల సమావేశాలు) లో చేసిన తీర్మానం ఆధారంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేస్తోంది. ఈ ఉత్తర్వులు ఒక రకంగా చరిత్రాత్మకమైనవే. ప్రపంచంలో ఇతర దేశాల్లో ఆయా దేశాల్లోని అల్పసంఖ్యాకులకు రక్షణ కల్పించడానికి ఆదేశాలు జారీ చేస్తారు..

మన సంగతి వేరు. అల్పవర్గీయుల నుండి మెజారిటీ వారిని రక్షించడానికి మన ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తోంది. పెద్దపెద్ద హిందూ దేవాలయాల పరిధిలో అన్యమత ప్రచారాన్ని నిషేధిస్తూ ఇస్తున్న ఆదేశాలు ఇవి.

తిరుమలలో అన్యమత ప్రచారం జరుగుతు న్నదనీ పాలకమండలి చేతకాని తనంతో, ప్రభుత్వం ఆశీస్సులతో ఇటువంటి కార్య క్రమాలు జరుగుతున్నాయనీ హిందూ మత సంస్థలు చేస్తున్న విమర్శల దృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
గురువారం 25-1-2018

యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

అనకాపల్లి, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్‌లో ఘననీయమైన సంఖ్యలోఉన్న యాదువుల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు వెయ్యి కోట్లతో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని యాదవ సంఘ ప్రతినిధులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 50లక్షల మందిఉన్న యాదవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోవడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బి శ్రీనివాసరావు, ఉరిగిటి శివసూర్యనారాయణ, వాయిబోయిన శేఖర్, బోడి వెంకటరావు, నంబారు శ్రీను పాల్గొన్నారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు


స్వామివారిని దర్శించుకుంటున్న సీఐ విద్యాసాగర్

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
రథసప్తమిని పురస్కరించుకొని ఎలమంచిలి పట్టణంలో గల గొల్లకొండపై వెలసిన శ్రీసూర్యనారాయణమూర్తి దేవస్థానంలో బుధవారం ఉదయం ఆరు గంటల నుంచి కొండపైన భక్తులు బారులుతీరి ఆదిత్యనాధుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా కమిటీవారు కొండపైన చలువ పందిర్లు వేసి క్యూలైన్లు ఏర్పాటు చేసి చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు కమిటీవారు తీర్థ


స్వామివారిని దర్శించుకున్న పరుచూరి భాస్కరరావు

ప్రసాదాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నుంచి రమేష్, శ్రీహరి, పెంటయ్య, పప్పు ఈశ్వరరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్ట్ ఆఫ్ లివింగ్, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో..
రథసప్తమిని పురస్కరించుకొని మండలంలోని పలు పాఠశాలల్లో బుధవారం ఆర్ట్ ఆఫ్ లివింగ్, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సూర్య నమస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ఎలమంచిలి స్టేషన్‌రోడ్డులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోను, గవర్నమెంట్ హైస్కూలులోను సుమారు 400మంది విద్యార్థులకు ఒకేచోట సూర్య నమస్కారాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ ఆడారి గంగాధర్, సమరసత సేవా ఫౌండేషన్ మండల ధర్మప్రచారక్ రాజాన సత్యనారాయణ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బోదెపు సాయిబాబా, ఎన్.శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు మూర్తి, ప్రసన్నకుమార్, టీచర్ ఫ్లోరిన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఏడిలో.. స్థానిక జీవీఎంసీ 42 వార్డ్ మర్రిపాలెం వుడా లే అవుట్ బుధవారం పతంజలి గ్రూప్ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు ఘనముగా నిర్వహించారు. ప్రముఖ యోగా గురువులు శ్రీనివాసరావు, కోటేశ్వరరావు సూర్య నమస్కారాలు చేయించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వెంకు మహంతి చంద్రశేఖర్, పిళ్లా రాంప్రసాద్, బోగాది స్వామినాయుడు, అధిక సంఖ్యలో స్థానికులు మహిళలు పాల్గొన్నారు.

అనకాపల్లిటౌన్‌లో.. పట్టణంలో సుంకరమెట్ట శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంవద్ద బుధవారం రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం నుంచి స్వామివారి మూలవి రాట్‌కు పంచామృతాభిషేకాలు చేశారు.


సూర్యనారాయణస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ

భక్తులు ప్రత్యేక సూర్యనమస్కారాలను ఆచరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేఎస్ బాబు ఆర్థిక సాయంతో 7వేల లడ్డూ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు విల్లూరి రమణబాబు, మళ్ల పద్మ, నాదముని ఫణివర్మ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు విద్యాసాగర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

అనకాపల్లిరూరల్‌లో.. మండలంలో రాజుపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ సూర్యనారాయణస్వామి దేవస్థానం వద్ద బుధవారం రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. దీంట్లో భాగంగా తెల్లవారుజాము నుంచి స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే స్వామివారి రథాన్ని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్‌లో బారులు తీరారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. అలాగే భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. స్వామివారిని దర్శించుకున్నవారిలో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, ప్రముఖ పారిశ్రామికవేత్త పరుచూరి భాస్కరరావు, వైసీపీ నాయకులు గుడివాడ అమర్‌నాథ్, కరణం ధర్మశ్రీ, పట్టణ సీఐ ఎస్. విద్యాసాగర్, మళ్ల సురేంద్ర, రాంకీ ఫార్మాసిటీ ఎండీ లాల్‌కృష్ణ, రూరల్ సీఐ రామచంద్రరావు, కొయ్య ప్రసాద్‌రెడ్డి, భీమిలి శ్రీకాంత్, పరవాడ మాజీ ఎంపీపీ నీలబాబు, మలసాల కిషోర్, దాడి నాగరాజు, ఎంఎల్‌వీ ప్రసాద్, కొణతాల సందీప్‌ఉన్నారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ కొణతాల బాబురావు, కమిటీ సభ్యులు స్వాగతం పలికారు.

25న ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
పట్టణంలో న్యూకాలనీలోగల రోటరీ కళ్యాణమండపంలో గురువారం సాయంత్రం రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డును ప్రిన్సిపల్ కమిషనర్ ఇన్‌కంటాక్స్ అధికారి ఓంకేశ్వర దిద్రాకు అందజేయనున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు బుద్ధ రమణాజీ తెలిపారు. రోటరీ నిధులతో ఏర్పాటైన డిజిటల్ క్లాస్ రూమ్స్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభిస్తున్నారన్నారు. పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణలు ముఖ్యఅతిథిలుగా పాల్గొంటారని తెలిపారు.

బొగ్గు కాలుష్యం నుంచి రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

పరవాడ, న్యూస్‌లీడర్:
బొగ్గు కాలుష్యం నుంచి రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని వైసీపీ పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ప్రశ్నించారు. లంకెలపాలెం కూడలి వద్ద గత నాలుగు రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేపడుతున్న స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. పెదగంట్యాడ మండలం హిందూజా పవర్ ప్రాజెక్టుకు రోడ్డు మార్గంగా నిత్యం వందల కొద్ది బొగ్గు లారీలు గత రెండు సంవత్సరాలుగా తరలిస్తున్నారు. లారీలపై అధికలోడు బొగ్గు తరలిస్తున్న కారణంగా పెదముషిడివాడ నుంచి కలపాక వరకు రహదారి వెంబడి ఉన్న గ్రామాలు బొగ్గు, బూడిదలతో నిండిపోయి ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గు, బూడిద కారణంగా ప్రజలు అనారోగ్యభారిన పడుతున్నారని వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారని ప్రభుత్వ కార్యాలయాలు తలుపులు మూసుకొని వారి విధులు నిర్వహించడం దురదృష్టకరమన్నారు. బొగ్గు లారీలు అధిక లోడుతో తరలించడం వలన బొగ్గులో ఉన్న బూడిద వాహనచోదకుల కళ్లల్లోకి పడటంతో ప్రమాదాలకు గురవుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు సమస్యను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. మరమ్మతులకు గురైన రోడ్లను మెరుగుపరిచి ప్రజా


మాట్లాడుతున్న అన్నంరెడ్డి అదీప్‌రాజ్

సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సెంట్రల్ కమిటీ ప్రతినిధులు పైలా శ్రీనివాసరావు, ఎంపీటీసీ సిరపురపు అప్పలనాయుడు, అఖిలపక్ష రాజకీయ నాయకులు ఇల్లపు ప్రసాద్, పూర్ణనందశర్మ, మోటూరి సన్యాసినాయుడు, రామయ్యనాయుడు, అంజిరెడ్డి, బొడ్డపు చిన్నారావు, వెన్నెల సన్యాసిరావు, గనిశెట్టి సత్యనారాయణ, గోవింద్, పి.మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ఒకవైపు అంగన్‌వాడీ ఇంటర్వ్యూలు-మరోవైపు ఆందోళనలు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:


ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ చిన్మయదేవి


ఆర్డీవో కార్యాయలంవద్ద ఆందోళన చేస్తున్న లింకువర్కర్లు

అనకాపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోగల 126 అంగన్‌వాడీ పోస్టులకుగాను బుధవారం ఉదయం స్థానిక ఆర్డీవో కార్యాలయంవద్ద ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సన్నాహాలు చేశారు. అయితే ఈ ఇంటర్వ్యూలు అన్యాయమని 2015లో లింకువర్కర్లుగా పనిచేసిన సుమారుగా 70 మందిని అన్యాయంగా తొలగించారని, ఈ విషయమై అప్పట్లో స్టేట్ కమిషనర్‌ను కలిసి తమయొక్క గోడును విన్నవించుకున్నామని తెలిపారు. అయితే ఖాళీలను భర్తీ చేసేటప్పుడు మీకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని కమిషనర్ హామీ ఇచ్చారని వీరు తెలిపారు. తమ హామీని నిలుపుకోకుండా ఇప్పుడు కొత్తవారికి ఇంట ర్వ్యూలు నిర్వహించి ఆ పోస్టులను అప్పగించాలని నిర్ణయం తీసుకుంటే చూస్తూ ఊరుకోమని కార్యాలయం ముందు బైఠాయించారు. తమను విధుల్లోకి తీసుకోక పోతే తాము ఆత్మహత్యలు చేసుకొనేందుకైనా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ విషయమై ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ చిన్మయదేవిని వివరణకోరగా అంగన్‌వాడీ టీచర్లకు అర్హతలనుబట్టి అప్పట్లో కొంతమంది లింకువర్కర్లను తీసుకున్నామన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణతచెంది ఎక్కడైతే ఖాళీ అయిందో ఆ అర్హతున్న వారికి జిల్లాలో 78 మందికి పోస్టింగ్స్ ఇచ్చామని, అర్హతలేనివారిని నిబంధనల మేరకు తీసుకోలేకపోయామని చిన్మయదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో కెఎల్‌ఆర్‌కే కుమారి, డాక్టర్ బి.రాజశేఖర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
తగరపువలస జాతీయ రహదారి మీద బుధవారం తెల్లవారు ఝామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. బుద్దాల నాగరాజు అనే వ్యక్తి సంగివలస సమీపంలో రోడ్డు దాటుతుండగా, బైకుపై తగరపువలస నుంచి తాళ్ళవలస వెళుతున్న ఇద్దరు వ్యక్తులు ఢీకొట్టడంతో నాగరాజు (53) అక్కడికక్కడే మరణించడు. రామత్రినాథ రెడ్డి అనే మరో వ్యక్తికి తీవ్రంగా గాయాలయ్యి పరిస్థితి విషయమంగా ఉంది. రోడ్డు దాటుతున్న వ్యక్తిని వాహనదారులు గమనించకపోవడం వల్ల ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. నాగరాజు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన రామ త్రినాథ రెడ్డిని మెరుగైన చికిత్స కోసం విశాఖలోని కేజీహెచ్‌కు తరలించారు. భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

కార్పొరేట్ బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన

అనకాపల్లి, న్యూస్‌లీడర్:


మాట్లాడుతున్న సమ్మదార్

పట్టణంలో దైట్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు కార్పొరేట్ బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఐసీఐసీఐ బ్యాంకు ఏపీ, తెలంగాణా జోనల్ హెడ్ సర్దార్ సమ్మదార్ మాట్లాడుతూ ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ సంబంధించి టెక్నాలజీ ఎంతో మెరుగుపడుతుందని, దీని వలన బ్యాంకింగ్‌లో ఎటువంటి మోసాల జరగకుండా ఉంటుందని చెప్పారు. బ్యాంకింగ్ రంగం డిజిటలైజేషన్, దాని ఉపయోగాలు విద్యార్థులకు వివరించారు. కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు నగదు రహిత లావాదేవీలు, దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఎంబీఏ విద్యార్థులకు బ్యాంకింగ్ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని ప్రతీ ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంబీఏ విభాగ అధిపతి డాక్టర్ రామ్‌కుమార్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

‘ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి’

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
విశాఖ స్టీల్ ప్లాంట్ డీసీఐ ప్రైవేటీకరణ ఆపాలని ఐటిఐ జంక్షన్ ఊర్వశి కూడలిలో సంతకాల సేకరణ కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమం స్థానిక సిఐటియు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ముఖ్యంగా తమిళనాడు తరహాలో విశాఖ స్టీల్ ప్లాంట్ డీసీఐ ప్రైవేటీకరణ ఆపాలని మనం మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సందర్భంగా పాల్గొన్న సిఐటియు నాయకురాలు బొట్టా ఈశ్వరమ్మ అన్నారు. విశాఖ స్టీల్ పాటు పది శాతం డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డిసిఐని పూర్తిగా ప్రైవేట్‌కు అమ్మివేయాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయించిందని ఈ చర్య విశాఖపట్నం రాష్ట్ర అభివృద్ధిని ఉపాధిని దెబ్బ



తీవ్రంగా దెబ్బతీస్తుందన్నారు. తమిళనాడులో ఎన్నూర్ పోర్టు శీలము స్టీల్ ప్లాంట్లను ప్రైవేటీకరణ చేయాలని మూడు ప్రభుత్వం నిర్ణయించిందని ఇది తమిళనాడు రాష్ట్ర ప్రయోజనాలను విఘాతమని ఇది అడ్డుకోవాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి సింహాచలం, శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా బాలికా దినోత్సవం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
జాతీయ బాలికా దినోత్సవం తగరపువలస మండలం సిటీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈ రోజు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెడ్పీటీసీ శరగడం అప్పారావు మాట్లాడుతూ బాలికలకు సాధికారత అవసరమన్నారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించినపుడే సాధికారత సాధించగలరని వింవరించారు. బాలికల విద్య, అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తూ ఎంతగానో కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో భాగంగా బాలికలకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఏఎస్పీ జమీమా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బర్మా కమిటి ఛైర్మన్ తెలుగు ఈశ్వరరావు, ఐసీడిఎస్ సూపర్‌వైజర్ హసీనా బేగం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

దివ్య దర్శనానికి బయలుదేరిన భక్తులు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
తిరుమల తిరుపతి దేవస్థానం నిరుపేదలకు వెంకన్న దర్శన భాగ్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన దివ్య దర్శనం కార్యక్రమం బుధవారం ఎలమంచిలిలో ప్రారంభమైంది. స్థానిక గురవప్ప కళ్యాణ మండపంలో ఐదు ఆర్టీసీ బస్సులలో రెండు వందల మంది భక్తులతో దివ్య దర్శనానికి బయలుదేరిన భక్తులను మున్సిపాలిటీ ఒకటవ వార్డు కౌన్సిలర్ బొడ్డేడ చంద్రరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమరసతా సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ మళ్ల కొండబాబు మాట్లాడుతూ తిరుమల, తిరుపతి దేవస్థానం, దేవాదాయశాఖవారు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల్లో వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకోలేని పేదలకు దివ్యదర్శనం కార్యక్రమం ఏర్పాటు చేసిందని, ఐదు రోజులపాటు జరిగే ఈ యాత్రలో అన్నవరం, ద్వారకా తిరుమల, దుర్గమ్మ గుడి, శ్రీకాళహస్తి, కాణిపాకం అనంతరం తిరుపతి వేంకటేశ్వరస్వామి దర్శనం జరుగుతుందని, తిరిగి ప్రయాణంలో కూడా మరికొన్ని దేవాలయాల దర్శన భాగ్యం కలుగుతుందన్నారు. ఈ ఐదు రోజులపాటు ఉచిత దర్శనం, ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మళ్ల శైలజ, దేవాదాయశాఖ అధికారి సాంబశివరావు, స్థానికులు ఆడారి రమణబాబు, ఆడారి ఆదిమూర్తి, మళ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
ఇటి వలే అనారోగ్యంతో మృతి చెందిన స్థానిక జీవీఎంసీ 42 వార్డు గణేశనగర్‌కు చెందిన కోట అన్నపూర్ణ (31) కుటుంబ సభ్యులు అయినా ఆమే కుమార్తె అయినా ఉమాదేవికి పశ్చిమ నియోజకవర్గం రూ.1.95 లక్షల చెక్కు, ఉత్తర్వులను బుధవారం పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు పి.గణబాబు, బీమా మిత్ర సభ్యురాలు భవాని చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబాన్ని పోషించే ఇంటి పెద్ద దిక్కు అర్థాంతరంగా మృతిచెందడం పేదరికానికి మరో బలమైన కారణమని, చదువులు దెబ్బతిని పెళ్లిళ్లు ఆగిపోయి, ఉపాధి కోల్పోయి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. వారిని ఆదుకునేందుకు (పిఎంజెజెబివై) చంద్రన్న బీమా పథకం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం సహకారముతో ఇటీవల ప్రా రంభించిరని తెలిపారు. వ్యవసాయ కార్మికులు, డ్వాక్రా మహిళలు, ఉపాధి హామీ కూలీలు, డ్రైవర్లు, రిక్షా పుల్లర్లు, భవన నిర్మాణ కార్మికులు, కష్టజీవులు, అందరికీ ఈ పథకం మేలు చేస్తుందన్నారు. భారత మొత్తం ప్రభుత్వం భరిస్తుందని ప్రమాదంలో ఎవరైనా మరణించినా పూర్తి వైకల్యం ఏర్పడిన, పాక్షిక అంగ వైకల్యం కలవారు ఈ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రంలో టీడీపీ నగరకార్యదర్శి మండలపు వాసుదేవరావు చౌదరి, వార్డు కార్యదర్శి పూసపాటి బలభద్రరాజు, తదితరులు పాల్గొన్నారు.

గవరపాలెం గౌరీపరమేశ్వరుల సారె ఊరేగింపు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:



ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతిగాంచిన గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవారాజాన్ని పురస్కరించుకుని బుధవారం రికార్డు స్థాయిలో సారె ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవం ఎంత విశిష్టతను దక్కించుకుందో ఈ సారె ఊరేగింపు అనేది కూడా అంతే ప్రత్యేకతను గడించుకుంది. మునుపటి సంవత్సరం కంటే కూడా ఈ ఏడాది మరింత గొప్పగా ఊరేగింపు జరిగింది. గవరపాలెం ప్రాంతంతో పాటుగా, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు కూడా తమతమ ఇళ్లలో ప్రత్యేకంగా తయారు చేసిన పిండి వంటలను ఈ ఊరేగింపులో ప్రదర్శించారు. అమ్మవారికి సారె సమర్పించడం అనేది ఏటా వస్తున్న ఆనవాయితీ. ఈ ఊరేగింపునకు స్థానికులు తమతమ బంధువులను కూడా ఆహ్వానిస్తారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఛైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, కమిటీ ప్రతినిధులు కొణతాల వెంకట వరప్రసాద్, కొణతాల శ్రీనివాసరావు, కొణతాల మురళీకృష్ణ, పెంటకోట వెంకట సత్యనారాయణ, పీవీ రమణ,మళ్ల సురేంద్ర, దాడి కృష్ణ, మద్దాల శంకరరావు, కొణతాల ప్రసాద్, కొణతాల చంద్ర, బుద్ధ భూలోకనాయుడు, కాండ్రేగుల వాసు, కాండ్రేగుల విస్సు తదితరులు పాల్గొన్నారు.

గాజువాక జెడ్సీగా చక్రధర్‌రావు

గాజువాక, న్యూస్‌లీడర్:
జివిఎంసి జోన్-5 గాజువాక జెడ్సీగా వి చక్రధర్‌రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. చక్రధర్‌రావు జోన్-3నుంచి బదిలీపై ఇక్కడ జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ జెడ్సీగా పనిచేసిన సోమన్నారాయణ పదోన్నతిపై డెప్యూటీ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. జోన్-3 జెడ్సీ బాధ్యతలను సయితం సోమన్నారాయణకు అదనంగా అప్పగించారు. కాగా, నూతన జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వి.చక్రధర్‌రావును సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతించారు. ఎఎంహెచ్‌వో జయరాం, ఎసిపి దాట్ల శ్రీదేవి, రెవెన్యూ అధికారులు నూతన జెడ్సిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన జెడ్సి చక్రధర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలు అమల్లో జోన్‌ను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. స్వచ్ఛనగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని ఆయన ఈ సందర్భంగా మనవి చేశారు.


నూతన జెడ్సీకి స్వాగతం చెబుతున్న సిబ్బంది

ప్రజలకు చేరువలో ఎయిర్‌పోర్ట్ జోన్ పోలిస్‌స్టేషన్

- ❖ త్వరలో కమిషనరు చేతుల మీదుగా ప్రారంభం
- ❖ ఎయిర్ పోర్ట్ జోన్ సీఐ మళ్ల శేషు

ఎన్ఏడీ (న్యూస్‌లీడర్):
ప్రజలకు చేరువలో ఎయిర్ పోర్ట్ పోలిస్ స్టేషన్ ఏర్పాటు చెయడం జరిగిందని ఎయిర్ పోర్ట్ సి.ఐ మళ్ల శేషు పేర్కొన్నారు. ఈమేరకు అర్.అండ్‌బి కూడలి కంచరపాలెం ట్రాఫిక్ పోలిస్ స్టేషన్ సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఎయిర్ పోర్ట్ పోలిస్ స్టేషన్‌లో సేవలను బుదవారం ఆయన ప్రారంబించారు. తదనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ త్వరలో నగర పోలిస్ కమిషనర్ చేతుల మేదుగా ఎయిర్ పోర్ట్ జోన్ పోలిస్ స్టేషన్ పూర్తి స్థాయిలో ప్రారంభిస్తారని సూచించారు. అర్.అండ్.బి కూడలి పరిదిలో నూత నంగా ఏర్పాటు చేసిన ఎయిర్ పోర్ట్ పోలిస్ స్టేషన్‌లో ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు ఎంతగానో ఉపయెగకరంగా, సౌకర్యం వంతంగా ఉంటుందన్నారు. అదేవిదంగా నిత్యం సిబ్బందితో సమిక్ష నిర్వహించి నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎటువంటి పరిస్థితుల్లోనూ రాజీపడొద్దంటూ పోలీసులకు సూచించారు. రహదారి భద్రతలో భాగంగా జాతీయ రహదారులపై విధులు నిర్వర్తించేవారు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. మహిళలపై జరిగే నేరాల అదుపునకు తగిన



చర్యలు చేపట్టాలన్నారు. వ్యక్తుల అదృశ్యం కేసులను తీవ్రంగా పరిగణించాలన్నారు. సాంకేతికత సాయంతో వారి ఆచూకీ కనుగొనాలన్నారు. ముఖ్యంగా బాలబాలికల విషయంలో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించేవారి ఫిర్యాదును తక్షణమే స్వీకరించి, పూర్వాపరాలను పరిశీలించి అరత ఉంటే ఎటువంటి జాప్యం లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. గతంలో ఇదే ప్రాంతంలో కంచరపాలెం ట్రాఫిక్ సి.ఐ గా విదులు నిర్వహించానని ఇక్కడ ప్రాంతంపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. నేటి నుండి అర్.అండ్.బి కూడలి వద్ద ఏర్పాటు చేసిన ఎయిర్ పోర్ట్ పోలిస్ స్టేషన్ లో పిర్యాదు దారులు పోలిస్ సేవలు పొందొచ్చని ఈసందర్బంగా ఆయన తెలిపారు. అంతకు ముందు ఎయిర్ పోర్ట్ పోలిస్ స్టేషన్ లో సేవలు ప్రారంబించిన ఆయన స్టేషన్‌లో వేద పండి తులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్.ఐలు నరసింగరాజు, సురేష్, నాగేశ్వరావు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ఈసీఎస్ చైర్మన్‌గా మలసాల బాధ్యతలు స్వీకరణ


రమణరావును అభినందిస్తున్న ఎండీ, పీఈ

కశింకోట, న్యూస్‌లీడర్: ఆర్ఈసీఎస్ ఛైర్మన్‌గా మలసాల రమణరావు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సంస్థ కార్యాలయంలో ఆర్ఈసీఎం ఎండీ శ్రీనివాసరాజు, పీఈ జేవీ ప్రసాద్‌లు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. బుధవారం రథసప్తమి మంచిరోజు కావడంతో రమణారావు సతీమణి కశింకోట జెడ్పీటీసీ సభ్యురాలు మలసాల ధనమ్మతో కలిసి కార్యాలయం వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రమణారావు సంస్థలో పనిచేస్తున్న సిబ్బందితో కలిసి సంస్థ మరింత అభివృద్ధి చేసేందుకు తన కృషి చేస్తామన్నారు. ఇదిలా ఉండగా మలసాల రమణరావు 28వ తేదీ ఆదివారం సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించనున్నారు. బలిరెడ్డి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ గంగుపాం జలజ, గంగుపాం నాగేశ్వరరావు, మలసాల కుమార్‌రాజా, సిబ్బంది రమణరావు అభినందనలు తెలిపినవారిలో ఉన్నారు.

ఆదర్శ గ్రామాల్లో నూరుశాతం అభివృద్ధి సాధించాలి:ఎంపీ ముత్తంశెట్టి


మాట్లాడుతున్న ఎంపీ అవంతి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: పార్లమెంటు పరిధిలోగల 4 ఆదర్శ గ్రామాల్లో ఫిబ్రవరి నెలాఖరునాటికి సమస్యలులేని గ్రామాలుగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో కశింకోట మండలం తాళ్లపాలెం, చోడవరం మండలం దుద్దుపాలెం, అచ్యుతాపురం ఇరువాడ, మాకవరపాలెం మండలం తామరం ఆదర్శ గ్రామాల్లో ఇంతవరకు అభివృద్ధి పనులు భవిష్యత్‌లో చేపట్టవలసిన అభివృద్ధిపనులపై అన్నిశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో ఎంపీ సూర్యకళ, తహసీల్దార్లు జ్ఞానవేణి, రవికుమార్, పీఆర్ డీఈ కుసుమభాస్కర్, డాక్టర్ కేకేపీఏ నారాయణరావు, మళ్ల సురేంద్ర, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాయల మురళి, టీడీపీ నాయకులు గుత్తా ప్రభాకర్‌చౌదరి, బోడి వెంకటరావు, కొణతాల శ్రీనివాసరావు, పంచదార్ల సూరిబాబు, ఉగ్గిన రమణమూర్తి, నడిపల్లి గణేష్, కొంతం ఆదినారాయణ, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోట్ని బాలాజీ పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
గురువారం 25-1-2018

27, 28 తేదీల్లో జాబ్‌మేళా

విజయనగరం, న్యూస్‌లీడర్ : స్థానిక చింతలవలస ఎం.ఆర్.జి.ఆర్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 27, 28 తేదీల్లో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏ.పి.ఎస్.ఎస్.సి.డి.) ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు డి.ఆర్.డి ఏ.పి.డి.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 57 స్థానిక, బహుళ జాతి కంపెనీలు ఇందులో పాల్గొని ఎంపిక చేస్తాయన్నారు. టెన్త్, ఇంటర్, ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, పి.జి.ఎం.బి.ఎ, ఎం.సి.ఏ, బి. టెక్ అర్హతలు కలిగిన విద్యార్థులు ఈ ఎంపికలో పాల్గొనవచ్చన్నారు

కాకతీయ కన్వెన్షన్ సెంటర్ ప్రారంభం


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

విశాఖసిటీ, న్యూస్‌లీడర్: అందరికీ అందుబాటుధరలో సకల సౌకర్యాలతో కాకతీయకన్వెన్షన్ సెంటర్లో శుభకార్యాలు చేసుకోవచ్చని కాకతీయ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం రాఘవేంద్రరావు తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖనగరంలో నేషనల్‌హైవే సత్యంకూడలి ప్రాంతంలో కాకతీయగ్రూప్ ఆధ్వర్యంలో కన్వెన్షన్‌సెంటర్ నిర్మాణం చేశారు.ఆరు అంతస్తుల భవనంలో నాలుగు అంతస్తులు పూర్తిస్థాయి ఎయిర్ కండీషన్ లో నిర్మించారు.కన్వెన్షన్ సెంటర్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 22వేల స్క్వేర్‌ఫీటులో విశాలంగా నిర్మాణం చేశామన్నారు. రోజుకు చిన్న హాలకు 16గదులకు ఒక లక్షాయాభైవేలు, పెద్దహాలు 26 గదులకు రూ.2.50లక్షల అద్దె నిర్ణయించామన్నారు. రూ.20కోట్ల పెట్టుబడితో నిర్మాణంచేశామని, దీనిపై వచ్చే ఆదాయాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తామన్నారు. ఫిబ్రవరి రెండవ వారంలో ప్రారంభంచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో గౌరవఅధ్యక్షుడు ఎం.వెంకట్రావు, ఉపాధ్యాక్షులు ఆర్ వెంకటేశ్వరరావు,పెదవీర్రాజు,జనరల్ సెక్రటరీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా లోపాలున్నాయి

ఏపీ ఫుడ్ కమీషన్ చైర్మన్ పుష్పరాజ్



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లా మినహా 12 జిల్లాల్లో ఐసీడిఎస్,మధ్యాహ్నాబోజనపథకం,పీడిఎస్ బియ్యం అక్రమరవాణాలలో క్షేత్రస్థాయినుంచి లోపాలను గుర్తించామని,సుమోటోగా తప్పుచేసినవారిపై కేసులు నమోదుచేశామని ఏపీ ఫుడ్ కమీషన్ చైర్మన్ జెఆర్ పుష్పరాజ్ తెలిపారు. జిల్లాకలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో అయిదు జిల్లాల శాఖాధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఫుడ్‌కార్పొరేషన్‌కు వేలకోట్ల నిధులు కేటాయిస్తున్నా అధి కారులు సమన్వయంతో పనిచేయకపోతే ప్రజలకు న్యాయం జరగదని,అధికారులంతా బాధ్యతతో పనిచేయాలని సూచిం చారు.రాష్ట్రవ్యాప్తంగా 256ఐసీడిఎస్ కేంద్రాల కుగాను 55వేలఅంగన్వాడి కేంద్రాలనుంచి 33లక్షలమంది చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తు న్నామన్నా రు.35 లక్షల మందికి మద్యాహ్నా బోజన పథకం ద్వారా బోజనం అంది స్తున్నామ న్నారు. 29వేల రేషన్ దుకాణాల నుంచి కోటీ42 లక్షల కార్డులకు రేషన్ అందిస్తునామని తెలిపారు.నేషనల్‌ఫుడ్ సెక్యూరిటీ 2013 ఏక్టు ప్రకారం చట్టంలో నిర్ధేశించినట్లుగా ప్రతిఒక్కరికీ పౌష్టికాహారం అందించాలన్నారు. పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న అయిదు సంవత్సరాల లోపు చిన్నారులు ఉగండా,థాయ్‌లాండ్ వంటి దేశాలకంటే భారతదేశంలోనే అధికంగా వున్నారంటే ఇంతకంటే దౌర్భాగ్యం లేదన్నారు గోరు ముద్దలు గిరి గోరు ముద్దలు పేరుతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర వాప్తంగా 69వేల139 మంది చిన్నారులు పౌష్టికాహారాలోపంతో బాధ పడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్రసివిల్ సప్లై డైరెక్టర్ జి రవిబాబు,జేసీ సృజన,కమీషన్ సభ్యులు ఎన్ విజయకుమార్,ఎన్ శ్రీనివాసరావు,ఎల్ వెంకట్రావు,జి కృష్ణమ్మ, స్వర్ణగీత,అధికారులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన


రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జరుగుతున్న 9 రోజుల కార్యక్రమంలో భాగంగా తూర్పు నియోజక వర్గంలో వెలగ పూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది ఈశిబిరంలో 549 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో చోడే వెంకట పట్టాబి రామ్, కసుకుర్తి సతీష్, మోతుకూరి సుబ్బారావు, సంపంగి శ్రీను, బోర ధనరెడ్డి, బుడుమూరి గోవింద్, కాళ్ళ శంకర్, బొట్టా వెంకటరమణ, పోతనరెడ్డి వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

అరసవిల్లి సూర్యనారాయణ మూర్తిని దర్శించుకున్న ప్రముఖులు






రథసప్తమి సందర్భంగా అరసవిల్లి శ్రీసూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో స్వామివారిని మాజీ మంత్రి కిల్లి కృపారాణి, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదావు, వైసీపీ నేత తమ్మినేని సీతారాం స్వామి వారిని దర్శించుకున్నారు.

ఇన్స్పిరేడ్జ్ ఐటి కంపెనీలో మైక్యూర్ ఉచిత వైద్య శిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న మైక్యూర్ వైద్య సిబ్బంది

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: రుషికొండలో ఉన్న ఇన్స్పిరేడ్జ్ ఐటి సొలుషన్స్ లో మైక్యూర్ హాస్పిటల్స్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మైక్యూర్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మైక్యూర్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ముఖ్య కార్య నిర్వహణ అధికారి నరేంద్ర నెర్ల ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో ఇన్స్పిరేడ్జ్ ఐటి సోలషన్స్‌లో పనిచేయు 120 మందికి బాడీ మాస్ ఇండెక్స్ (బిఎంఐ), దంత పరీక్షలు, నేత్ర పరీక్షలు, షుగర్, బీపీ, పొడువు మరియు బరువు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా నరేంద్ర నెర్ల మాట్లాడుతూ మైక్యూర్ హాస్పిటల్ ఇలాంటి కార్యక్రమం చేపట్టడం హర్షణీయమన్నారు. ఈ వైద్య శిబిరంలో అసిస్టెంట్ మేనేజర్ మరియు మానవ వనరుల అధికారి నమ్రత కమ్మషి, టీంలీడర్.కార్పొరేట్ మానవ వనరుల అధికారి సారిక కోయిలదా, నిర్వాహక ఎగ్జిక్యూటివ్ అధికారి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అవసరం

నరసన్నపేట,న్యూస్‌లీడర్: ఆధ్యాత్మిక చింతన ప్రతివ్యక్తిలో ఉండాలని శ్రీ వెంకటేశ్వర భజన మండలి దార్మిక శాఖ జిల్లా ప్రతినిధి శిమ్మ .లక్ష్మనరావు అన్నారు. రథసప్తమి సందర్భంగా మండలం నారాయణ వలస గ్రామానికి చెందిన భజన బృందం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గున్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు కూడ భక్తి గేయాలు పాడి అందరని ఆనందపరిచారు.తెల్లవారి నుండి దేవాలయానిక చేరుకొని భక్తిపాటల తో భక్తులు కూడ వారు పాడిన పాటలకు ఆకర్శితులయ్యారు

మిషన్ ఎవరెస్టుకు ఎంపికపై హర్షం



కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ స్థానిక శ్రీనలంద స్కూల్‌కు చెందిన పూర్వపు విద్యార్థిని సంతబొమ్మాళి సర్పాపురం గ్రామానికి చెందిన కొయ్య ఆశాకిరణ రాణి మిషన్ ఎవరెస్టుకు రాష్ట్రం నుంచి ఏకైక వ్యక్తిగా ఎంపిక కావటం పట్ల ఆ పాఠశాల ప్రిన్సిపాల్ మండాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు వై. మురళి, నగేష్, నాగావు సుశీల, పద్మారావు, నేతింటి జగన్నాధరావు, కుసుముకుమారి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఫిజియోథెరపి కోర్సు పూర్తిచేసి టెక్కలిలో నివాసముంటున్న ఆమె యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిషన్ ఎవరెస్టు కార్యక్రమానికి వెళ్ళేందుకు ఆసక్తి చూపి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించటం చిన్నప్పటి నుంచి అభిలాషగా ఎంచుకున్న ఆశ కిరణ్ రాణి అన్నారు, ఆమె తమ పాఠశాలలో విద్యనభ్యసించటం గర్వంగా ఉందని ప్రిన్సిపల్ మండాల శ్రీనివాస్ అభినందించారు.

రోడ్డు పనులకు మంత్రి అచ్చెన్న శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న మంత్రి అచ్చెన్న

టెక్కలి న్యూస్ లీడర్: టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలం జెజె రోడ్డు నుండి దుప్పలపాడు వరకు రూ 70లక్షలతో నిర్మించనున్న తారురోడ్డు పనులకు రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శంకుస్థాపన చేసారు, ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు, మార్కెటింగ్ చైర్మన్, వెలమల విజయలక్ష్మి,, మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ కళ్లి నగయ్యరెడ్డి, బోయిన రమేష్, వి. కామేశ్వరరావు, కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో, తదితరులు, పాల్గొన్నారు.

బూత్ కమిటీలో మహిళలకు ప్రాధాన్యత నివ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రరాజు

విశాఖసిటీ, న్యూస్‌లీడర్: భారతీయ జనతా పార్టీ పశ్చిమ నియోజకవర్గం శక్తి కేంద్రల ఇంచార్జిల సమావేశం నగర కార్యాలయంలో జరిగింది. ఈ సమావే శానికి నగర అధ్యక్షులు నాగేంద్ర అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి రవీంద్ర రాజు విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పోలింగ్ బూత్ కమిటీలో మహిళలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి అని అన్నారు. పోలింగ్ బూత్ స్థాయిలో బలోపేతం చేసి ప్రతి నాలుగు నుండి ఐదు పోలింగ్ బూత్‌కి ఒక శక్తి కేంద్రాలు వెయ్యడం ద్వారా పార్టీని విశాఖ నగరంలో బలోపేతం చేయవచ్చు అని తెలియచేసారు. నాగేంద్ర మాట్లాడుతు పోలింగ్ బూత్ ప్రతి నాలుగు నుండి ఐదు పోలింగ్ బూత్ లకు ఒక శక్తి కేంద్రం వేయడం జరిగిందని వాటికీ ఒక ఇన్‌చార్జిని నియమించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, నరేంద్ర ప్రకాష్ ,సత్యమూర్తి, పార్లమెంట్ కన్వీనర్ జీజీ నాయుడు, అసెంబ్లీ కన్వీనర్ పొలిమేర శ్రీనివాస్ శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

స్పెల్లింగ్ పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: దేశవ్యాప్తంగా 5 నుంచి 9వ తరగతి విద్యార్థులకు స్పెల్లింగ్ క్లాస్‌మేట్ స్పెల్ బీ పోటీలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బిజినెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ శైలేంద్ర త్యాగి పేర్కొన్నారు. భారత దేశంలోనే అతిపెద్ద స్పెల్లింగ్ పోటీ తన 10వ సీజన్‌తో మళ్ళీ అందుబాటులోకి వచ్చిందన్నారు. జాతీయ ఛాంపియన్‌కు రెండు లక్షల నగదు బహుమానమే కాకుండా అమెరికాలోని వాషింగటన్ డీసీలో నిర్వహించే ప్రతిష్టాత్మక స్క్రిప్ నేషనల్ బీ 2018లో తల్లిదండ్రులతో కలిసి పాల్గొనే అవకాశం కల్పిస్తుందని వెల్లడించారు. నోట్‌బుక్ బ్రాండ్ ఐటిసి వారి క్లాస్‌మెట్ రేడియో మిర్చి భాగస్వామ్యంతో భారతదేశపు అత్యంత పెద్ద స్పెల్లింగ్ పోటీ క్లాస్‌మేట్ స్పెల్ బి 10వ సీజన్‌కు తెరతీసిందన్నారు. పోటీల్లో 16 మందిని ఎంపిక చేస్తామన్నారు. 30 నగరాల్లో వెయ్యి పాఠశాలల నుండి 3 లక్షల మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఇంగ్లీషు భాష విద్యను అత్యంత ఉన్నత స్థాయిలో ప్రతిపాదిస్తోందని తెలిపారు. ప్రతి నగరం లో 10 మంది విద్యార్థులు ఆన్‌లైన్ పరీక్షలకు హాజరౌవుతారని తెలియజేశారు.

గ్రామీణ పరిశుభ్రతపై అవగహన


మరుగుదొడ్ల అవసరాన్ని వివరిస్తున్న విద్యార్థులు

నరసన్నపేట, న్యూస్‌లీడర్ స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అద్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా దేశవానిపేటలో గ్రామీణ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింట సర్వే నిర్వహించి మరుగుదొడ్ల అవసరాన్ని స్థానికులకు తెలియజేసారు . బహిరంగ మల మూత్ర విసర్జన వలన కలిగే నష్టాలను, వాతావరణ కాలుష్య ప్రభావాల గురించి ప్రజలకు తెలియజేసారు . అనంతరం సర్వే వివరాలను సంబంధిత పంచాయతీ అధికారులకు అందజేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమణమూర్తి , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ముద్దాడ రవి విద్యార్థులు పాల్గొన్నారు.

జీవీఎంసీ కక్ష సాధిస్తోంది

గుత్తేదారు కృష్ణ ఆవేదన


హైకోర్టు ఇచ్చిన తీర్పు పత్రాన్ని చూపిస్తున్న గుత్తేదారు కృష్ణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జీవీఎంసీ చెప్పిన నగదు చెల్లించినా జోన్‌స్థాయి అధికారులు తనపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఓ గుత్తేదారు ఆవేదన వ్యక్తం చేసారు. నక్కవాని పాలెం స్వామి వివేకానంద కల్యాణ మండపం ఆవరణలో గుత్తేదారు పోరిపిరెడ్డి కృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2015-17కు సంబంధించి మూడేళ్ల కాలపరిమితికి గాను రూ.25. 70.000 కట్టానన్నారు. గత ఏడాది డిసెంబర్‌తో గడువు ముగియడంతో లీజు పొడిగించాలని జీవీఎంసీ జోన్-2 కమిషనర్‌కు దరఖాస్తు చేసుకున్నానని అయితే ఒక్క రోజులో రూ.2కోట్లు చెల్లించాలని అలాచెల్లిస్తేనే మూడేళ్లకు కాలపరిమితి పెంచుతామని నోటీస్ పంపించారన్నారు. దాని ఆధారంగా హైకోర్టును ఆశ్రయిస్తే ముందు చెల్లించిన దానికి అదనంగా కొంత మొ త్తం కలిపి వా రం రోజుల్లో చెల్లించాలని తీర్పు ఇచ్చిం దన్నారు. దీంతో నాలుగు రోజుల్లో రూ.34. 26లక్షల వరకు జోన్-2 కార్యా లయంలో కల్యాణ మండపం ఇన్‌చార్జి సమక్షంలో చెల్లించడం జరిగింది అయినా రెవెన్యూ సిబ్బంది కల్యాణ మండపానికి వచ్చి బోర్డులు పీకేసి తాళాలు వేస్తామని, పోలీసు కేసు పెడతామని బెదిరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ స్పందించి తనకు న్యాయం చేయాల్సింది గుత్తేదారు కోరుతున్నారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు వామన మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో ఆఫ్రిన్‌కు బంగారు పతకం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రైల్వేన్యూకాలనీ జీవీఎంసీ పరిధిలో గల కేవీఎస్ఎం బాలికల హైస్కూల్లో చదువుతున్న కె.ఆఫ్రిన్ తమిళనాడు కడలూరులో జరిగిన జాతీయ గ్రామీణ క్రీడలలో బాక్సింగ్‌లో 52కేజీల విభాగంలో అఫ్రిన్ బంగారు పతకం సాధించిందని స్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం స్వర్ణకుమారి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తున్న అఫ్రిన్‌ను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను కోచ్ వెంకటేశ్వరరావును స్కూల్ హెచ్ఎం అభినందించారు.

పోటెత్తిన భక్తజనం



టెక్కలి, న్యూస్‌లీడర్: శ్రీకాకుళం జిల్లాలో అరసవల్లి తర్వాత టెక్కలి వెంకటేశ్వర కాలనీలో ప్రసిద్ధి గాంచిన సూర్యనారా యణమూర్తి దేవస్థానం ఆలయానికి దేవాలయానికి భక్తులు పోటెత్తేరు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుం డా అన్నప్రసాదాలు పానీయాలు, గుడ్ ఫ్రెండ్స్ , ప్రెసిడెంట్ అసో సియేషన్ ఏర్పాటు చేసారు. గుడ్ ఫ్రెండ్స్ ముక్కా మల్లేశ్వరెడ్డి, రాజేష్,కిరణ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నరసన్నపేటలో...



:రథసప్తమి సందర్భంగా సూర్యనారాయణ దేవస్థానంలో పోటెత్తిన భక్త జనంతో కిటకిటలాడింది భక్తులు అర్ధరాత్రి నుండి స్థాని సూర్యనారాయణ దేవస్థానంలో క్యూకట్టి నిలబడ్డారు రథసప్తమి దినంన భక్తులు ఇచ్చిన కొబ్బరి కాయలు పాలలుతో ముందుగా పాలభిషేకం అరసవెల్లి, నరసన్నపేటలో మాత్రం ఈ సూర్యనారాయణస్వామి దేవాలయాలు ఉన్నందున నరసన్నపేట దేవాలయం కిటకిటలాడింది.

కొత్తమ్మతల్లికి రూ. 25వేలు వితరణ


మేనేజర్‌కు చెక్కును ఇస్తున్న ఉమామహేశ్వరరావు

కోటబొమ్మాళి,న్యూస్‌లీడం: స్థానిక కొత్తమ్మతల్లి ఆలయంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి మాడుగుల ఉమా మహేశ్వరరావు తన తండ్రి సత్యలక్ష్మినారాయణ జ్ఞాప కార్థం రూ. 25వేలు చెక్కును వితరణగా అందజేశారు. ఈ మేరకు ఆలయ మేనేజర్ వాకచర్ల రాధాకృష్ణకు చెక్కును అంద జేశారు. విశాఖపట్నంకు చెందిన ఉమమ హేశ్వరావు తన తండ్రి జన్మదినం ఫిబ్రవరి 16న సందర్భంగా అన్నదానం చేయాలని ఈఓను కోరారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

జిల్లా రెవెన్యూ అధికారి రాజ్‌కుమార్



విజయనగరం,న్యూస్‌లీడర్ : ఓటరు తన బాధ్యతగా తన ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి ఆర్.ఎస్. రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ నెల 25వ తేదీన జరగనున్న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 2కె రన్ నిర్వహించారు. కోట జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ రన్ ను పోలీస్ శిక్ష ణా కేంద్రం ప్రిన్సిపల్ రాజశిఖామణి జెండా ఊపి ప్రారంభిచారు. ఈ రన్ మూడులాంతర్లు, గంటస్థంభం, రైల్వేస్టేషన్ మీదుగా సాగి జిల్లా పరిషత్ చేరుకుంది. కార్యక్రమంలో రాజ్‌కుమార్ మాట్లాడుతూ. ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ల నమోదు కోసం ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. మంగళవారం నిర్వహించిన ర్యాలీలో విజేతలైన బాలుర విభాగంలోని టి.ఈశ్వరరావుకు ప్రథమ బహుమతి , వి.సాయిప్రసాద్‌కు ద్వితీయ, జి.హరి తృతీయ బహుమతులు వచ్చాయి. బాలికల విభాగంలో జి.గాయత్రి, వి.మౌనిక, ఎం.మౌనిక వరుసగా ప్రధమ, ద్వితీయ,తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ఓటర్ల దినోత్సవం రోజున విజేతలకు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. అదేవిధంగా వ్యాసరచన పోటీలలో ముగ్గుల పోటీల్లో విజేతలకు కూడా అదే రోజు బహుమతులు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. టి.వేంకటేశ్వరరావు, డి.ఆర్.ఓ. మురళీ, డి.ఆర్.డిఏ.పి.డి.సుబ్బారావు ఎన్నికల సిబ్బంది. విద్యార్థినీ విద్యార్థులు క్రీడాకారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో యువతదే ప్రధాన భూమిక



నరసన్నపేట,న్యూస్ లీడర్ : మహా త్మా గాంధీ కలలుగన్న ఆదర్శవంతమైన గ్రామీణ సమాజ నిర్మాణంలో యువత ప్రధాన భూమిక పోషించాల్సిన అవసరం ఉందని జెడ్పిటిసి చింతు శకుంతల అన్నారు . స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థులు దేశవానిపేటలో ఏర్పాటు చేసిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు . జాతీయ సేవా పథకం ఒక ముఖ్య సేవా సంస్థగా, సామాజిక మార్పునకు కృషి చేయడం జాతి గర్వించ దగ్గ అంశమన్నారు. మరుగు దొడ్ల నిర్మాణంపై ప్రజల్లో చైతన్యం కలిగించాలని విద్యార్థులకు సూచించారు. సర్పంచ్ గొద్దు ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, ఎంపిటిసి సభ్యులు తాలాబత్తుల గోవింద రావు, కళాశాల డైరెక్టర్ సీహెచ్ దుర్గాప్రసాద్, దేసవనిపేట ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు స్కూల్ కమిటీ చైర్మన్ జగన్నాధం ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం సమన్వయకర్త ముద్దాడ రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

సమ్మెకు మద్దతుగా అంగన్‌వాడీల ర్యాలీ


మానవహారం నిర్వహించి ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్ : సంఘటిత, అసంఘటిత కార్మికులు దేశ వ్యాప్తంగా చేపట్టిన సమ్మెకు మద్దతుగా స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో గల జలుమూరు, కోటబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీల కార్యకర్తలు, ఆయా లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న సిఐటియు టెక్కలి డివిజనల్ కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీల కార్యకర్తల జీతాలు రూ.18వేలుకు పెంచాలని, అలాగే అయాల వేతనాలు పెంచాలని వారి సర్వీసులను క్రమబద్దీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు డి. సుధ, రుక్మిణి పాల్గొన్నారు.

విద్యుత్ నిల్వకు ఏపీ వేదిక

- పైలెట్ ప్రాజెక్టుకు సుజ్లాన్ గ్రూప్ సంసిద్ధత
- మంత్ర డాటా సెంటర్ ఏర్పాటుకు ప్రణాళికలు
- 21 రోజుల్లో అన్ని అనుమతులకు సీఎం హామీ

దావోస్, న్యూస్‌లీడర్:

పునరుత్పాదక విద్యుత్ నిల్వకు సంబంధించి పైలెట్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టేందుకు సుజ్లాన్ గ్రూప్ ఆసక్తి కనబరుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో పవన, సౌర విద్యుత్ రంగాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న ఈ సంస్థ పవన, సౌర, గ్యాస్ ఆధారిత విద్యుత్ రంగాలలో తమ భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై ద ృష్టి పెట్టింది. పునరుత్పాదక విద్యుత్ నిల్వ విషయంలో భారీ పరిశోధనలు చేస్తున్నామని సుజ్లాన్ గ్రూప్ సీఎండీ తుల్సి తంతి దావోస్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తమ సంస్థకు గ్యాస్ కేటాయింపులు అంశాన్ని పరిష్కరించిందని ముఖ్యమంత్రితో తంతి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రితో సమావేశమైన 'మంత్ర డాటా సెంటర్స్' బోర్డ్ మెంబర్ మోహన్ చైనాని అన్నారు. ఇందుకు అవసరమైన భూమి, విద్యుత్, ఫైబర్ వసతులు కల్పించాలని మోహన్ కోరగా, కావాల్సిన సౌకర్యాల కల్పనతో పాటు అన్ని అనుమతులు 21 రోజుల్లో ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. గూగుల్, యాక్సెంచర్ డేటా సెంటర్లు కూడా ఏపీలో నెలకొల్పేలా సహకరిస్తామని మోహన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. భారతదేశంలో దీర్ఘకాలంగా కార్యకలాపాలు సాగిస్తున్న గ్లోబల్ ఫార్మా కంపెనీ 'రోషే' మరింతగా విస్తరించాలని నిర?యించింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రితో 'రోషే' ప్రతినిధి క్రిస్టోఫె ఫ్రాంజ్ తెలిపారు. ప్రస్తుతం తాము అత్యున్నత ఎలక్ట్రానిక్ మెడికల్ హెల్త్ రికార్డుల తయారీపై అధ్యయనం చేస్తున్న విషయాన్ని ఫ్రాంజ్ వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో నాలుగు నెలల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇలాంటి ఉత్తమ ప్రయత్నం మొదలుపెట్టామని, మీరు కూడా కలిసి వస్తే సంయుక్తంగా చేపడదామని ఫ్రాంజ్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. 'రోషే' సంస్థ ఏపీని తమ వైద్య పరికరాల తయారీ కేంద్రంగా చేసుకుంటే బావుంటుందని సూచించారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ పన్ను విధానం అవలంభిస్తున్నాయని, దేశీయంగా వైద్య పరికరాల తయారీ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. 'రాష్ట్రంలో రెండో తరం విద్యుత్ రంగ సంస్కరణలు అమలుతో విద్యుత్ వినియోగం పెరిగినా చార్జీలు పెరగనివ్వలేదు. న్యాయమైన, స్వచ్ఛమైన విద్యుత్ కోసం సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిని పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. ఇందుకోసం అత్యుత్తమ విధాన నిర్ణయాలు తీసుకుంటున్నామ' ని తనను కలిసిన ఏబీబీ అధ్యక్షుడు చున్యున్‌గుతో ముఖ్యమంత్రి అన్నారు. సౌర, పవన, హైబ్రీడ్ విద్యుత్ రంగాలలో ఏపీ అనుసరిస్తున్న నూతన విధానాలను, అమరావతిలో కాలుష్య రహిత విద్యుత్ వాహనాలకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని వివరించారు. ఏపీలో నెలకొల్పాలని ఏబీబీ తయారీ కేంద్రాన్ని నెలకొల్పాలని చున్యున్‌గును ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్ విధానాలను అధ్యయనం చేసి, తయారీ కేంద్ర ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటామని చున్యున్‌గు బదులిచ్చారు. న్యూయార్క్‌లోని యూఎన్ జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో నిర్వహించే 'వరల్డ్ లీడర్స్ ప్యానెల్స్'లో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రిని 'బ్లూమ్‌బెర్గ్' సంస్థ సీఈవో జస్టిన్ స్మిత్ ఆహ్వానించారు. ముఖ్యమంత్రిని జస్టిన్ స్మిత్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి బ ృందంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ జాస్తి కృష్ణకిశోర్, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్, ఆరోఖ్యరాజ్, వ్యవసాయ సలహాదారు టి. విజయకుమార్ ఉన్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలుపు మాదే: టీటీవీ



చెన్నై:

రాష్ట్రంలో స్థానిక సంస్థలు, శాసనసభ ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలుపు తమదేనని ఆర్కేనగర్ స్వతంత్ర ఎమ్మెల్యే టీటీవీ దినకరన్ పేర్కొన్నారు. ఆర్కేనగర్‌లోని ఓటర్లకు సోమవారం సాయంత్రం టీటీవీ దినకరన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తండయారుపేటలోని నేతాజీ నగర్ ప్రాంతంలో ఓపెన్‌టాప్ జీపులో పర్యటించారు. ఆయన వెంట 'అనర్హ' ఎమ్మెల్యేలు తంగ తమిళ్‌సెల్వన్, వెట్రివేల్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో టీటీవీ మాట్లాడుతూ బస్సు ఛార్జీలు పెంపుతో సాధారణ, మధ్య తరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం పంతానికి పోకుండా బస్సు ఛార్జీల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండు చేశారు. తాను ముఖ్యమంత్రిని ఏక వచనంతో పిలుస్తున్నట్లు మంత్రులు చెబుతున్నారంటూ, వాస్తవానికి ముఖ్యమంత్రే తనను ఏక వచనంతో పిలుస్తున్నారన్నారు. తాను అత్తింటికి వెళ్తానని చెప్పారని, ప్రస్తుతం వారే ఆ పరిస్థితికి లోనయ్యారన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని, ఏ సమయంలోనైనా శాసనసభకు ఎన్నికలు జరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఆ ఎన్నికల్లో పోటీ చేయడానికి తమ వర్గానికి ఉమ్మడి గుర్తు అవసరమవుతుందని చెప్పారు. దీంతో కొత్త పార్టీ ప్రారంభించాల్సిన పరిస్థితి ఏర్పడితే అన్నాడీఎంకే సభ్యులుగా ఉన్న వెంట్రివేల్, తంగ తమిళ్‌సెల్వన్ ఆ పార్టీలో ఎలా చేరుతారని ప్రశ్నించారు. అందువల్ల బయటి నుంచి మద్దతిస్తామని వారు స్పష్టం చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించి జయలలిత నిజమైన రాజకీయ వారసులు తామేనని నిరూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నటులు రజనీకాంత్, కమల్‌హాసన్ రాజకీయ ప్రవేశం తమకు తిరోగమనం కలిగించదన్నారు. నెంబరు ఒన్ ఎవరనే విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారని, ఏ సమయంలో ఎన్నికలు వచ్చినా విజయం సాధిస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమకు మద్దతు ఇస్తారని, అందువల్ల ఎవరితోనూ తమకు ఇబ్బందిలేదన్నారు.

లిబియాలో పేలిన కారు బాంబు.. 33 మంది మృతి



లిబియా:

లిబియాలో గుర్తు తెలియని దుండగులు కారు బాంబు పేలుళ్లకు పాల్పడ్డారు. సెంట్రల్ అల్ సల్మనీ జిల్లా పశ్చిమ బెన్‌ఘాజీ పట్టణంలోని మసీదు ప్రాంగణంలో ఈ పేలుళ్ల సంభవించాయి. బాంబు పేలుళ్లలో 33మంది ప్రాణాలు కోల్పోగా..మరో 50 మందికి పైగా గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పలు ఆస్పత్రులకు తరలించారు.

సమాచారమందుకున్న భద్రతాబలగాలు, వైద్య శాఖ అధికారులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. అయితే వారు అక్కడికి వచ్చిన 15 నిమిషాల సమయంలోనే మరో భారీ బాంబు పేలుడు సంభవించింది. రెండోసారి జరిగిన పేలుడులో అంబులెన్స్‌లో ఉన్న చాలా మందికి గాయాలయ్యాయి. గాయాలైన వారిలో మిలటరీ దళాలు, వైద్య సిబ్బంది, ప్రజలు ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది పరిస్థితి విషమంగా ఉన్నదని..మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు వెల్లడించారు. అయితే ఈ దాడులకు సంబంధించి ఏ ఉగ్రవాద సంస్థ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇటీవలి కాలంలో లిబియాలోని మసీదు పరిసర ప్రాంతాల్లో తరచూ దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే.

అమరావతిలో 'ప్రపంచ శాంతి' పండుగ



అమరావతి, లీడర్:

ఫిబ్రవరి 3నుంచి 5 వరకు అమరావతిలో "ప్రపంచ శాంతి" పేరుతో బుద్ధ ఫెస్టివల్ నిర్వహించతలపెట్టినట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిల ప్రియ వెల్లడించారు. బుధవారం సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో ఆమె విలేకరులతో మాట్లాడారు. బుద్ధిజాన్ని ప్రమోట్ చేయాలని ఉద్దేశ్యంతో చేస్తున్న ఈ వేడుకల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న 2000 మంది మాంక్స్ పాల్గొంటున్నట్లు వెల్లడించారు. ప్రపంచం శాంతి కోసం ఈ ఈవెంట్ చేస్తున్నామని పర్యాటక శాఖ తరపున బుద్ధిజాన్ని ప్రమోట్ చేస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 100 ప్రముఖ బుద్ధ ప్రదేశాలలో ఈ బృందం తిరుగుతుందని ఆమె చెప్పారు.బౌద్ధ భిక్షువులు ఈ ఫెస్టివల్‌లో ప్రపంచ శాంతి కోసం ఉపన్యసిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంతో వరల్డ్ రికార్డు పొందుతామని చెప్పారు. బౌద్ధక్షేత్రాలలో పర్యాటకుల కోసం అవసరమైన అన్ని మౌలిక వసతులు, సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో సీసీ కెమేరాలు కూడా ఏర్పాటుచేయబోతున్నట్లు వెల్లడించారు. పర్యాటన శాఖ చేస్తున్న ఈవెంట్స్‌పై ప్రజలు నుంచి మంచి ఆదరణ వస్తుందని మంత్రి అఖిలప్రియ హర్షం వ్యక్తం చేశారు. గండికోటలో రోప్ వేను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారని త్వరలోనే తగు ఏర్పాటు ప్రారంభిస్తామని తెలిపారు.

తెలంగాణ వక్ఫ్ బోర్డు సంచలన ఉత్తర్వులు

రాత్రి 9 గంటలు దాటాక వివాహాలు చేయడం ఇక నిషేధం...



హైదరాబాద్ :

హైదరాబాద్ నగరంలో ఇక నుంచి రాత్రి 9.00 గంటల తర్వాత వివాహాలు చేస్తే ఖాజీలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ వక్ఫ్ బోర్డు హెచ్చరించింది. నగరంలో రాత్రివేళ 9 గంటల దాటాక ముస్లిమ్‌లు ఫంక్షన్ హాళ్లలో వివాహాలు చేసుకుంటున్నందు వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అందువల్లే ఫిబ్రవరి 1వతేదీ నుంచి రాత్రివేళ వివాహాలు చేయకుండా నిషేధ ఉత్తర్వులు జారీచేసినట్లు వక్ఫ్ బోర్డు నిర్ణయించినట్లు ఛైర్మన్ ముహమ్మద్ సలీం చెప్పారు. రాత్రివేళ 9 గంటల తర్వాత వివాహాలు చేసిన ఖాజీలకు నోటీసులు జారీ చేయడంతోపాటు వారికి వివాహ బుక్ లెట్, సర్టిఫికెట్లు జారీ చేయమని సలీం స్పష్టం చేశారు. హజ్ హౌస్ లో పోలీసు అధికారులు, ముస్లిమ్ మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి ఈ నిర్ణయం తీసుకున్నారు. రాత్రివేళ మ్యూజిక్ పెట్టి బాణసంచా కాల్చడం వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతున్నందు వల్ల రాత్రివేళ వివాహాలు చేయడాన్ని వక్ఫ్ బోర్డు నిషేధించడం మంచి పరిణామమని జమాత్ ఏ ఇస్లామీ హింద్ అధ్యక్షుడు హమీద్ ముహమ్మద్ ఖాన్, జామియా నిజామియా రెక్టార్ ముఫ్తీ ఖలీల్ అహ్మద్ లు వ్యాఖ్యానించారు.

టెలికాం షేర్లకు జియో దెబ్బ

ముంబై:

దలాల్ స్ట్రీట్‌లో కొత్త గరిష్టాల హోరు కొనసాగుతూనే ఉంది. తాజాగా నిఫ్టీ 11,100స్థాయిని కూడా దాటేసింది. ఆరంభంలో కన్సాలిడేషన్ బాట పట్టిన మార్కెట్లు లాభాలతో పుంజుకున్నాయి. ఈ క్రమంలో నిఫ్టీ ఈ గరిష్టాన్ని తాకింది. అయితే తీవ్ర ఊగిసలాటలమధ్య మార్కెట్లు మళ్లీ ఫ్లాట్‌గా మారాయి. మరోవైపు గురువారం డెరివేటివ్ కౌంటర్‌కు చివరి రోజు. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్ల అప్రమత్తతగా వ్యవహరిస్తున్నట్టు ఎనలిస్టులు పేర్కొంటున్నారు. మెటల్, ఆటో, నష్టపోతుండగా, బ్యాంక్స్ ,ఐటీ లాభాల్లో కొనసాగుతున్నాయి. దీంతో నిఫ్టీ బ్యాంకు కొత్త గరిష్టాన్ని తాకింది. కానీ ప్రాఫిట్‌బుకింగ్ కారణంగా నష్టాల్లోకి మళ్లింది. టీసీఎస్ షేరు కూడా ఆల్ టైం ని తాకింది.

మరోవైపు రిలయన్స్ జియో ప్రకటించిన రిపబ్లిక్ డే ఆఫర్లదెబ్బతో టెలికాం దిగ్గజాల షేర్లు భారీగా నష్టపోతున్నాయి. భారతి ఎయిర్‌టెల్ 4 శాతం క్షీణించి, ఐడియా 5 శాతం పతనమై టాప్ లూజర్స్‌గా ఉన్నాయి. వీటితోపాటు ఆర్‌కాం కూడా 2శాతం నష్టాలతో కొనసాగుతోంది.

బెస్ట్ ఫిల్మ్: సచిన్-ఏ బిలియన్ డ్రీమ్స్



ఢిల్లీ:

మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెండుల్కర్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన సినిమా 'సచిన్: ఎ బిలియన్ డ్రీమ్స్'. గత ఏడాది విడుదలైన ఈ సినిమా ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ వేదికపై ఈ సినిమా రెండు అవార్డులను కైవసం చేసుకుంది. 11వ బ్రిహాన్ ఇంటర్నేషనల్ ఎఫ్‌ఐసీటీఎస్ ఫెస్టివల్-2018లో బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ ఫిల్మ్ అవార్డును ఈ సినిమా దక్కించుకుంది.

జనవరి 16 నుంచి 18 వరకు ఈ ఫెస్టివల్ నిర్వహించారు. ఒలింపిక్, పారా లింపిక్ కమిటీలు, ఆ దేశ క్రీడా, సాంస్కృతిక శాఖలకు చెందిన మంత్రులు సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీడలకు సంబంధించిన సినిమాలకు మాత్రమే ఈ ఫెస్టివల్‌లో అవార్డులు ప్రకటిస్తారు. డాక్యుమెంటరీ విభాగంలో పలు దేశాలకు చెందిన సినిమాల నుంచి 'సచిన్: ఎ బిలియన్ డ్రీమ్స్'కు గట్టి పోటీ ఎదురైంది. వాటన్నింటినీ వెనక్కినెట్టి సుదీర్ఘ డాక్యుమెంటరీ విభాగంలో సచిన్ సినిమా దర్శకుడు జేమ్స్ ఎర్కిన్సన్ 'బెస్ట్ డైరెక్టర్' అవార్డును కైవసం చేసుకున్నాడు. అలాగే సుదీర్ఘ డాక్యుమెంటరీ సినిమా విభాగంలో ఈ సినిమా 'బెస్ట్ ఫిల్మ్' అవార్డును దక్కించుకుంది.

బెస్ట్ డైరెక్టర్ అవార్డును ఎర్కిన్సన్... బెస్ట్ ఫిల్మ్ అవార్డును నిర్మాత రవి భాగ్‌చంద్క అందుకున్నారు. ఈ సందర్భంగా ఎర్కిన్సన్ మాట్లాడుతూ.. 'నాకు దక్కిన అరుదైన గౌరవాల్లో ఇది ఒకటి. 'సచిన్' సినిమా కోసం అతన్ని, అతని కుటుంబసభ్యులను, సహచర ఆటగాళ్లతో మాట్లాడాను. అలాగే ప్రత్యర్థి జట్ల ఆటగాళ్లతోనూ సచిన్ గురించి చర్చించా' అని ఆయన తెలిపారు.

గత ఏడాది మే 26న విడుదలైన ఈ సినిమా హిందీ, మరాఠీ, ఇంగ్లీష్, తమిళ, తెలుగు భాషల్లో విడుదలై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.

ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో అగ్నిప్రమాదం



హైదరాబాద్ :

సోమాజిగూడలోని బీఆర్ అంబేద్కర్ ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అక్కడి సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమైంది. తక్షణమే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన ట్రాన్స్‌పోర్టు ఆఫీస్‌కు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసింది. ఈ అగ్నిప్రమాదంలో పలు దస్త్రాలు కాలిపోయాయి.

గిరిజన బాలిక ఆత్మహత్యపై నిరసన

ఒడిశాలో బంద్..

భువనేశ్వర్:

ఒడిశాలో అత్యాచారబాధితురాలు ఆత్మహత్యకు నిరసనగా కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. కోరాపుట్ జిల్లా కుందులిలో అత్యాచారానికి గురైన 14 ఏళ్ల గిరిజన బాలిక ఆత్మహత్య చేసుకోవడంతో..కాంగ్రెస్, బీజేపీ నేతలు కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చారు. భువనేశ్వర్ రైల్వే స్టేషన్‌లో రైల్వే ట్రాక్ దిగ్బంధం చేసి..ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బంద్ పిలుపు నేపథ్యంలో విద్యార్థుల భద్రతాకారణాల రీత్యా స్కూళ్లు, కాలేజీలను మూసివేశామని, పరీక్షలను వాయిదా వేశామని అధికారులు వెల్లడించారు.

అత్యాచారానికి గురైన గిరిజన బాలికకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని.. దీనికి బాధ్యత వహిస్తూ నవీన్‌పట్నాయక్ సీఎం పదవికి రాజీనామా చేయాలని ఓపీసీసీ చీఫ్ హరిచందన్ డిమాండ్ చేశారు. 9వ తరగతి చదువుతున్న బాధిత గిరిజన బాలిక తనపై అత్యాచారం జరిగిన 100 రోజుల తర్వాత కఠిన నిర్ణయం తీసుకుందన్నారు. ఆమెను అధికారులు, పోలీసులు, డాక్టర్లు మానసికంగా చాలా హింసించారని ఆయన ఆరోపించారు.



పోరాడి గెలిచిన పద్మావత్

ఇది భన్సాలి మార్క్ విజయం





ఈ మధ్య కాలంలో... బాలీవుడ్‌నే కాదు, యావత్ సినీ ప్రపంచాన్నీ కుదిపేసిన పేరు.... పద్మావత్! వివాదాలు, విమర్శలతో పద్మావత్ పేరు మార్మోగిపోయింది. చిత్ర బృందాన్ని 'చంపేస్తాం' అని ఓ వర్గం బెదిరించేంత వరకూ వెళ్లిందంటే... 'పద్మావత్' రేపిన ప్రకంపనలేంటో అర్థం చేసుకోవచ్చు. చరిత్రని చరిత్రగానే చూపిస్తున్నాం.. కల్పితాలు లేవు.. అని దర్శకుడు హామీ ఇచ్చేంత వరకూ 'పద్మావత్' వివాదం రేగుతూనే ఉంది. సెన్సార్ తన కత్తెరకు మరింత పదును పెట్టి, అణువణువూ గాలించి, విమర్శలకు తావివ్వకుండా సెన్సార్ చేసి.. విడుదలకు అనుమతులు ఇచ్చింది. దాంతో 'పద్మావత్' వచ్చేసింది. ఈనెల 25న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతోంది. మంగళవారం హైదరాబాద్ లో ప్రీమియర్ షోలు పడిపోయాయి. మరి 'పద్మావత్' ఎలా ఉంది? టాక్ ఏమిటి?

కథేంటంటే...?: చరిత్రపై అవగాహన ఉన్న వాళ్లకు, అల్లావుద్దీన్ ఖిల్జీ పరిపాలన గురించి తెలిసిన వాళ్లకు 'పద్మావత్' కథ పరిచయమే. అల్లావుద్దీన్ ఖిల్జీ (రణవీర్ సింగ్) అడ్డదారుల్లో సింహాసనం అధిష్టిస్తాడు. తనో కామ పిపాసి. ప్రపంచంలో అందమైనవీ, అద్భుతమైనవన్నీ తన దగ్గరే ఉండాలని ఆశ పడతాడు. అందు కోసం ఎంతటి దుర్మార్గమైనా చేసేస్తాడు. ఈ ప్రపంచంలోనే అత్యంత అందగత్తె 'పద్మావత్' గురించి ఖిల్జీకి తెలుస్తుంది. తనో రాజ్‌పుత్ వంశానికి చెందిన వీరనారి. అప్పటికే ఓ రాజ్‌పుత్‌కు అర్థాంగి. అయినా సరే.. పద్మావతిని దక్కించుకోవాలని కుట్ర పన్నుతాడు. రాజపుత్‌లపై యుద్ధం ప్రకటిస్తాడు. మరి ఖిల్జీ పద్మావతిని దక్కించుకున్నాడా? లేదంటే పద్మావతి వీరత్వం ముందు తలవంచాడా? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

చరిత్ర పాఠం కాబట్టి... వీలైనంత సులభంగా అర్థమయ్యేలా చెప్పాలి. ఆ విషయంలో భన్సాలీ విజయం సాధించాడు. చరిత్ర గురించి అవగాహన లేని ప్రేక్షకుడు కూడా కథలోకి తేలిగ్గా ప్రవేశిస్తాడు. ఎనిమిది వందలమంది దాసీలతో పద్మావతి ఖిల్జీలపైకి దండెత్తే సన్నివేశంలో భన్సాలీ దర్శకత్వ ప్రతిభ అణువణువూ కనిపిస్తుంది. పతాక సన్నివేశాల్లో రాజ్‌పుత్‌ల త్యాగాన్ని బాగా ఎలివేట్ చేశారు. ఈ సినిమాని నిలబెట్టే ఘట్టం అది. తొలి భాగంలో కథని చెప్పడానికి, పాత్రల్ని పరిచయం చేయడానికి ఎక్కువ సమయం తీసుకున్న దర్శకుడు.. ద్వితీయార్థంలో డ్రామాని పండించి... తనదైన మార్క్ వేయగలిగాడు. తెలిసిన కథని ఆసక్తిగా చెప్పడంలో సఫలీకృతుడయ్యాడు. చరిత్రని అటూ ఇటూ మారిస్తే వివాదాలు తలెత్తుతాయని తెలుసు. అందుకే వీలైనంత వివాదాలకు దూరంగా ఈ కథని నడిపించాడు. సెన్సార్ కత్తెరకు ఈ సినిమా బలైన సంగతి తెలిసిందే. అందుకే.. చాలా చోట్ల కథ జంప్ అవ్వడం కనిపిస్తుంటుంది. అక్కడక్కడ గందరగోళం నెలకొంది.

ఎవరెలా చేశారంటే..: రణవీర్ సింగ్, దీపికా పదుకొణె, షాహిద్ కపూర్.. పాత్రలు ఈ కథలో కీలకం. ఆ పాత్రల్ని దర్శకుడు తీర్చిదిద్దిన విధానం బాగుంది. మూడు పాత్రల్నీ శక్తిమంతంగా మలిచాడు. ఈ మూడింటిలో ఎక్కువ మార్కులు వేయాలనుకుంటే మాత్రం రణవీర్ సింగ్‌కి దక్కుతాయి. ఖిల్జీగా క్రూరత్వాన్ని అద్భుతంగా పండించాడు. పద్మావతిని దక్కించుకోవడానికి తాను వేసే ఎత్తుగడలు, ఆయా సన్నివేశాల్లో రణవీర్ నటన ఆకట్టుకుంటుంది. ఆ తరవాత స్థానం కచ్చితంగా దీపికా పదుకొణెదే. ఆమె చేసిన అత్యుత్తమ పాత్రల్లో తప్పకుండా పద్మావతి ఉంటుంది. ఈ పాత్ర కోసం ఆమె పడిన కష్టం తెరపై కనిపిస్తుంది. రొమాంటిక్ పాత్రల్లో కనిపించే షాహిద్ కపూర్ రాజ్‌పుత్ వీరుడిగా మారడం కొత్త అనుభవం. మిగిలిన పాత్రధారులంతా... సంజయ్‌లీలా భన్సాలీ కలకు ప్రాణం పోశారు. సాంకేతికంగా పేరు పెట్టడానికేం లేదు. కాకపోతే.. సంజయ్ లీలా భన్సాలీ గత చిత్రాలతో పోలిస్తే... పాటల్లో దమ్ము తగ్గిందనే చెప్పాలి. అయితే నేపథ్య సంగీతంలో వినిపించే బీజియమ్స్ రోమాలు నిక్కబొడిచేలా చేశాయి. రాజ దర్బార్, కోటలు విస్తుపోయేలా ఉన్నాయి. సీజీ వర్క్ కూడా అత్యంత సహజంగా ఉంది. యుద్ధ సన్నివేశాలపై అంత దృష్టి పెట్టలేదు. భన్సాలీ దృష్టంతా డ్రామాపైనే ఉంది.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
గురువారం 25-1-2018

హెడ్ ఫోన్స్ లో.. భరత్ అను నేను

హెడ్ ఫోన్స్ ను సిద్ధం చేసుకోండి. ఇంతవరకు సినిమా విడుదలకు ముందు ఫస్ట్ లుక్ మాత్రమే విడుదల చేసే వారు... ఇప్పుడు ఫస్ట్ ఆడియో కూడా వచ్చేస్తుంది. ఈ కొత్తదనానికి తెరతీస్తోంది దర్శకుడు కొరటాల శివ. ఆయన మాట విని హెడ్ ఫోన్స్ తో సిద్ధంగా ఉండండి... మరో మూడు రోజుల్లో కొత్త సీఎంగారి ప్రమాణ స్వీకారం వినడానికి. కొరటాల శివ దర్శకత్వంలో మహేష్ బాబు భరత్ అను నేను సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. దాదాపు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా విడుదలకు అన్ని హంగులు సమకూర్చుకుంటోంది. ఆ సినిమా పేరును ఇంత వరకు అధికారికంగా చిత్రయూనిట్ ప్రకటించలేదు. తొలిసారి జనవరి 26న ప్రకటించబోతోంది. టైటిల్ లోగోతో పాటూ మహేష్ బాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆడియోను కూడా విడుదల చేయబోతున్నారు. సో... అభిమానులంతా సిద్ధంగా ఉండాలంటూ దర్శకుడు కొరటాల శివ ట్విట్టర్లో కోరారు. ట్విట్టర్లో పోస్టు వచ్చిన కొన్ని గంటల్లోనే వైరల్ అయిపోయింది.

అ'సాధారణ' దేశభక్తుడు




సొంత ఖర్చుతోనే స్వాతంత్ర్య దినోత్సవం

అబ్దుల్ కలాం జయంతి, వర్ధంతి వేడుకలు

అబ్దుల్ కలాం విగ్రహం నిర్మాణం





ప్రత్యేక ప్రతినిధి :
పండుగలు, పుట్టిన రోజులు, పెళ్ళిరోజుల వంటి వేడుకలు అందరూ ఎంతో డబ్బు ఖర్చుచేసి ఆడంబరంగా చేసుకుంటారు. అయితే నిస్వార్థంగా దేశానికి సేవ చేసిన మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను, స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం తనకున్నంతలో నిర్వహిస్తూ ఉంటారు షేక్ ఖాసిమ్. ఈయనొక మధ్యతరగతికి చెందిన సాధారణ కష్టజీవి. ఎన్ఏడీ కొత్తరోడ్డు కూడలిలో సితారా గ్యాస్ స్టవ్ సర్వీసెస్ పేరుతో గ్యాస్ స్టవ్‌లు అవీ మరమ్మత్తులు చేసే ఓ చిన్న షాపు యజమాని. అదే ఈయన జీవనాధారం. రోజంతా కష్టపడి సంపాదించేదే ఆయన ఆదాయం. ఎనభయ్యోపడిలోకి అడుగుపెడుతున్న ఈ వృద్ధుడు రాజకీయాలకే కాదు రాజకీయ నాయకులకు కూడా ఆమడ దూరంలో ఉంటారు. ఇన్నాళ్ళ నుంచి కష్టపడుతూ కూడా ఆస్తులు పోగేసుకోవాలనే ఆలోచన లేకుండా దేశభక్తి కార్యక్రమాల కోసం ఖర్చుచేస్తున్నారు. 15 ఏళ్ళుగా స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ జండాకు వందన సమర్పణ, పాఠశాల పిల్లలకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం వంటివి చేస్తున్నారు. స్వాతంత్ర్యదినం ప్రాముఖ్యతను చిన్నారులకు తెలిసేలా విద్యావేత్తల ప్రసంగాలు ఏర్పాటుచేస్తారు.

కలాం గురించి వ్యాసం:
ఇదిలా ఉండగా ఒకసారి 'లీడర్' పత్రికలో భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం గురించిన వ్యాసం ఈయన కంటపడింది. వ్యాసాన్ని చదివిన ఈయన కలాంకు పెద్ద అభిమానిగా, ఇంకా చెప్పాలంటే భక్తుడిగా మారిపోయారు. సామాన్య కుటుంబంలో పుట్టి, ఘన చరిత్ర కలిగిన గొప్ప దేశానికి ప్రథమ పౌరుడి స్థాయికి ఎదిగిన కలాం చరిత్ర అందరికీ స్ఫూర్తి దాయకమే. విద్యావేత్త, శాస్త్రజ్ఞుడు, స్వాప్నికుడు, తాత్వికుడు, మేధావి, కళాకారుడు, నిస్వార్థి, నిగర్వి, ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కకు మించిన గుణాలు ఆ మహనీయుడి సొంతం. ఇస్లాంలో పుట్టి, హైందవ సంస్కృతి, కళలు, సాంప్రదాయాలను గౌరవించడంతో పాటు ఆచరించిన ఆయన సంస్కారం మేరుతుల్యం. అన్నిటినీ మించి, ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే ఆయన నిరాడంబరత అనితర సాధ్యం. ఇవన్నీ వ్యాసంలో చదివిన ఖాసిం మనసులో, ఆలోచనల్లో అబ్దుల్ కలాం శాశ్వతంగా నిలిచిపోయారు. ఆ మహనీయుని రుణం తీర్చుకోవడం దేశ పౌరుడిగా తన బాధ్యతగా భావించి, ఆయన చరిత్రను అందరికీ తెలియజేయాలని నిర్ణయించుకున్నారు. ఆ స్ఫూర్తితో చిన్నారులు కలాం ఆశయాలకు వారసులు కావాలి. వారిలో కలాం ఎప్పటికీ జీవించే ఉండాలి. ఇదే ఖాసిం ఆలోచన. ఈ లక్ష్యంతోనే కలాం జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహించడం మొదలుపెట్టారు. ఆయా సందర్భాల్లో మేధావులు, విద్యావేత్తలను ఆహ్వానించి కలాం గురించి ప్రసంగాలు ఏర్పాటుచేస్తారు.

కలాం విగ్రహం ఏర్పాటు:
కలాం పట్ల ఖాసిం భక్తి గౌరవాలు ఎంత ఎత్తుకు ఎదిగాయంటే... కరాసా ప్రాంతంలో కలాం విగ్రహాన్ని సొంత ఖర్చుతో నిర్మించారు. ఖాసింకు లాభాపేక్ష లేకుండా అందరికీ ఉపయోగపడే పనుల కోసం ఖర్చు చేసే అలవాటు మొదటి నుంచి ఉంది. తన సొంత ఊరికి సమీపంలో నరసింగపల్లిలో ఒక ఇస్లాం ప్రార్థనా మందిరాన్ని కట్టించారు. అదే విధంగా కరాసాలో ఒకటి, తన ఇంటి వద్దనే మరొకటి ప్రార్థనా మందిరాలను కట్టించి, భక్తులు ప్రార్థన చేసుకుందుకు వీలు కల్పించారు. ఖాసిం తనను ఎంతగానో ప్రభావితం చేసిన వ్యాసాన్ని ఎన్నటికీ మర్చిపోలేనని చెబుతూ ఉంటారు. కలాంపై వ్యాసం తనను ఎంతగానో ఆకట్టుకుందని చెప్పి ఆనందాన్ని లీడర్ ఎడిటర్ రమణమూర్తితో స్వయంగా పంచుకున్నారు. ఇంతటి స్ఫూర్తిదాయకమైన వ్యాసాన్ని ప్రచురించిన లీడర్ రమణమూర్తి చేతుల మీదుగానే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరించాలని ఖాసిం నిర్ణయించుకున్నారు. దీనికి పట్టుపట్టి మరీ ఆయన్ను ఒప్పించారు. ఈ నెల 25న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముహూర్తం ఖరారు చేశారు.



ట్రస్టు కీ కలాం పేరే:
స్వాతంత్ర్యదినోత్సవం, అబ్దుల్ కలాం జయంతి, వర్ధంతి వేడుకలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించడానికి వీలుగా ఖాసిం 'అబ్దుల్ కలాం ఛారిటబుల్ ట్రస్ట్' పేరుతో ఒక ట్రస్ట్‌ను రిజిస్టర్ చేశారు. తన సొంత డబ్బు రూ 1.50 లక్షలు డిపాజిట్ చేసి, దానిమీద వచ్చే వడ్డీతో ఈ కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నారు. సరిపోకపోతే తన ఆదాయం నుంచి తీసుకుంటారు. అంతే కాని ఎవ్వరినీ అడగరు. ఎవరినుంచీ ఆశించరు. తన కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తున్నారని ఖాసిం ఆనందంగా చెబుతారు. తన సోదరులు షేక్ ఇబ్రహిం, అబ్దుల్ కాలేషాలు తనతో పాటు కార్యకలాపాలలో పాల్గొంటారని, వారికి కూడా లబ్దుల్ కలాం అంటే ఎంతో భక్తి ఉందంటారు. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అనేది ఆర్యోక్తి. మాతృభూమి గొప్పదనాన్ని ఈ విధంగా చెప్పారు. కన్నతల్లికి ఏ విధంగా అయితే ఆజన్మాంతం రుణపడి ఉంటామో అదేవిధంగా మనం పుట్టిన ఈ గడ్డకు కూడా ఎన్నటికీ తీరనిది. ఒక సాధారణ వ్యక్తి ఇటువంటి కార్యక్రమాలను నిస్వార్థంగా నిర్వహిస్తున్నారంటే అతని దేశభక్తి స్థాయి ఎటువంటిదో తెలుస్తోంది. ఖాసిం వంటి వ్యక్తులు నిజంగా భరతమాత ముద్దుబిడ్డలు. రేపటి పౌరులకు స్ఫూర్తి ప్రదాతలు.

కదిలించే కవితలు దేవిప్రియ సొంతం


• దేవిప్రియకు రైటర్స్ అకాడమీ ఘన సత్కారం • మానవాళిని ఒక్కటిగా చేసేది కవులు, రచయితలే - ఏయూ రిజిస్ట్రార్



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్ : దేవిప్రియ రాసిన కవిత్వాలు ప్రతిఒక్కరిని కదిలించేలా వున్నాయని ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజస్ట్రార్ వెలగపూడి ఉమామహేశ్వరరావు అన్నారు. రైటర్స్ అకాడమీ ఆధ్వర్యంలో 2017 కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం పొందిన ప్రసిద్ధ కవి, పాత్రికేయులు, దేవిప్రియ సాహితీ అభినందన సభ రైటర్స్ అకాడమీ వ్యవస్థాపకులు "లీడర్" పత్రిక ఎడిటర్ వి.వి. రమణమూర్తి అధ్యక్షతన వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ మానవాళి అంతా ఒక్కటే అని తెలియజెప్పిననాడే మన ప్రయత్నం సఫలికృతం అవుతుందని భావిస్తున్నానని అన్నారు. మాట ఒకటి చేత ఒకటి అవుతున్న తరుణంలో ఇటువంటి కవులు, కవిత్వాల వలనే రామ బాణంలా ప్రతి మనస్సు స్పృహింపజేయగలుగుతుందన్నారు. రవీంద్రనాథ్ టాగూర్ తర్వాత మన కవులకు ఒక్క నోబెల్ కూడా దక్కలేదని, మన గొప్పతెలుగు సాహితీవేత్తలకు ఈసారైన అవకాశం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధునిక కవిత్వం పన్నెండు దశాబ్దాలుగా తెలుగు నాట ప్రపంచానికి కొత్త తలుపుకు తెరిచిందని, అనేక కవిత్వ సంపుటాలు, నవీన శతకాలు, వ్యాసాలు రాసిన సంపాదకులు, కవి, అనువాదకులు, సినిమా కళ ఎరిగిన ఈ కాలపు బహుళ కళల కేంద్రంగా పనిచేస్తున్న దేవిప్రియ సాహిత్య అకాడెమీ అవార్డ్ పొందడం సముచితమైన గౌరవంగా పేర్కొన్నారు. అవార్డు గ్రహీతా దేవిప్రియ మాట్లాడుతూ తనకు విశాఖకు విడదీయన బందమని, తనకు ఇక్కడ సముద్రం మంటే చాలా ఇష్టమన్నారు. తను పత్రికల్లో పనిచేసేటప్పుడు మొట్టమొదటి, చివరిసారిగా ఒక పట్టణం గురించి రన్నింగ్ కామెంట్ చేశానని అది విశాఖపట్నం గురించి అని వెల్లడించారు. వివరంగా చూశానోయో మన విశాఖపట్నం...సముద్రానికి తెలుగోడి చదివించిన కట్నం అంటూ చమత్కరించారు. వంగపండు ఉత్తరాంధ్రకే వరంమని కొనియాడారు. ఉత్తరాంధ్రకి ఉరుము లాంటి వాడని, ఆయనకు ప్రోత్సహం ఆయనేనని స్వయం ప్రతిభావంతుడని వెల్లడించారు. ముందుగా వంగపండు,

యువ గాయకుడు దేవిశ్రీ, గీతాలు సభకు అదనపు ఆకర్షణగా నిలిచాయి. లీడర్ ఎడిటర్ వీ.వీ.రమణ మూర్తి మాట్లాడుతూ నేడు అవార్డు పొందిన దేవీప్రియను తెలుగురాష్ట్రాల్లో మొట్టమొదటి సారిగా మనమే గౌరవించుకోవడం మరింత ఆనందంగా వుందన్నారు.

కార్టూన్ కవిత్వం ద్వారా, సమకాలీన పరిణామాల పై దిన పత్రికల్లో కొత్త ఒరవడి ప్రవేశ పెట్టిన దేవిప్రియ అటు పత్రికా రంగానికి, ఇటు సాహిత్యానికి కూడా ఎనలేని సేవలు చేశారని, వారి ద్వారా జతపడిన అదనపు విలువలకు జాతీయస్థాయిలో సాహిత్య అకాడెమీ పురస్కారంతో గౌరవించడం హర్షణీయమని పేర్కొన్నారు. ప్రముఖ రచయితలు జగద్ధాత్రి, డా. మాటూరి శ్రీనివాస్, ఎల్.ఆర్. స్వామి, రామతీర్థ వక్తలుగా తమ ప్రసంగాల్లో దేవిప్రియ కవిత్వ పరిణామం, ప్రజానుకూల దృక్పథం, ప్రయోగశీలత, సరళ అభివ్యక్తి మొదలగునవి వివరిస్తూ విశ్లేషణ చేశారు. ఇదే పని అతనికి గత అర్థ శతాబ్దంగా అతను దేవిప్రియ - తన కవిత్వపు మూడు దశాబ్దుల సందర్భంగా 1969-1999 అంటూ అమ్మచెట్టు, నీటి పుట్ట, తుఫాను తుమ్మెద అంటూ వచ్చిన సంపుటానికి ఇంకా 'చేప చిలుక' 'గాలి రంగు', 'ఇంకొకప్పుడు' గరీబు గీతాలు, ఇంషా అల్లాహ్, కవిత్వ సంపుటలతో బాటుగా, వ్యాసాల సంకలనం అధ్యక్షా మన్నించండి, దిన పత్రికల్లో వచ్చిన కార్టూన్ కవిత్వం సమాజానంద స్వామి, గద్దర్ పై డాక్యుమెంటరీలు, పత్రికా సంపాదకత్వ బాధ్యతలు, ఇలా బహు ముఖీన సృజనలో, ప్రజాపక్ష సాహిత్య వేత్తగా, దేవిప్రియ తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధి పొందినవారని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొజాయిక్ సాహిత్య సంస్థ తరపున ఉపాధ్యక్షులు పేరం జయశీలరావు, సహజ సంస్థ విజయనగరం తరపున ఎన్.కె.బాబు తదితరులు దేవిప్రియకు అభినందన సత్కారం చేశారు. విశాఖ కు చెందిన సాహిత్య, సాంస్కృతిక సమాజాల సభ్యులు, ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



స్టాఫ్‌కి పెళ్లి చేసిన హీరో సూర్య



ఎంత స్టార్ హీరోలు అయినా తమకంటూ వ్యక్తిగతంగా ఇళ్ళల్లో పనులు చేసేందుకు స్టాఫ్ అవసరం చాలా ఉంటుంది. కాని పనిచేసే వారి బాగోగులు చూసుకుంటూ కుటుంబ సభ్యుల్లా ట్రీట్ చేసే మనస్తత్వం మాత్రం కొందరికే ఉంటుంది. అలాంటి వారిలో తాను ఉన్నానని ఋజువు చేసాడు హీరో సూర్య. తనకు - నాన్న శివ కుమార్ ఇంటి పనుల్లో సహాయకుడిగా ఉంటున్న మురుగన్ పెళ్లి వేడుకకు కుటుంబంతో సహా హాజరయ్యి తనే దగ్గరుండి అన్ని చూసుకుంటున్న పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తమిళ్ సంప్రదాయంలో కుటుంబ పెద్ద పెళ్లి కొడుకు చేతికి తాళిని స్వయంగా అందివ్వాలి. అది వాళ్ళకు ఆశీర్వచనం లాగా ఉంటుంది. ఈ బాధ్యతను కూడా సూర్యనే నిర్వర్తించాడు. దీంతో మురుగన్ నోట మాట రావడం కూడా కష్టమే అయ్యింది. సూర్య - జ్యోతిక పెళ్లి పెద్దల్లాగా అంత దగ్గరుండి చూసుకున్నారు. నాన్న శివకుమార్ - తమ్ముడు కార్తి అందరు కుటుంబ సమేతంగా రావడంతో పెళ్లి మండపం కళకళలాడింది. దీంతో సూర్య ఫాన్స్ అతని పెద్ద మనసుకి మురిసిపోతున్నారు. ఈ వేడుక జరిగింది తిరుపతిలో. పెళ్ళికి అయిన ఖర్చు మొత్తం సూర్య తనే వ్యక్తిగతంగా భరించి వధూ వరులకు కొత్త కాపురానికి కావలసిన వాటికి సరిపడా ధన సహాయం కూడా చేసారట. హీరోలకు తమను నమ్ముకున్న వారి పట్ల ఎంత బాధ్యత ఉంటుందో ఈ సంఘటనతో ఋజువు చేసాడు సూర్య. అన్నట్టు పెళ్లి కూతురు గోవిందమ్మాళ్ కూడా సూర్య ఇంట్లో పని చేసే ఆవిడే. ఈ ఇద్దరు ఒకరి మీద ఒకరు మనసు పారేసుకోవడంతో ఒక్కటి చేయటం తన కర్తవ్యంగా భావించి సూర్య ఈ తతంగం జరిపించాడు. సూర్య అచ్చమైన తమిళ పంచెకట్టుతో సాంప్రదాయ బద్ధంగా వస్తే జ్యోతిక ఆకుపచ్చ చీరలో పెద్దరికాన్ని కట్టులోనే చూపించింది. గ్యాంగ్ తమిళ్ వెర్షన్ సక్సెస్ తో జోరు మీదున్న సూర్య సెల్వ రాఘవ దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నాడు.



తాటిచెట్లపాలెం శ్రీశ్రీశ్రీ పరపదేశమ్మ ఆలయం ఉత్తర వైపు జ్ఞానమందిరంను ప్రేమసమాజం ఉపాధ్యక్షులు బుద్ధ శివాజీ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ శివాజీని ఘనంగా సన్మానించింది.

సమంత చాలా ఎక్సయిట్ అయ్యిందే

టాలీవుడ్ లో ఎంతో ప్రయోగాత్మకంగా తెరకెక్కుతోన్న రంగస్థలం సినిమా కోసం ప్రతి ఒక్కరు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సుకుమార్ స్టార్ హీరో హీరోయిన్ ని 1980లోకి తీసుకెళుతుండడంతో ఎలా ఉంటుందా అని అభిమానులు చాలా ఓపికతో వెయిట్ చేస్తున్నారు. ముఖ్యంగా సమంత పాత్ర ఇందులో ఎలా ఉంటుందో అని సోషల్ మీడియాలో అనేక చర్చలు కొనసాగుతున్నాయి. కొన్ని రోజుల క్రితం ఆమెకు సంబంధించిన కొన్ని ఫొటోలు లీకైన సంగతి తెలిసిందే. ఆ ఫొటోల్లో సమంత బర్రెలతో అలాగే గుడిసెలో ఉండడం చూసి ప్రతి ఒక్కరు షాక్ అయ్యారు. ఇక అసలు విషయానికి వస్తే ఈ సినిమాను స్టార్ట్ చేసి చాలా కాలం అవుతున్నా సమంత ఎక్కువగా స్పందించలేదు. అయితే రీసెంట్ గా సోషల్ మీడియా ద్వారా ఆమె చేసిన ట్వీట్ ని చూస్తుంటే చాలా ఎక్సయిట్ అయ్యిందే అని అనిపిస్తోంది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

హెల్మెట్ ధారణ తప్పనిసరి

గొలుగొండ, న్యూస్‌లీడర్: నర్సీపట్నం ఏబిఎం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం ఆధ్వర్యంలో గొలుగొండ మండలం రావణాపల్లి, కొమిర గ్రామంలో డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని గ్రామస్థులకు కల్పించి ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల సర్పంచ్‌లు కొల్లి రాజేశ్వరి, కర్రి మంగ, ఏబిఎం విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఎ.గిరిబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి.సత్యనారాయణ, ఎస్.రామకృష్ణ, గ్రామ పెద్దలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

వంతెనతో నరకయాతన



ఇరుకుగా ఉన్న ఏలేరు కాలువ బ్రిడ్జి

శిథిలమైపోయిన ఏలేరు వంతెన
రెయిలింగ్‌లేక ప్రమాదాలు
పట్టించుకోని అధికారులు
విస్తరణ కూడా అవసరమే !

అనకాపల్లి(తుమ్మపాల),న్యూస్‌లీడర్: తుమ్మపాల ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉండే ఏలేరు కాల్వపై ఉన్న బ్రిడ్జి అత్యంత ప్రమాదకరంగా తయారైంది. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో ,ఎన్ని ప్రాణాలు గాలిలో కలిసిపోతాయో అంచనా వేయలేని పరిస్థితి. నిరంతర ప్రమాదాలకు ఈ బ్రిడ్జి నెలవుగామారిపోయింది. ఎప్పుడో దశాబ్దాల కాలం క్రితం నిర్మితమైన ఈ వంతెన తదనంతర కాలంలో ఎలాంటి అభివృద్ధికీ నోచుకోలేదు. పెరుగుతున్న జనాభా, వాహనాలు, రాకపోకలకు అనుగుణంగా బ్రిడ్జిన పటిష్టపరిచే దిశగా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ వంతెనపై ఏలేరు కాల్వ అధికారులతో పాటుగా ఆర్ & బీశాఖ అధికారులు కూడా సంయుక్తంగా నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి. అయితే ఎవరికివారుగానే పట్టనట్టు వదిలేయడంతో నానాటికీ శిథిలమైపోతోంది. బ్రిడ్జికి ఇరువైపులా ఉన్న రోడ్డు విస్తీర్ణం 40అడుగులు కాగా వంతెన వెడల్పు 20అడుగులు మాత్రమే. వాహనాల రద్దీ దృష్ట్యా రహదారి విస్తరణ చేపట్టిన అధికారులు తదనుగుణంగా బ్రిడ్జిని ఎందుకు విస్తరించలేదో అర్థం కావడంలేదు.

నిర్లక్ష్యపు నీడలో...

ఈ బ్రిడ్జి విషయంలో ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటే బ్రిడ్జి హద్దులను తెలియజేసేలా ఒక్క హెచ్చరిక బోర్డు కూడా లేదు. పైగా వంతెనకు రెండు వైపులా ఉండే రెయిలింగ్‌పూర్తిగా దెబ్బతింది. ఎంత మాత్రం వాహనం కాస్త బ్రిడ్జి అంచుకు చేరినా ఉత్తర క్షణంలో కాల్వలోనికి బోల్తా పడిపోవడం ఖాయం. అలాగే కొత్తగా ఆ రహదారి గుండా రాకపోకలు సాగించే వాహనచోదకులైతే ఖచ్చితంగా ప్రమాదాల బారిన పడతారు. ఎందుకంటే రెయిలింగ్ లేకపోవడానికి తోడు బ్రిడ్జి అంచులను ఆనుకుని కాల్వ గట్టుగుండా కలుపు ఏపుగా పెరిగిపోయింది. దాంతో వంతెన వెడల్పును అంచనా వేయడం కష్టతరంగా మారింది. అనకాపల్లి - చోడవరం మార్గంలో రాకపోకలు సాగించేందుకు ఈ వంతెన గుండా తప్పితే మరో మార్గం లేదు. పగటిపూట కంటే రాత్రిపూట ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ మేరకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయమై తక్షణం బ్రిడ్జికి మరమ్మతులు చేయడంతో పాటుగా వీలైనంత త్వరగా వంతెనను విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



తుప్పలతో ఉన్న గట్టు



శిథిలావస్థలో ఉన్న గట్టు



సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు

ఈ బ్రిడ్జిపై ఉన్న గట్లు ఇంత దారుణంగా ఉన్నా దీనిపై సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడంలేదు. ఎన్నిసార్లు ప్రమాదాలు జరిగినా వాహనదార్లు ఇబ్బందులు పడుతున్నారు తప్ప బ్రిడ్జిని వెడల్పు చేయడంలో నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించాలి.

చదరం పార్థసారథి, ప్రయాణికుడు.



బ్రిడ్జిపై మొలచిన తుప్పలను తొలగించాలి

బ్రిడ్జిపై మొలచిన పిచ్చిమొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలి. రంగులతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వీధిదీపాలను ఏర్పాటు చేయాలి. ప్రతీ రోజు రాకపోకలు సాగిస్తున్న మాలాంటి వారికి రాత్రి వేళల్లో హద్దులు తెలియకపోవడం వల్ల ఇబ్బందిపడుతున్నాం. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలి.

కట్టమూరి సూక అప్పారావు, ప్రయాణికుడు.

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం

ఈ బ్రిడ్జి విస్తరణపై ప్రభుత్వానికి నివేదిక పంపించాం. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన వెంటనే విస్తరణ పనులు ప్రారంభిస్తాం. సిబ్బంది కొరత తక్కువగా ఉండడం వలన సమయానికి పనులు చేయించలేకపోతున్నాం.

ఆర్‌అండ్‌బి ఏఈ లలితా

28న జగన్‌కు మద్దతుగా సంఘీభావ పాదయాత్ర

వైఎస్సార్ సీపీ నాయకుడు ప్రసాద్

మునగపాక, న్యూస్‌లీడర్: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు చేరుకున్న నేపథ్యంలో జగన్ పాదయాత్రకు సంఘీభావంగా ఈ నెల 28వ తేదీ ఆదివారం రెండు కిలోమీటర్ల మేర సంఘీభావ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ అన్నారు. మునగపాకలో నిర్వహించిన సమావేశంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు జగన్ పాదయాత్ర చేపట్టారని, పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రస్తుతానికి వెయ్యి కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా ఎలమంచిలిలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో సంఘీభావ పాదయాత్ర నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశం లో మాజీ వైస్ ఎంపీపీ దొడ్డి వరహా వెంకట సత్యనారా యణ, వైఎస్సార్ సీపీ నాయకుడు కాండ్రేగుల సూక రాజు, దాసరి అప్పారావు, పల్లెల నాయుడు, బొడ్డేడ అప్పలనాయుడు, మళ్ల కృష్ణ పాల్గొన్నారు.

ఆంజనేయ ఆలయానికి వెండి కలశం వితరణ

రావికమతం, న్యూస్‌లీడర్: మేడివాడ భక్తాంజనేయ స్వామి ఆలయానికి ఆ గ్రామానికి చెందిన కుంచంగి రామునాయుడనే భక్తుడు 70 తులాల వెండి కలశం వితరణగా అందించాడు. సుమారు రూ.35వేల విలువైన ఆకలశాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ పతివాడ చిన్నంనాయుడు తదితర్ల చేతుల మీదుగా అందించారు.

ముగిసిన భక్తాంజనేయ స్వామి ఉత్సవాలు

రావికమతం, న్యూస్‌లీడర్: మేడివాడ గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో బుధవారం ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవం సందర్భంగా గ్రామంలో రెండు కిలో మీటర్ల మేర భారీ విద్యుత్ అలంకరణ చేశారు. పండుగ సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు పలు గ్రామాల నుంచి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పండుగ నేపథ్యంలో అన్నదాన కార్యక్రం నిర్వహించారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

ఫిబ్రవరిలో ఎన్టీఆర్ గృహ ప్రవేశాలు

నాతవరం, న్యూస్‌లీడర్: ఇప్పటికే పూర్తయిన ఎన్టీఆర్ ఇళ్లకు ఫిబ్రవరి మొదటి వారంలో గృహ ప్రవేశాలు చేయనున్నట్లు గృహనిర్మాణశాఖ డిఈఈ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన నిర్మాణంలో ఉన్న ఎన్టీఆర్ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలో 2016-2017 సంవత్సరానికి 1,250 ఎన్టీఆర్ ఇళ్లు మంజూరు చేయగా, 844 ఎన్టీఆర్ ఇళ్లు పూర్తయ్యాయన్నారు. అలాగే 2017-2018, 2018-2019 సంవత్సరాలకు 2,200 ఇళ్లు మంజూరు కాగా, 220 ఎన్టీఆర్ ఇళ్లు పూర్తయ్యాయన్నారు. 2014 జూన్ తర్వాత 2016 జూన్ మధ్యలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇళ్లు నిర్మించుకున్న వారి ఇళ్లను ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశీలించడం జరుగుతుందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో 1,238 ఇళ్లు ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మించడం జరిగిందన్నారు. ఇందులో 289 అనర్హులుగా తాము గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈఈ సుబ్రహ్మణ్యం ఉన్నారు.

25 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

రోలుగుంట, న్యూస్‌లీడర్: మండలంలో నిండుగొండ గ్రామంలో ఈ నెల 25వ తేదీ నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తామని నిర్వాహకుడు లగుడు గణేష్ ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామంలో శ్రీగౌరీపరమేశ్వరుల తీర్థ మహోత్సవాల సందర్భంగా జనసేవాదళ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఈ టోర్నీ జరుగుతుందన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోటీలు ఉంటాయన్నారు. విజేతకు రూ.10వేలు, రన్నరప్‌కు రూ.5వేలు నగదు బహుమతులుగా అందజేస్తామని చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొనదలచే వారు ప్రవేశరుసుం రూ.600 చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

26 నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి లక్ష్యం

ఎంపిడిఓ యాదగిరీశ్వరరావు

నాతవరం, న్యూస్‌లీడర్: మండలంలో ఈ నెల 26వ తేదీ నాటికి నాలుగు పంచాయతీల్లో నూరుశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని ఎంపిడిఓ ఎల్.యాదగిరీశ్వరరావు అన్నారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 27 పంచాయతీలకు ఇంత వరకు 8 పంచాయతీలలో శతశాతం మరుగుదొడ్లు నిర్మించి ఒడిఎఫ్‌గా ప్రకటించినట్లు చెప్పారు. ప్రస్తుతం శృంగవరం, గన్నవరం, చెర్లోపాలెం, వైడిపేట పంచాయతీల్లో రిపబ్లిక్‌డే నాటికి శతశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు చేస్తామన్నారు. సకాలంలో లక్ష్యాలు అధిగమించే కార్యదర్శులకు ప్రోత్సహకాలు అందజేస్తామన్నారు. మండల స్థాయిలో 2689 మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తే ఓడిఎఫ్‌గా ప్రకటిస్తారని అన్నారు.

కమీషన్లు పెంచాలని రెండు రోజులు మీసేవ కేంద్రాల బంద్

కొయ్యూరు, న్యూస్‌లీడర్: మీసేవలో చేస్తున్న సర్వీసులకు కమీషన్ పెంచి ఆదుకోవాలని కొయ్యూరు మండలానికి చెందిన మీసేవా కేంద్రాల నిర్వాహకులు తహశీల్దారు రమాదేవికు వినతిపత్రం అందించారు. 2011లో ప్రారంభమైన మీసేవా కేంద్రాల్లో ఎక్కువ సర్వీసులు వుండేవని, రానురాను ప్రభుత్వం వాటిని తగ్గిస్తూ వస్తుందని దీంతో తామంతా పనుల్లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. కాగా అతి చేరువలోనే ప్రభుత్వం మరిన్ని మీసేవా కేంద్రాలను మంజూరుచేసి తమ పొట్టకొడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. దాలీదాలని కమీషన్లతో షాపు అద్దె, నెట్ బిల్లులు కట్టలేకపోవడంతో పాటు తమ కుటుంబాన్ని పోషించుకోలేక అష్టకష్టాలు పడుతున్నామని తెలిపారు. కదుపుమండి మీసేవా కేంద్రం నిర్వాహకుల మంతా ఏకమై రెండు రోజులు బంద్‌చేసి నిరసన తెలిపామని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఆదుకోవాలని కోరారు.

ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి మృతి



కశింకోట, న్యూస్‌లీడర్: మండల కేంద్రం కశింకోట ఎలిమెంటరీ స్కూలు 2 ప్రధానోపాధ్యాయురాలు కుమారి ఇ.వరలక్ష్మి (56) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఈమె మృతదేహాన్ని మండలంలోని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొని సంతాపం తెలిపారు.

ఘనంగా మైసమ్మతల్లి తీర్థం



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

మాడుగుల, న్యూస్‌లీడర్: మండలంలోని కేజేపురం గ్రామంలో దబ్బగుంట మార్గంలో పాలకుర్తి ఆదినారాయణ, బుద్దవారి కళ్లాల వద్ద మాడుగుల, కేజేపురం, ఎం.కోటపాడు, ఎంకే వల్లాపురం రైతుల ఆధ్వర్యంలో రథసప్తమి సందర్భంగా మైసమ్మ తీర్థం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం చుట్టు ప్రక్కల గ్రామాలు ప్రజలకు ఐదువేల మందికి సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం ఎడ్ల బళ్ల పందాలు ఏర్పాటు చేసి గెలిచిన వారికి ఐదు బహుమతులుగా 16వేల రూపాయలను, ట్రాక్టర్ స్లో పోటీలు ఏర్పాటు చేసి 3500 రూపాయలు బహుమతులు అందించారు. ముగ్గులు పోటీలు, పిడతల పోటీలు, కబడ్డీ పోటీలు ఏర్పాటు చేసి ఆరువేల రూపాయలు నగదును బహుమతుగా అందించారు. అనంతరం విజయనగరం వారిచే బుర్రకథ ఏర్పాటు చేశారు.

అమ్మవారి ప్రత్యేకత... వేపచెట్టు, జీచెట్టు తొర్రలో అమ్మవారు వెలసి రైతులకు ఆరాధ్య దైవం కావడంతో దబ్బగుంట మార్గంలో అమ్మవారు పాదాలు ఏర్పాటు చేసి ప్రతీ సంవత్సరం తీర్థం ఘనంగా జరిపించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈశ్వరుడు, హరిశ్చంద్రుడు విగ్రహాలకు శంకుస్థాపన

మాడుగుల, న్యూస్‌లీడర్: మండలంలోని కేజేపురం గ్రామంలో శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలనే తలంపుతో గ్రామానికి చెందిన పరిమి ధనుంజయ్, ఆదారి మహాలక్ష్మినాయుడు ఆధ్వర్యంలో శ్మశానవాటిక అభివృద్ధికి కేజేపురం గ్రామ పెద్దలు, యువకులు, సహాయ, సహకారాలతో ప్రతీ ఇంటి నుంచి విరాళాలు సేకరించి శ్మశాన వాటిక ముందుభాగంలో ఈశ్వరుడు, హరిశ్చంద్రుడు విగ్రహాలు ఏర్పాటు చేయడానికి బుధవారం ఉదయం వేద పండితులు విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాళ్ల అప్పలనాయుడు, భీశెట్టి జగ్గ అప్పారావు, ఆదారి కన్నారావు, కాళ్ల జగన్‌తో పాటు గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నారు.

ఆయుర్వేదిక్ శిక్షణా కార్యక్రమం



మాట్లాడుతున్న అయ్యన్న యువసేన అధ్యక్షులు విజయ్

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: వేములపూడి గ్రామంలో అయుర్వేదిక్ శిక్షణా తరగతుల బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అయ్యన్న తనయుడు, అయ్యన్న యువసేన అధ్యక్షుడు చింతకాయల విజయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, ఎంపీపీ సుకల రమణమ్మల ఆయుర్వేదిక్ విశిష్టత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం పార్టీ ప్రెసిడెంట్ లాలం శ్రీరంగ స్వామి, నాతవరం ఎంపీపీ సింగంపల్లి సన్యాసిదేముడు, నాతవరం మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ పాల్గొన్నారు.

శాఖా గ్రంథాలయం పరిశీలన



గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న బి.దాస్

కశింకోట, న్యూస్‌లీడర్: కశింకోట శాఖా గ్రంథాలయాన్ని ఆర్ఆర్ఎల్ఎఫ్ (రాజా రామ్మోహన్ రామ్ లైబ్రేరీ ఫౌండేషన్, కలకత్తా) రక్షణ విభాగం ప్రాంతీయ అధికారి బి.దాస్ పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న పుస్తకాలు, ఫర్నిచర్, భవనాన్ని పరి శీలించి పాఠకులకు కావలసిన మౌలిక సదుపాయాలు, పుస్తకాలు గురించి పాఠకులు, సిబ్బంది చర్చించారు. ఆయనతో పాటు విశాఖ కేంద్ర గ్రంథాలయం డిప్యూటీ లైబ్రేరియన్ వి.పైడిరాజు, గ్రంథాలయ అధికారి ఎల్‌వీ రమణ, పాఠకులు పాల్గొన్నారు. గ్రంథాలయ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

ఘనంగా బాలల దినోత్సవం



బాలల దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

రావికమతం, న్యూస్‌లీడర్: జాతీయ బాలికా దినోత్సవాన్ని రావికమతం మండలం చిలకవానిపాలెం ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాలురతో సమానంగా వారికి అన్ని హక్కులు బాలికలకు ఉన్నాయన్నారు. ప్రపంచంలో బాలికలపై అకృత్యాలను నిలువరించేందుకు, బాలికల సంఖ్యను పెంచేందుకు విద్యాభివృద్ధిని పెంపొందించేందుకు బాలికల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.భాస్కరరావు, సిహెచ్. రాజేశ్వరరావు, వై.సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను బతకనిద్దామనే ర్యాలీ

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రొవైల్‌గ్రూపు, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలలు, తల్లిదండ్రులు, గ్రామస్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు డిజి.నాథ్ మాట్లాడుతూ మహిళా శక్తి అంతా కూడా సమాజానికి ఉపయోగపడితే ఈ ప్రపంచం, దేశం, రాష్ట్ర, ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు. బాల్యవివాహాలను అరికట్టి బాలికల అభ్యున్నతికి తోడ్పాటునివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ నర్సీపట్నం ప్రచారకర్త బికెఎం.హిల్డెన్, విద్యార్థులతో పాటు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజుపాలెంలో వేంచేసియున్న శ్రీ సూర్యనారాయణస్వామివారిని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ కొణతాల బాబూరావు దాడిని ఘనంగా సత్కరించారు.
-న్యూస్‌లీడర్, అనకాపల్లి

సమ్మెకు మద్దతుగా అంగన్‌వాడీల ర్యాలీ



కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్ : సంఘటిత, అసంఘటిత కార్మికులు దేశ వ్యాప్తంగా చేపట్టిన సమ్మెకు మద్దతుగా స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో గల జలుమూరు, కోటబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీల కార్యకర్తలు, ఆయా లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు టెక్కలి డివిజనల్ కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీల కార్యకర్తల జీతాలు రూ.18వేలుకు పెంచాలని, అలాగే ఆయాల వేతనాలు పెంచాలని వారి సర్వీసులను క్రమబద్దీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు డి. సుధ, రుక్మిణి పాల్గొన్నారు.

రామ్‌కో సిమెంట్ ఫ్యాక్టరీపై కలెక్టర్‌కు ఫిర్యాదు



అక్రమంగా నిర్మించిన బ్రిడ్జి

కశింకోట, న్యూస్‌లీడర్: కశింకోట మండలం ఏఎస్‌పేట గొబ్బూరు పంచాయతీ పరిధిలో గల నిర్మించిన రామ్‌కో సిమెంట్ ఫ్యాక్టరీ ప్రభుత్వ స్థలం సర్వే నంబరు 10/2లో అక్రమంగా బ్రిడ్జి నిర్మించిందని గొబ్బురూ గ్రామస్తులు బుద్ధ వెంకట రమణ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో మూడు సార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని, అధికారులు కూడా ఫ్యాక్టరీకి కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. ఈ ఈ బ్రిడ్జి అక్రమ నిర్మాణం వలన ఆయకట్టు రైతులకు నీరు పోకుండా వ్యవసాయానికి ఇబ్బందిగా ఉందని, సిమెంట్ ఫ్యాక్టరీవారు దౌర్జన్యంగా ఈ పక్కా బ్రిడ్జిని నిర్మించడంతో ఎవరి ముదుపులు వారికి అందడంతో చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. రామ్‌కో సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణంలో రైతుల నుంచి భూములు కొనుగోలు చేసినప్పుడు ఫ్యాక్టరీకి భూములు అమ్మినవారికి ఉపాధి కల్పిస్తామని చెప్పి ఎవరికి ఉపాధి లేకుండా చేశారని తెలిపారు.

మోదకొండమ్మ ఆలయానికి బాటిల్ కూలర్ బహుమతి



అమ్మవారి జ్ఞాపికను అందిస్తున్న అప్పలరాజు

మాడుగుల, న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు మాడుగుల మోదకొండమ్మ అమ్మవారికి బోయపాడు గ్రామానికి చెందిన బూడిద కొండలరావు, బూడిద శ్రీనివాసరావు కలిసి బుధవారం ఉదయం రథసప్తమి సందర్భంగా బాటిల్ కూలర్‌ను విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజుకు దంగేటి సూర్యారావు, భీమరశెట్టి పైడియ్యనాయుడుకు అందించారు. విరాళదాతలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి శాలువా కప్పి అమ్మవారి జ్ఞాపికను, ప్రసాదాన్ని వారికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి పుల్లేటికుర్తి శ్రీనివాసశర్మ మాట్లాడుతూ అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించే సమయంలో భక్తులు తెచ్చే పువ్వులు, పూల దండలను ఈ కూలర్‌లో భద్రపరిచి అమ్మవారికి ప్రతీ రోజు జరిగే నిత్య పూజలలో ఈ పూలను ఉపయోగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పుట్టా నానాజీ, చల్లా రామస్వామి, ఎడ్ల హేమకుమార్, సుమగంటి సతీష్, వేపాద సూరిబాబు పాల్గొన్నారు.

జీవీఎంసీ కక్ష సాధిస్తోంది

గుత్తేదారు కృష్ణ ఆవేదన



హైకోర్టు ఇచ్చిన తీర్పు పత్రాన్ని చూపిస్తున్న గుత్తేదారు కృష్ణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జీవీఎంసీ చెప్పిన నగదు చెల్లించినా జోన్‌స్థాయి అధికారులు తనపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఓ గుత్తేదారు ఆవేదన వ్యక్తం చేసారు. నక్కవానిపాలెం స్వామి వివేకానంద కల్యాణ మండపం ఆవరణలో గుత్తేదారు పోరిపిరెడ్డి కృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2015-17కు సంబంధించి మూడేళ్ల కాలపరిమితికి గాను రూ.25. 70.000 కట్టానన్నారు. గత ఏడాది డిసెంబర్‌తో గడువు ముగియడంతో లీజు పొడిగించాలని జీవీఎంసీ జోన్-2 కమిషనర్‌కు దరఖాస్తు చేసుకున్నానని అయితే ఒక్క రోజులో రూ.2కోట్లు చెల్లించాలని అలాచెల్లిస్తేనే మూడేళ్లకు కాలపరిమితి పెంచుతామని నోటీస్ పంపించారన్నారు. దాని ఆధారంగా హైకోర్టును ఆశ్రయిస్తే ముందు చెల్లించిన దానికి అదనంగా కొంత మొ త్తం కలిపి వా రం రోజుల్లో చెల్లించాలని తీర్పు ఇచ్చిం దన్నారు. దీంతో నాలుగు రోజుల్లో రూ.34. 26లక్షల వరకు జోన్-2 కార్యా లయంలో కల్యాణ మండపం ఇన్‌ఛార్జి సమక్షంలో చెల్లించడం జరిగింది అయినా రెవెన్యూ సిబ్బంది కల్యాణ మండపానికి వచ్చి బోర్డులు పీకేసి తాళాలు వేస్తామని, పోలీసు కేసు పెడతామని బెదిరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ స్పందించి తనకు న్యాయం చేయాల్సింది గుత్తేదారు కోరుతున్నారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు వామన మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

జిల్లా రెవెన్యూ అధికారి రాజ్‌కుమార్



విజయనగరం,న్యూస్‌లీడర్ : ఓటరు తన బాధ్యతగా తన ఓటుహక్కు వినియోగించు కోవాలని జిల్లా రెవిన్యూ అధికారి ఆర్.ఎస్. రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ నెల 25వ తేదీన జరగనున్న జాతీయ ఓటర్ల దినోత్సవం సంద ర్భంగా 2కె రన్ నిర్వహించారు. కోట జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ రన్ ను పోలీస్ శిక్ష ణా కేంద్రం ప్రిన్సిపల్ రాజశిఖామణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్ మూడులాంతర్లు, గంటస్థంభం, రైల్వేస్టేషన్ మీదుగా సాగి జిల్లా పరిషత్ చేరుకుంది. కార్యక్రమంలో రాజ్‌కుమార్ మాట్లాడుతూ. ఎన్నికల కమిషన్, జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ల నమోదు కోసం ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. మంగళవారం నిర్వహించిన ర్యాలీలో విజేతలైన బాలుర విభాగంలోని టి.ఈశ్వరరావుకు ప్రథమ బహుమతి , వి.సాయిప్రసాద్‌కు ద్వితీయ, జి.హరి తృతీయ బహుమతులు వచ్చాయి. బాలికల విభాగంలో జి.గాయత్రి, వి.మౌనిక, ఎం.మౌనిక వరుసగా ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ఓటర్ల దినోత్సవం రోజున విజేతలకు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. అదేవిధంగా వ్యాసరచన పోటీలలో ముగ్గుల పోటీల్లో విజేతలకు కూడా అదే రోజు బహుమతులు అందజేస్తారు.